


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 103 వెల : 4 శుక్రవారం 28 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



☛నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు ☛తెలంగాణను అప్పులకుప్ప చేసి అప్పగించారు ☛అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది ☛కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధా చేశారు ☛కెటిఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సిఎం రేవంత్ ఆగ్రహం

# కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు

/హైదరాబాద్,మార్చి27: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసి వివరాలు 2లో

# సెంట్రల్ వర్సిటీ భూముల వేలం ఆపండి


•సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ



/హైదరాబాద్,మార్చి27: జిహెచ్ఎంసి పరిధిలో ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే ఆపాలని సిఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయవద్దని సూచించారు. వనరుల పేరిట పర్యావరణాన్ని నాశనం చేయడం మంచిది కాదని హితువు పలికారు. హెచ్‌సియులో 400 ఎకరాల భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. జీవ వైవిధ్యంతో కూడిన ప్రాంతాన్ని కాంక్రీట్ జంగిల్‌లా మార్చవద్దని కిషన్ రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

## పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

- వచ్చే నెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం



వివరాలు 2లో

# ఐదేళ్లలో 4 లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

☛కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లు

☛వెల్లడించిన కాగ్ నివేదిక ... ☛అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క



హైదరాబాద్,మార్చి27: తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రి యేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఇః పరిధి పెరిగినట్లు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు వివరాలు 2లో




## టెన్త్ పేపర్ లీకేజీలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

/కామారెడ్డి,మార్చి27:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పరీక్షా పత్రం లీకేజీ ఘటనలు చోటు-చేసుకుంటున్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటున్నా.. లీకేజీలు మాత్రం ఆగడం లేదు. తాజాగా బుధవారం కూడా కామారెడ్డిలో లీకేజీ ఘటన చోటు-చేసుకుంది. జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో సిబ్బంది పరీక్షా పత్రంలోని కొన్ని ప్రశ్నలను లీక్ చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షా పత్రం లీకేజీ అయింది. పరీక్షకు కొన్ని నిమిషాల ముందు సిబ్బంది కొందరు ప్రశ్నలను వివరాలు 2లో

# వందశాతం రుణమాఫీ నిరూపిస్తారా...?

☛మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది.

☛దొడ్డు వడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది

☛బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది

☛ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్

/హైదరాబాద్,మార్చి27: కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు.



వివరాలు 2లో

# మృతదేహాల గుర్తించటానికి టన్నెల్ లోపలికి వెళ్లిన క్యాడవర్ డాగ్స్



మహబూబ్‌నగర్,మార్చి27: దోమల పెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించ డానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల సహాయక బృందాలు నిరంతరా యంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపా రు. వెలువడిన వ్యర్థ పదార్థాలను వివరాలు 2లో

# డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

- జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తి లేదు
- 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం
- 11 ఏళ్లయినా ఎపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
- కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానంలో సిఎం రేవంత్



/హైదరాబాద్,మార్చి27: డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహద పడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వివరాలు 2లో

# పరిశ్రమల స్థాపనను అడ్డుకుంటున్న విపక్షం

అసెంబ్లీలో సభ్యుల తీరుపై మండిపడ్డ శ్రీధర్ బాబు



/హైదరాబాద్,మార్చి27: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల చివరి రోజున సభలో తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో మాట్లాడుతూ, ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించే ప్రయత్నంలో ప్రభుత్వంపై అవరోధాలు వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily




# శాసనమండలి సభ్యులకు ఘన సత్కారం..

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్

హైదరాబాద్,మార్చి27: శాసనమండలిలో పదవీ కాలం పూర్తి చేసుకున్న సభ్యులను ఘనంగా సత్కరించారు. శాసనమండలి ఆవరణ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేం దర్ రెడ్డి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పదవీ కాలం పూర్తి చేసుకున్న తొమ్మిది మంది సభ్యులను సత్కరిం చారు. మార్చి 29వ తేదీతో పదవీ కాలం ముగుస్తున్న టీ.జీవన్ రెడ్డి , కూర రఘోత్తమ రెడ్డి అలుగుబెల్లి నర్సిరెడ్డి మహమూద్ అలీ సత్యవతి రాథోడ్ శేరి సుభాష్ రెడ్డి , యెగ్గె మల్లేశం , మిర్జా రియాజుల్ హుస్సేన్ ఎఫెండీ తో పాటు మే 1 వ తేదీతో పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న ఎంఎస్ ప్రభాకర్ రావు సత్కరించారు. మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ , మంత్రులు డి. శ్రీధర్ బాబు దామోదర రాజనర్సింహ , పలువురు శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# టెన్త్ పేపర్ లీకేజీలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

కాగితంపై రాసి బయటకు పంపారు. ఆ ప్రశ్నలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నారు. జుక్కల్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ భీం, ఇన్విజిలేటర్ దీపికపై సస్పెన్షన్ వేటు వేశారు.

# స్టాలిన్ బుట్టలో పడి కేంద్రంపై నిందలు

## - డీలిమిటేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించిన బిజెపి

/హైదరాబాద్,మార్చి27: అసెంబ్లీలో డీ లిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బిజెపి వ్యిరేకించింది. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్‌కు వీపు దురద పెట్టడానికి కారణం ఉంది.. వచ్చే కొద్ది రోజుల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి స్టాలిన్ డీ లిమిటేషన్ పై చర్చ పెట్టాడు.. కానీ మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ పని చేయడం మానేసి స్టాలిన్ వీపు గోకడానికి వెళ్ళారు.. డీ లిమిటేషన్ ఎవరికీ తెలియకుండా ఏమైనా చాటుగా చేస్తారా? డీ లిమిటేషన్ వల్ల ఏదో నష్టం జరగబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు.. వారి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని పక్కదారి పట్టించేందుకు మోడీపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు.. బీజేపీకి దేశంలోని అన్ని ప్రాంతాలు సమానమే.. అన్ని ప్రాంతాల్లో ప్రజలు మాకు సమానమే.. ఎక్కడా కూడా ఎలాంటి నష్టం ఉండబోదని కేంద్ర మంత్రులు బహిరంగంగా చెబుతున్నారు.. జిల్లాలను విభజించిన విషయం బీఆర్ఎస్ మరిచి పోయిందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. మిగతా బీజేపీ ఎమ్మెల్యేలు సైతం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

# కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల మంజూరు

## - ఏప్రిల్ 1 నుంచి ప్రారంభానికి ఆదేశాలు

హైదరాబాద్,మార్చి27: కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి 14 పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లో13, వరంగల్ అర్బన్‌లో ఒక స్టేషన్ ఏర్పాటు–చేయనున్నారు. 2020లో 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు జరిగాయి. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల విభజన, ప్రాంతాలు, బదలాయింపు పనులన్నీ ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో కొత్త స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ ఆమోద ముద్ర వేశారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు.. ఆయా డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేశారు.

# కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు– రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు– మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు– రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు.ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ– వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమీషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు– ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు–. కార్పోరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు–. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు–. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు– . పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో రూ.1.53లక్షల కోట్లు– పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్ట్‌కు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కెటిఆర్ పై విరుచుకు పడ్డారు.

# ఐదేళ్లలో 4 లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

(మొదటి పేజీ తరువాయి)

వేతనాల కోసం రూ.26,981 కోట్లు– ఖర్చు చేసినట్టు– కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానా కు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023–24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగు ల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023–24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు– రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023–24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023–24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు– రూ49,977 కోట్లు–ని స్పష్టం చేసింది.2023–24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు– చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022–24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లు–గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లు–గా కాగ్ నివేదికలో వెల్లడైంది.

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు – నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ–ఆర్ పేర్కొన్నారు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. 2014లో కూడా కష్టాలతోనే ప్రారంభించాం. అన్ని సెట్ చేసుకుంటూ ఇక్కడి దాకా వచ్చాం.. కక్ష సాధింపు లేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ అయిపోయింది. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. బిజీగా ఉంటారు. లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టాలనుకున్నప్పుడు మీ సోదరుడితోనో.. మీ నాయకులతో మాట్లాడి ఒప్పించి ఉండాల్సిండే. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే లొల్లి యింది. దాన్ని మాకు అంటగడితే ఎలా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎవరో ఏకే47 గురించి చెప్పారు. ఎవరో కాల్చి చంపారంట..? ఏకే47 తో పాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వది. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకి తీసుకుపోయిన రైఫిల్ రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు..? పాపం పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసి ఆయన పదవి లాక్కుని ఇవాళ మమల్ని అంటే ఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అంట.. అట్టర్ ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శత దినోత్సవం చేసినట్ట– విఫల పాలనకు విజయోత్సవాలు నిర్వహించారు. అని కేటీఆర్ పేర్కొన్నారు.


# మృతదేహాల గుర్తించటానికి టన్నెల్ లోపలికి వెళ్లిన క్యాడవర్ డాగ్స్

(మొదటి పేజీ తరువాయి)

బయటకు పంపిస్తు న్నట్లు వివరించారు. సహాయక సిబ్బందికి అవస రమైన ఆహారం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నా రు. చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు టన్నెల్‌లోకి పంపినట్లు శివశంకర్ వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్‌డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎన్.చంద్ర, హైడ్రా అధికారులు, జేపీ

# పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

## ● వచ్చే నెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం



నల్గొండ, మార్చి27: నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశా రు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.

# పరిశ్రమల స్థాపనను అడ్డుకుంటున్న విపక్షం

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఆ ఘటన వెనుక బీఆర్ఎస్ నేతలే ఉన్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టి భూసేకరణను అడ్డుకున్నారని అన్నారు. ఫార్మా పరిశ్రమల ద్వారా వేలాది ఉద్యోగాలు లభిస్తాయని తెలిసినా, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసేందుకు ప్రతిపక్షాలు అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకుంటు–న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం పై ప్రతిపక్ష కాంగ్రెస్ హయాంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి నెరవేర్చు తున్నామని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందని శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కుదర కుండా ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు. అసెంబ్లీలో మరో మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ అంశంపై స్పందిస్తూ, బీఆర్ఎస్ హయాంలో ఫార్మాసిటీ– కోసం రైతుల భూములను బలవంతంగా లాక్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ఒకేచోట 144 ఫార్మా కంపెనీలను స్థాపిస్తామని చెప్పిన బీఆర్ఎస్, ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. అయితే అప్పటి ప్రతిపక్ష నేతలుగా తాము ఫార్మాసిటీ–కి వ్యతిరేకంగా పోరాటం చేయలేదని కూడా ఆయన స్పష్టంగా తెలిపారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు.డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు.

## వృక్షశాస్త్రంలో పోరిక రమేష్ కు డాక్టరేట్ పేదింట పెద్ద సదువు



**ములుగు ప్రతినిధి మార్చి 27** ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామానికి చెందిన పోరిక రమేష్ జుమ్మిలాల్ మరియు బుల్లిబాయి దంపతుల కుమారుడు. గిరిజన బంజారా కుటుంబానికి చెందినవారు,వీరిది వ్యవసాయ ఆధారిత కుటుంబం. 100 సంవత్సరాల చరిత్ర కల్గిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మక విద్యా గౌరవాన్ని సాధించడానికి అనేక సవాళ్లను అధిగమించి వెనుకబడిన జిల్లాలోని మారుమూ ల గ్రామంలో పుట్టి పెరిగి. ఆయన అంకిత భావం మరియు పట్టుదల ఆయనను ఈ ప్రతిష్టాత్మక విద్యా గౌరవాన్ని సాధించాడు. నల్లమల అడవిలో కనిపించే అరుదైన స్థానిక ఔషధ మొక్క అయిన ఆర్గిరియా క్యూనియాటా యొక్క మధుమేహ నిరోధక లక్షణాలపై ఆయన పరిశోధన దృష్టి సారించింది."స్టడీస్ ఆన్ ఫైటోకెమికల్ ప్రొఫైలింగ్ అండ్ దేర్ బయోలాజికల్ యాక్టివిటీస్ ఆఫ్ ఆర్గిరియా క్యూనియాటా (విల్డ్) కెర్ గాల్వ్" అనే పరిశోధన అంశం పై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోరిక రమేష్ కు వృక్షశాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్.డి) డిగ్రీని ప్రదానం చేసింది.ఆయన పరిశోధన హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వృక్షశాస్త్ర విభాగంలో మాలిక్యులర్ జెనెట

## మెపా అధ్వర్యంలో డి.సి.ఆర్.బి. నలివేల లక్ష్మణ్ ముదిరాజ్'కి ఘన సన్మానం



**ములుగు ప్రతినిధి మార్చి 27 :**ఈ మధ్య కాలంలో రామగుండం కమిషనరేట్ ఏ.ఎస్సై'గా విధులు నిర్వహించి, ప్రమోషన్లో బదిలీ'పై ములుగు జిల్లా' కు నూతనంగా విచ్చేసిన DCRB లినలివేల లక్ష్మణ్' ముదిరాజ్'కి మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయానికి ఆహ్వానించి, ముదిరాజ్'ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని ఇచ్చి, శాలువా'తో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి బదిలీ పై ములుగు జిల్లా కు విచ్చేసిన ఉద్యోగులందరని మెపా ఘనంగా సన్మానించుకోవడం జరుగుతుందని, జాతి బిడ్డలు ఎక్కడ ఉన్నా ఒకరికొకరు మర్యాదపూర్వకంగా కలుసుకోవడం, మాట్లాడుకోవడం జాతి ఐక్యత'కు నిదర్శనం అని తెలిపారు. అనంతరం డి.సి.ఆర్.బి. నలివేల లక్ష్మణ్'ముదిరాజ్ మాట్లాడుతూ.సన్మానం చేసినా మెపా టీమ్ కి, ముదిరాజ్ బంధువులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ ముదిరాజ్, మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, మెపా జిల్లా గౌరవ అధ్యక్షుడు బండి రాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ముదిరాజ్, అబ్బాపూర్ మాజీ సర్పంచ్ గండి కుమార్ ముదిరాజ్, కానిస్టేబుల్ నూనె అశోక్ ముదిరాజ్, బొజ్జ సిద్దార్థ ముదిరాజ్, సాధినేని శ్రీనివాస్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదు

**ఐకెపి వి వో ఏ అధ్యక్షురాలు కొండ రుద్రమదేవి**



**ములుగు ప్రతినిధి మార్చి 27** తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని ఐకెపి వివోఏ అధ్యక్షురాలు కుండ రుద్రమదేవి అన్నారు వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తప్పుడు ప్రచారాలు చేస్తూ అధ్యక్షురాలపదవి నీకు ఉన్నప్పటికీ పదవి ఉందని తప్పుడు ప్రచారం చేస్తుంది శెట్టి మంజుల. అలా చేస్తే సరికాదని అధ్యక్షురాలు అన్నారు మండల్లో ఎన్నికల సమయంలో భారీ మెజార్టీతో నేనే గెలిచాను కానీ యూనియన్ల పేరుతో ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు అలా అయితే సహించేది లేదని అని అన్నారు ఐకెపి వివో ఏలు అందరూ కలిసి నన్ను జాయింట్ యాక్షన్ కమిటీ యూనియన్ వెంకటాపూర్ మండల అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం జరిగింది ఆమె అన్నారు తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు.

## మెషిన్ కాఫీ తాగితే ఆరోగ్యానికి ముప్పు ఉందా..

### పరిశోధకులు ఏం చెబుతున్నాయి?

ఆఫీస్‌లో కాఫీ లేకుండా ఒక్కరోజు ఊహించగలరా? ఉదయం పనిభారం పెరిగినప్పుడు, మధ్యాహ్నం అలసట పెరిగినప్పుడు.. కాఫీ తాగితేనే చైతన్యం వస్తుందని భావించే ఉద్యోగులు కోకొల్లలు. అయితే, మీ డెస్క్ పక్కనే ఉన్న ఆఫీస్ కాఫీ మెషిన్‌లో తయారైన కాఫీ.. ఆరోగ్యానికి హానికరమని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా.. రోజూ ఆఫీస్ కాఫీ తాగే ఉద్యోగుల్లో కొలెస్ట్రాల్ పెరిగే ముప్పు ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.కాఫీలో అనారోగ్యకరమైన పదార్థాలు! స్వీడన్‌లోని ఉప్సాలా విశ్వవిద్యాలయం , చల్మర్స్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ (Chalmers University of Technology) పరిశోధకులు ఈ కొత్త అధ్యయనాన్ని నిర్వహించారు. 'న్యూట్రిషన్, మెటాబాలిజం కార్డియోవాస్క్యులర్ డిసీసెస్' (Nutrition, Metabolism & Cardiovascular Diseases) అనే అంతర్జాతీయ జర్నల్‌లో ఈ పరిశోధన ఫలితాలు ప్రచురితమయ్యాయి. పరిశోధనలో భాగంగా, 14 రకాల ఆఫీస్ కాఫీ మెషిన్స్‌లో తయారైన కాఫీ నమూనాలను పరీక్షించారు. ఆశ్చర్యకరంగా.. మెషిన్ రకాన్ని బట్టి కాఫీలోని కొలెస్ట్రాల్ పెంచే పదార్థాల స్థాయిలో భారీ వ్యత్యాసం కనిపించింది. ఒకే మెషిన్‌లో కూడా ఒక్కోసారి విభిన్న స్థాయిలో ఉన్నాయని తేల్చారు.కొలెస్ట్రాల్ పెంచే ప్రధాన కారణం ఏమిటి? కాఫీలో సహజంగా ఉండే 'కఫెస్టోల్' , 'కాహ్వియోల్' అనే రెండు పదార్థాలే కొలెస్ట్రాల్ పెంచే ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఇవి రక్తంలో LDL స్థాయిని పెంచే ప్రమాదం ఉంది. బాగా మరిగించిన కాఫీలో ఈ పదార్థాలు అధికంగా ఉండటంతో, నార్డిక్ దేశాల్లో (Nordic countries) బోయిల్ కాఫీ తక్కువగా తాగాలని ఇప్పటికే డైట్ మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. ఎలాంటి కాఫీ మంచిది? సాధారణంగా (డ్రిప్-ఫిల్టర్ కాఫీ మెషిన్స్) ఉపయోగించినప్పుడు, కాఫీలోని ఈ హానికర పదార్థాలు తక్కువగా ఉంటాయి. ఎందుకంటే, పేపర్ ఫిల్టర్ వాటిని బాగా తొలగిస్తుంది. కానీ, బహుళ కంపెనీల ఆఫీస్‌ల్లో వాడే కొంతమంది కాఫీ మెషిన్స్ మాత్రం ఈ ఫిల్టరేషన్ పూర్తిగా చేయలేకపోతున్నాయని ఈ పరిశోధనలు హెచ్చరిస్తోంది.తప్పించుకోవడానికి మార్గం? "అధికంగా కాఫీ తాగే ఉద్యోగులు, ముఖ్యంగా రోజుకు 3-4 కప్పులు తాగేవారు కొలెస్ట్రాల్ పెరిగే ముప్పును అంచనా వేయాల్సిన అవసరం ఉంది. ఆఫీస్‌లో పేపర్-ఫిల్టర్ ఉన్న కాఫీ మెషిన్ వాడితే.. ఈ సమస్య నుంచి దూరంగా ఉండొచ్చు" అని పరిశోధకులు సూచిస్తున్నారు.కావాలంటే కాఫీ తాగండి.. కానీ జాగ్రత్త! ఎంతోమంది ఉద్యోగుల ఉదయం మొదలయ్యేది కాఫీతోనే! కానీ అదే కాఫీ కొలెస్ట్రాల్ పెంచే ప్రమాదం ఉందన్న నిజాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పేపర్-ఫిల్టర్ కాఫీకి మారడం ఉత్తమం. ఎందుకంటే.. ప్రతి రోజు తాగే ఆఫీస్ కాఫీ మీ గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేయొచ్చు!

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు









**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్.**
**పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు.**
**స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి.**
**నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి.**
**సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి.**

**ములుగు ప్రతినిధి మార్చి 27** సెర్ఫ్ సంస్థ నిర్దేశించు కున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతాని కి పెంచేలా ప్రతిపాదనలు తయారుచేయాలని అన్నారు.జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనం గా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారుకొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవస రమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు .కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్‌లు పూర్తిస్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్‌గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు.మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్‌లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్‌లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఆర్ డబ్లు ఎస్ఎస్.సి.మల్లేశం,డిఎం సివిల్ సప్లయి రాంపతి, అడిషనల్ డి ఆర్ డి ఓ బాలస్వామి, డి ఈ ఓ పాణిని, డి డి పోచం, డి డబ్ల్యూ ఓ శిరీష, ఆర్ఎంఓ లు డా. నరేష్, డా. సురేష్‌కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ వ్యక్తి మరణిస్తే భార్యకు లేదా భర్తకు వెంటనే పెన్షన్ మంజూరు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు ప్రతినిధి మార్చి 27** కుటుంబంలోని భార్య లేదా భర్త ప్రస్తుతం వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వ్యక్తి మృతి చెందిన పక్షంలో భర్త చనిపోతే భార్యకు వృద్ధాప్య లేదా వితంతు పింఛను, భార్య చనిపోతే భర్త 57 సంవత్సరాలు దాటినట్లయితే వృద్ధాప్య పింఛను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జీవో ఎమ్మెస్ నెంబర్ 31 ప్రకారం పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. నూతన పెన్షన్ పొందాలంటే గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి స్పౌజ్ ఆధార కార్డ్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని మరణ ధృవీకరణ పత్రము అందచేయాలని తెలిపారు. జిల్లాలో ఎవరైనా వృద్ధాప్య పెన్షన్ పొందుతూ వ్యక్తి మరణించిన పక్షంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. పెన్షన్ దారుల వివరాలను నమోదు చేయాలి గ్రామాలలో పలు రకాల పెన్షన్లను పొందుతున్న లబ్ధిదారుల వివరాలను, మృతి చెందిన వారి వివరాలను ఎప్పటికప్పుడు ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ గ్రామపంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని యొక్క భార్య లేదా భర్త వివరాలను మండల స్థాయిలో ఎంపీడీఓ ఎప్పటి కప్పుడు నివేదిక సమర్పించాలని, పంచాయితీ సెక్రెటరీ ఇచ్చిన నివేదిక ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్ లాగిన్ లో నమోదు చేసిన వివరాలను ఎంపీడీఓ పరిశీలించి ధృవీకరణ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయిలో పరిశీలించి వెంటనే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# భారత్‌ను వీడేందుకే సంపన్నుల ఆసక్తి..! సర్వేలో షాకింగ్ విషయాలు..!



దేశానికి సంపన్నులు పలువురు భారత్‌ను వీడి ఇతర దేశాల్లో నివసించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కనీసం 22శాతం మంది సూపర్ రిచ్ ఇండియన్స్ మెరుగైన జీవన ప్రమాణాలు, సులభమైన వ్యాపార వాతావరణం తదితర కారణాలతో దేశాన్ని వీళ్లాలని కోరుకుంటున్నట్లుగా ఓ సర్వే షాకింగ్ విషయాలు వెల్లడించింది. ఈ సర్వే 150 మంది అల్ట్రా రిచ్ వ్యక్తులు (UHNI)పై నిర్వహించారు. సర్వే ప్రకారం.. ఆయా సంపన్నులంతా గోల్డెన్ వీసా స్కీమ్‌ని దృష్టిలో పెట్టుకొని.. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UHNI) లాంటి దేశాల్లో స్థిరపడాలని కోరుకుంటున్నారు. దేశానికి చెందిన ప్రముఖ అసెట్ మేనేజర్ కంపెనీ కొటక్.. ప్రైవేట్ కన్సల్టింగ్ కంపెనీ ఈవైతో కలిసి సర్వే నిర్వహించింది.వాస్తవానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం.. ప్రతి సంవత్సరం 25లక్షల మంది భారతీయులు ఇతర దేశాలకు వలస వెళ్తున్నారు. సర్వేలో పాల్గొన్న ప్రతి ఐదుగురు అల్ట్రా రిచ్ వ్యక్తుల్లో ఒకరు ప్రస్తుతం వలస వెళ్లే పనిలో కొందరు ఉండగా.. మరికొందరు వలస వెళ్లేందుకు యోచిస్తున్నారని సర్వే ఫలితాలు తెలిపాయి. ఇందులో చాలామంది తమ భారతీయ పౌరసత్వాన్ని నిలుపుకుంటూనే.. తమకు నచ్చిన దేశంలో శాశ్వతంగా నివసించాలని కోరుకుంటున్నట్లుగా సర్వే పేర్కొంది. మెరుగైన జీవన ప్రమాణాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, జీవనశైలిని కోరుకుంటున్నట్లుగా సర్వే పేర్కొంది. మూడింట రెండువంతుల కంటే ఎక్కువ మంది వ్యాపార కార్యకలాపాలు సులభతరం చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు.వారంతా వలస వెళ్లే నిర్ణయాన్ని 'భవిష్యత్ పెట్టుబడి'గా అభివర్ణించడంతో పాటు తమ పిల్లలకు మంచి ఉన్నత విద్యను అందించాలనే కోరిక కూడా వలసకు ప్రేరేపిస్తుందని సర్వే నివేదిక తెలిపింది. ఈ సందర్భంగా కొటక్ మహీంద్రా బ్యాంక్ చైర్మన్ గౌతమి గవాంకర్ మాట్లాడుతూ వలస వెళ్లే నిర్ణయాన్ని దేశం నుంచి బయటకు వెళ్లే మూలధనంగా చూడొద్దన్నారు. అలాంటి కార్యకలాపాలపై పరిమితులు విధించడం వల్ల ఓ వ్యక్తి తన నివాస స్థలాన్ని మార్చినప్పటికీ.. డబ్బు బయటకు వెళ్లదన్నారు. ప్రస్తుతం భారతీయ పౌరుడుద ఏశం నుంచి సంవత్సరానికి 2.50లక్షల డాలర్లు మాత్రమే తీసుకువెళ్లగలడని.. ప్రవాస భారతీయుడు (NRI) మాత్రం మిలియన్ డాలర్లు తీసుకువెళ్లేందుకు అనుమతి ఉందన్నారు.ఇది పెద్ద ఎత్తున మూలధనం తరలింపు లేదని నిర్ధారిస్తుందన్నారు. వ్యవస్థాపకులు, వారి వారసుల కంటే నిపుణులు దేశం విడిచి వెళ్లేందుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నారని సర్వే చెబుతున్నది. 36-40 సంవత్సరాలు.. 61 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తులు వలస వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారని పేర్కొంది. ఇక 2023 లెక్కల ప్రకారం.. అల్ట్రా రిచ్‌గా జాబితాలో 2.83లక్షల మంది భారతీయులు ఉన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి నికర విలువ రూ.25కోట్ల కంటే ఎక్కువ. వారి మొత్తం సంపద రూ.2.83లక్షల కోట్లుగా అంచనా. సర్వే ప్రకారం.. 2028 నాటికి ఈ సంఖ్య 4.3లక్షలకు పెరుగుతుంది. వారి సంపద రూ.359లక్షల కోట్లకు చేరనున్నది.

# ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు కు ముప్పు



**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాంపై పార్లమెంట్లో ప్రస్తావించడమే కాకుండా కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ప్రత్యేకంగా కలిసి ఫిర్యాదు చేసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులుకు ప్రాణ హాని ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి అని ప్రచారం జరుగుతుంది . లిక్కర్ స్కాంలో రూ.4 వేల కోట్లను దేశం దాటించారని ఎంపీ లావు పార్లమెంటు దృష్టికి తీసుకువెళ్లిన విషయం తెలిసిందే. దేశంలో జరిగిన లిక్కర్ స్కాంలు అన్నింటిని తలదన్నేలా ఏపీలో భారీ కుంభకోణం జరిగిందని ఎంపీ ఆరోపిస్తున్నారు. దీంతో ఈ స్కాంతో సంబంధం ఉన్నవారితో ఎంపీ లావుకు ముప్పు పొంచివుందని ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం అందింది. లిక్కర్ స్కాంలో వైసీపీలోని కొందరు నాయకులకు సంబంధం ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి లిక్కర్ స్కాంను బయటకు తీయడానికి ప్రయత్నిస్తోంది. వేల కోట్ల రూపాయలు కుంభకోణం జరిగిందని, ప్రజారోగ్యానికి ముప్పు తెచ్చారని టీడీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతల పాత్ర ఉందని, తక్షణం కేంద్రం జోక్యం చేసుకోవాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పార్లమెంటులో ప్రస్తావించడంతో ఆ పార్టీ నేతలు ఉలిక్కిపడ్డారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ లిక్కర్ స్కాంపై కూపీ లాగుతోంది. దీంతో ఏ క్షణమైనా అరెస్టులు జరగొచ్చనే ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ స్కాంపై ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ఏకంగా పార్లమెంటులోనే లిక్కర్ స్కాం ప్రస్తావన తీసుకురావడం సంచలనంగా మారింది. దీంతో లిక్కర్ స్కాంతో సంబంధాలు ఉన్నాయని భావిస్తున్న నేతలు వారి అనుచరులను రెచ్చగొట్టి ఎంపీ లావుపై దాడికి ఉసిగొల్పే అవకాశాలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ అధికారులు ప్రభుత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎంపీకి ప్రస్తుతం కల్పిస్తున్న భద్రతను రెట్టింపు చేయాలని సూచించారు. అయతే ఇంటెలిజెన్స్ సూచనలపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోవాల్సివుందని సమాచారం.

# బుక్స్ చదివి అల్లుడి హత్య...
## అత్తగారి షాకింగ్ నిర్వాకం



**బెంగళూరు :**ఇటీవల కాలంలో హత్య చేయడం చాలా చిన్న విషయంగా మారిపోయిందా.. లేక, ప్రతీ సమస్యకు మనిషిని శాస్వతంగా 'తప్పించడమే' అనే ఆలోచనా ధోరణి పెరిగిందా అనే చర్చ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. తాజాగా బెంగళూరు నగర శివార్లలో జరిగిన రియల్టర్ హత్య కేసులో వెలుగులోకి వచ్చిన విషయాలు షాకింగ్ మారాయి. అవును... మాగడి రియల్టర్ లోకనాథ్ సింగ్ (37) హత్య కేసు విషయంలో అతని భార్య, అత్తలను బెంగళూరు బీజీఎస్ లేఅౌట్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలు షాకింగ్ విషయాలు తెరపైకి వచ్చినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా... పక్కా ప్లాన్ ప్రకారం లోకనాథ్ సింగ్ ని హత్య చేసినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా... అల్లుడి వేధింపులు తట్టుకోలేక అని ఒకరు, అల్లుడంటే పడక ఈ నిర్ణయం అని మరొకరు చెబుతోన్న వేళ... లోకనాథ్ సింగ్ అత్త హేమబాయి (37), ఆమె కుమార్తె యశస్వీ సింగ్ (19).. పుస్తకాలు చదివి, ఇంటర్నెట్ లో సెర్చ్ చేసి మరీ ఓ పథకం ప్రకారం హత్య చేశారని తెలుస్తోంది. దీనికోసం "హౌ టు కిల్" పుస్తకం చదివిన హేమ.. అల్లుడికి భోజనంలో నిద్రమాత్రలను కలపాలని కూతురికి సూచించిందని విచారణలో తేలినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా... నిర్మాణంలో ఉన్న భవనంలో మద్యం తాగించి, మందు కలిపిన ఆహారం తినిపించిన తర్వాత.. భార్య, అత్త కలిసి గొంతు కోసి హతమార్చినట్లు చెబుతున్నారు. అయితే... ఈ స్థాయి నిర్ణయం తీసుకోవడానికి లోకనాథ్ సింగ్ ప్రవర్తనే కారణం అని విచారణలో తేలినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా.. భార్య ప్రైవేటు వీడియోను అడ్డుపెట్టుకుని, తాను మరో మహిళను పెళ్లి చేసుకుంటానని భార్య, అత్తకు చెప్పేవాడని, అది తట్టుకోలేక ఈ నిర్ణయం తీసుకున్నారని విచారణలో తేలిందని చెబుతున్నారు.

# వల్లభనేని వంశీకి షాక్ దక్కని ఊరట



**విజయవాడ :**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎన్టీఆర్ జిల్లా గన్నవరం మాజీ శాసన సభ్యుడు వల్లభనేని వంశీకి ఊరట దక్కలేదు. ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటీషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఫలితంగా ఇంకా కొన్ని రోజులపాటు పోలీసుల కస్టడీలోనే కొనసాగనున్నారు. గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కేసులో వల్లభనేని వంశీ నిందితుడు. ఈ ఘటనలో ఆయనను ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. హైదరాబాద్ రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయనను విజయవాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడ నుంచి గన్నవరానికి తరలించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ వంటి కేసులు వల్లభనేని వంశీపై ఉన్నాయి. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయన పేరును పోలీసులు ఏ71గా చేర్చారు. పోలీసుల కస్టడీలో ఉంటోన్నారు. అదే సమయంలో సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులోనూ వంశీ విచారణను ఎదుర్కొంటోన్నారు. బెయిల్ కోరుతూ ఇదివరకే విజయవాడ 12 అదనపు డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులో వంశీ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. నేడు వాదోపవాదాలను ఆలకించింది. ఇరుపక్షాల వాదనలను ఆలకించిన అనంతరం పిటీషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అరెస్ట్ అవుతాననే ఉద్దేశంతో ముందస్తు బెయిల్ కోసం కూడా వల్లభనేని వంశీ ప్రయత్నాలు సాగించారు గానీ అది సాధ్యపడలేదు. అక్రమంగా ఇసుక తవ్వకాల కేసులు కూడా ఆయనపై ఉన్నాయి.

# సుప్రీం వ్యాఖ్యలు ప్రతి ఒక్కరికీ మేల్కొలుపు
## మాజీ ఎంపి సంతోష్ కుమార్



**హైదరాబాద్ :** పర్యావరణాన్ని కాపాడుదామని బీఆర్ఎస్ మాజీ ఎంపీ, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జె.సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. ఎక్స్‌వేదికగా సంతోష్‌కుమార్ పర్యావరణంపై ఆసక్తికరమైన పోస్టింగ్ పెట్టారు. చెట్లను నరికివేయడం అంటే ఒక వ్యక్తిని చంపడం లాంటిదేనని భారత అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించిందని అన్నారు. మన పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ఇదో మేల్కొలుపు అని అన్నారు. అటవీ నిర్మూలనకు నో చెప్పి, పచ్చని భవిష్యత్తు కోసం మరిన్ని మొక్కలను నాటడానికి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో చేరాలని పిలునిచ్చారు. ఇప్పటికే గ్రీన్ ఇండియా సంస్థ తరుపున పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్నామని, చెట్లను కాపాడుతున్నామని, మొక్కలు నాటిస్తున్నామని చెప్పారు. గ్రీన్ ఇండియా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని, కాపాడాలని కోరారు.

# గాడ్ స్క్రిప్ట్ : ప్రియురాలు, కాబోయే భార్య మధ్య కాన్ఫరెన్స్ కాల్..




**ఆదిలాబాద్ :**పొరపాటున జరిగే కొన్ని పనులు కొంతమందికి జీవితంలో ఊహించని మేలులు చేస్తే.. మరికొంతమంది జీవితాల్లో తేరుకోలేని షాకులు ఇస్తాయని అంటారు. దీన్నే చాలా మంది గాడ్ స్క్రిప్ట్ అని అంటే.. మరికొంతమంది విధి రాత అని చెబుతారు! ఈ క్రమంలో తాజాగా ప్రియురాలు, కాబోయే భార్య మధ్య పొరపాటున కలిసిన కాన్ఫరెన్స్ కాల్.. ఓ వ్యక్తి జీవితాన్ని మలుపు తిప్పింది. అవును... సెల్ ఫోన్ కాన్ఫరెన్స్ కాల్ ఓ వ్యక్తి బారి నుంచి ఓ యువతి జీవితాన్ని కాపాడిందనే విషయం తాజాగా తెరపైకి వచ్చింది. తన ప్రియురాలితో మాట్లాడుతున్న సమయంలో.. భార్య చేసిన కాల్ మెర్జ్ అవ్వడంతో వ్యవహారం పీక్స్ కి చేరింది. వారి వివాహం క్యాన్సిల్ అయ్యింది. అతడికి కాబోయే భార్య జీవితం సేఫ్ అయ్యిందనే కామెంట్లు ఈ సందర్భంగా వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే... ఆదిలాబాద్ జిల్లాలోని ఓ మండలానికి చెందిన యువకుడికి.. మరో మండలానికి చెందిన యువతితో సుమారు నెల రోజుల కిందట వివాహం నిశ్చయమైంది. ఈ సందర్భంగా పెళ్లికి ముహూర్తం కూడా పెట్టుకున్నారు.. రెండు కుటుంబాల వారూ పెళ్లి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఈ క్రమంలో ఓ ఊహించని పరిణామం జరిగింది. ఇందులో భాగంగా... ఓ రోజు ఆమె, తనకు కాబోయే భర్తతో మాట్లాడేందుకు సదరు యువతి యత్నించింది. ఈ సమయంలో అతడి ఫోన్ బిజీ వస్తోంది. అప్పటికి అతడు మరో యువతితో ఫోన్ మాట్లాడుతున్నాడు. దీంతో.. ఆమె కాల్ హోల్డ్ లో పెట్టి, కాబోయే భార్య కాల్ లిఫ్ట్ చేసి, బైక్ పై ఉన్నానని.. మళ్లీ కాల్ చేస్తానని చెప్పాడు. అనంతరం ఆ కాల్ కట్ చేయబోయి.. అనుకోకుండా "మెర్జ్" ఆప్షన్ ఆప్షన్ పై ప్రెస్ చేయడంతో.. కాన్ఫరెన్స్ కాల్ యాక్టివేట్ అయ్యింది.

దీంతో.. తనకు కాబోయే భర్త మరో యువతితో ప్రేమాయణం సాగిస్తున్న సంగతి ఆమెకు అర్థమైపోయింది! వెంటనే.. తాను కాల్ లో ఉన్నానన్న విషయం తెలియకుండా తన భర్త మరో యువతితో మాట్లాడుతున్న మాటలు రికార్డ్ చేసింది. దీంతో.. ఈ విషయం రెండు కుటుంబాల పెద్దల ముందు ఉంచింది! దీంతో... వ్యవహారం రెండు కుటుంబాలకు తెలిసింది. ఫలితంగా... మరికొన్ని రోజుల్లో జరగాల్సిన వివాహం రద్దయ్యింది. ఈ సందర్భంగా.. కాబోయే భర్త కుటుంబం తీసుకున్న కట్నం డబ్బులు తిరిగి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇలా ఓ కాన్ఫరెన్స్ చర్చనీయాంశంగా మారింది.

# పాక్ జైల్లో మరో భారతీయుడు మృతి

**పాకిస్థాన్ :**ప్రస్తుతం భారతదేశానికి చెందిన సుమారు 180 మంది మత్స్యకారుల శిక్షా కాలం పూర్తైనప్పటికీ పాకిస్థాన్ జైళ్లలోనే మగ్గుతున్నారనే విషయం తీవ్ర కలకలం రేపుతోంది. వారి విడుదలకు ఆ దేశానికి చెందిన అధికారులు పలు కారణాలతో ఆలస్యం చేస్తూ వస్తున్నారని అంటున్నారు. ఈ సమయంలో మరో భారతీయ మత్స్యకారుడు మృతి చెందడం చర్చనీయాంశంగా మారింది. అవును... గత రెండేళ్లలో సుమారు ఎనిమిది మంది భారతీయ మత్స్యకారులు పాక్ జైల్లో మృతిచెందినట్లు కథనాలు రావడం తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో భారతీయ మత్స్యకారుడు అక్కడ మృతి చెందారు. అది కూడా పాక్ జైల్లోని బాత్ రూమ్ లో ఆత్మహత్య చేసుకున్నాడు. వాస్తవానికి భారత్ పాకిస్థాన్ జల సరిహద్దులపై సరిగా అవగాహన లేకుండా చేపల వేటకు వెళ్లి అక్కడి అధికారులకు చిక్కినవారు ఎంతోమంది ఉన్న సంగతి తెలిసిందే. భారతీయ అధికారుల లెక్కల ప్రకారం... ఈ ఏడాది జనవరి 1 నాటికి పాక్ జైల్లో సుమారు 266 మంది భారతీయ ఖైదీలు ఉన్నారు. ఇదే సమయంలో... భారత్ కు చెందిన మత్స్యకారుడు గౌరవ్ రామ్



ఆనంద్ (52) ను 2022లో అదుపులోకి సీతుకున్నారు. ఇందులో భాగంగా... అతడిని అరెస్ట్ చేసి కరాచీ జైల్లో ఉంచారు. నాటి నుంచి ఆనంద్.. అక్కడి జైల్లోనే మగ్గుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి బాత్ రూమ్ లోకి వెళ్లిన ఆయన.. తాడుతో ఆత్మహత్యకు పాల్పడినట్లు చెబుతున్నారు. అతడు బాత్ రూమ్ కి వెళ్లి ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో అనుమానించిన జైలు అధికారి లోపలకు వెళ్లి చూడగా.. అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్లు చెబుతున్నారు. ఈ విషయం పై అధికారులకు చెప్పడంతో వెలుగులోకి వచ్చింది. చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసేంతవరకూ మృతదేహాన్ని కోల్డ్ స్టోరేజ్ లో ఉంచనున్నట్లు అక్కడి అధికారులు తెలిపారు.

కాగా.. ఈ ఏడాది జనవరి 1న ఇరుదేశాల ఖైదీల జాబితా మార్పిడి జరగ్గా.. ఈ లెక్కల ప్రకారం పాకిస్థాన్ జైళ్లలో భారతీయ ఖైదీలు 266 మంది ఉండగా.. భారత జైళ్లలో మొత్తం 462 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు మన ప్రభుత్వం చెబుతోంది! ఈ సమయంలో.. పాక్ జైల్లో భారతీయుడు తాడు సాయంతో ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. కాగా... 2022లో ఓ కేసుకు సంబందించి భారతదేశానికి చెందిన మత్స్యకారుడు బాబును పాకిస్థాన్ అధికారులు అరెస్ట్ చేయడం.. అప్పటి నుంచి అతడు కారాచీలోని ఓ జైల్లో శిక్ష అనుభవిస్తుండటం.. ఇటీవలే అతడి శిక్షా కాలం పూర్తైనప్పటికీ విడుదల కాకపోవడం వంటి పరిణామాల నేపథ్యంలో జనవరి 23న అతడు పాక్ జైల్లోనే ప్రాణాలు విడిచిన సంగతి తెలిసిందే.

# మారుతున్న స్థానికం... జనసేన సంచలనం

**అమరావతి:**ఏపీలో రాజకీయం మారుతోంది.. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మెజారిటీ రాజకీయ మారగా.. అనంతరం జరుగుతోన్న పరిణామాల నేపథ్యంలో స్థానిక రాజకీయం కూడా మారుతోంది. ఇందులో భాగంగా... తాజాగా కాకినాడ రూరల్ మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) పదవిని జనసేన కైవసం చేసుకుంది. ఈ విషయం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

అవును... ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటింది. ఇందులో భాగంగా... వైసీపీకి మాంచి పట్టున్నట్లు చెప్పే కాకినాడ రూరల్ ఎంపీపీ పదవిని ఊహించని పరిణామాల మధ్య జనసేన కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా.. ఈ ఎన్నిక ఏకగ్రీవంగా ముగియడం గమనార్హం. వివరాల్లోకి వెళ్తే... 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో మెజారిటీ స్థానాలన్నీ అప్పటి అధికార పార్టీ వైసీపీ ఖాతాలో పడిన సంగతి తెలిసిందే. అయితే.. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో అనూహ్యంగా లెక్కలు మారిపోతున్నాయి. ఇందులో భాగంగా... తాజాగా ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... కాకినాడ రూరల్ మండల పరిధిలో ఏడుగురు వైసీపీ ఎంపీటీసీలు జనసేన గూటికి చేరారు. అయినప్పటికీ 8 మంది ఎంపీటీసీలు ఇంకా వైసీపీకి ఉన్నారు. ఈ సమయంలో గురువారం కాకినాడ రూరల్ ఎంపీపీ ఎన్నిక జరగ్గా.. జనసేనలో చేరిన ఏడుగురు ఎంపీటీసీపీ ఎంపీపీ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే... మిగిలిన వైసీపీ ఎంపీటీసీలు ఎన్నికకు గైర్హాజరయ్యారు. దీంతో.. టీడీపీ ఎంపీటీసీల మద్దతుతో జనసేన అభ్యర్థి అనంత లక్ష్మి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. దీంతో... కాకినాడ రూరల్ వైసీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నాబాబు.. కాకినాడ సిటీ వైసీపీ నేత ద్వారంపూడి చంద్రశేఖర్ పై చర్చ మొదలైంది. ఇద్దరు బలమైన వైసీపీ నేతలు ఉన్నప్పటికీ జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ తనదైన వ్యూహంతో ఈ పని పూర్తి చేశారనే చర్చ మొదలైంది.

# కొలికిపూడి రివర్స్ అటాక్
## : రాజీనామా చేస్తానంటూ బెదిరింపు



**హైదరాబాద్ :** 135 మంది టీడీపీ ఎమ్మెల్యేల్లో అత్యంత వివాదాస్పద నేతగా ముద్రపడిన తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మరో వివాదాన్ని రాజేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన నుంచి అందరికీ టార్గెట్ అయిన ఎమ్మెల్యే ఈ సారి తానే టార్గెట్ ఫిక్స్ చేశారు. తన సహచరులో.. ఉద్యోగులనో టార్గెట్ చేస్తే కిక్కు ఏముంటుందని భావించారేమో ఏకంగా అధిష్టానంపైనే గురిపెట్టారు. తన డిమాండును నెరవేర్చకపోతే రాజీనామా చేస్తానంటూ టీడీపీ అధిష్టానానికి అల్టిమేటం జారీ చేశారు. దీంతో తిరువూరు రాజకీయం మరోసారి ఆసక్తికరంగా మారుతోంది.

ఎమ్మెల్యేగా గెలిచిన తొలి రోజు నుంచే వివాదాలతో సహవాసం చేస్తున్న తిరువూరు శాసనసభ్యుడు కొలికిపూడి గత నెలరోజులుగా కాస్త విరామమిచ్చారు. వరుస వివాదాలతో తలనొప్పిగా మారిన కొలికపూడిపై పార్టీ క్రమశిక్షణ సంఘం విచారణ చేపట్టిన తర్వాత కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపించింది. అయితే ఇప్పుడు ఆకస్మాత్తుగా కొలికపూడి జూలు విదిల్చారు. తన మాట నెగ్గాలని పంతం పడుతున్న ఎమ్మెల్యే కేఎస్ఆర్ తిరువూరుకి చెందిన సీనియర్ టీడీపీ నేత రమేశ్ రెడ్డిని సస్పెండ్ చేయాలని అధిష్టానానికి ఆల్టిమేటం జారీ చేస్తున్నారు. రమేశ్ రెడ్డిపై తాను ఫిర్యాదుచేసి పది రోజులు అవుతున్నా పట్టించుకోలేదని, 48 గంటల్లో రమేశ్ రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే తన ఎమ్మెల్యే పదవికే రాజీనామా చేస్తానని ప్రకటించి కాక రాజేశారు ఎమ్మెల్యే. ఓ గిరిజన మహిళతో టీడీపీ నేత అసభ్యకరంగా ప్రవర్తించారని, లైంగికంగా వేధించినట్లు ఒక వీడియో వైరల్ అవుతోంది. ఇది స్థానికంగా సంచలనంగా మారడంతో పార్టీలో తీవ్ర చర్చకు దారితీసింది. మరోవైపు బాధితురాలికి బాసటగా తిరువూరులో పలువురు గిరిజన మహిళలు ఆందోళన చేశారు. ఈ విషయంలో బాధితురాలి పక్షాన నిలిచిన ఎమ్మెల్యే శ్రీనివాసరావు టీడీపీ నేత రమేశ్ రెడ్డిని సస్పెండ్ చేయాలని పట్టుబడుతున్నారు. పది రోజుల క్రితమే రమేశ్ రెడ్డి వ్యవహారాన్ని పార్టీ ద్రుష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో బాధితులకు న్యాయం చేయకలేకపోతే ఎమ్మెల్యే పదవి దండగ అని భావిస్తున్న కొలికపూడి అధిష్టానానికి 48 గంటల గడువు విధించారు. లేకపోతే తాను రాజీనామా చేస్తానని హెచ్చరిస్తున్నారు. ఎప్పుడూ అధిష్టానం నుంచి అక్షింతలు వేయించుకునే కొలికపూడి రివర్స్ లో పార్టీ అధిష్టానంపై అటాక్ చేయడం టీడీపీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గతంలో కూడా తన నియోజకవర్గంలో బెల్టు షాపులు నడుస్తున్నాయని ఆరోపిస్తూ కొలికపూడి బ్రాందీ షాపుల వద్దకు వెళ్లడం వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వంలో ఉండగా, అధికార పార్టీ ఎమ్మెల్యేలు అలా ప్రవర్తించడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమైంది. ఇప్పుడు కూడా తనపై వచ్చిన ఆరోపణలను లెక్కచేయని కొలికపూడి ఓ టీడీపీ నేతను పార్టీ నుంచి ఉత్కంఠకు దారితీస్తోంది.

# అమెరికా యుద్ధ ప్రణాళికలు మామూలుగా లేవుగా



**అమెరికా** :యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులపై అమెరికా జరిపిన దాడులకు సంబంధించిన రహస్య యుద్ధ ప్రణాళికలు బయటపడ్డాయి. మార్చి 15న జరిగిన ఈ దాడులకు సంబంధించిన కీలక వివరాలను 'అట్లాంటిక్' అనే పత్రిక తాజాగా వెల్లడించింది. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్ట్జ్ ఏర్పాటు చేసిన 'సిగ్నల్ గ్రూప్' నుండి ఈ ప్రణాళికలు లీక్ అయినట్లు తెలుస్తోంది.
ఈ గ్రూప్ చాటింగ్ యొక్క స్క్రీన్ షాట్లను అట్లాంటిక్ పత్రిక ప్రచురించింది. వీటిలో యెమెన్‌పై దాడులకు సంబంధించిన ప్రణాళికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. యుద్ధ విమానాలు బయలుదేరినప్పటి నుండి దాడులు ముగిసే వరకు జరిగిన ప్రతి అప్‌డేట్‌ను ఈ గ్రూప్‌లో పోస్ట్ చేశారు.ట్రంప్ ఆదేశాల మేరకు యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులకు బలమైన సంకేతాలు పంపాలని నిర్ణయించిన తర్వాత ఈ దాడులకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ ప్రక్రియను పర్యవేక్షించడానికి జాతీయ భద్రతా సలహాదారుడు మైక్ వాల్ట్జ్ 'సిగ్నల్ యాప్'లో రక్షణ మంత్రి పీట్ హెగ్సే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో సహా 19 మందిని చేర్చారు. అయితే పొరపాటున అట్లాంటిక్ ఎడిటర్ జెఫ్రీ గోల్డ్‌బెర్గ్ కూడా ఈ గ్రూప్‌లో సభ్యుడిగా ఉండిపోయారు. ఈ గ్రూప్‌లోని మెసేజ్‌లు వారం తర్వాత స్వయంచాలకంగా తొలగిపోయేలా సెట్టింగ్‌లు మార్చబడ్డాయి.ఈ గ్రూప్ హూతీ తిరుగుబాటుదారులపై దాడులకు సంబంధించి సమన్వయం చేస్తుందని మార్చి 13న వాల్ట్జ్ ఈ గ్రూప్‌లో మెసేజ్ చేశారు. ఈ క్రమంలో గ్రూప్‌లోని ఉన్నతాధికారులు వారి ఉత్తమ ఉద్యోగులకు ఈ సమన్వయ బాధ్యతలు అప్పగించాలని ఆయన కోరారు. అనంతరం విదేశాంగ మంత్రి, ఉపాధ్యక్షుడు, డీఎన్ఐ, సీఐఏ డైరెక్టర్‌తో సహా పలువురు తమ ప్రతినిధుల పేర్లను తెలియజేశారు.
అధ్యక్షుడి సూచనల మేరకు మీ అభిప్రాయాలను ఉదయానికల్లా హైసైడ్ ఇన్‌బాక్స్‌లలో (అమెరికా ప్రభుత్వ అధికారుల ఈమెయిల్ ఖాతాలు) ఉంచాలని వాల్ట్జ్ సూచించారు.-వాన్స్ ఆందోళన:ఈ దాడులకు సంబంధించి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కొన్ని హెచ్చరికలు చేశారు. "నేను ఆ రోజు మిషిగాన్‌కు వెళుతున్నాను. మనం తప్పు చేస్తున్నామని నాకు అనిపిస్తోంది. సూయజ్ కాలువ మార్గంలో అమెరికాకు చెందిన 3 శాతం వాణిజ్యం జరుగుతుంది. అదే సమయంలో ఐరోపాకు చెందిన 40 శాతం వ్యాపారం ఈ మార్గంలోనే సాగుతుంది. ఇది ఎందుకు అవసరమో ప్రజలు అర్థం చేసుకోకపోయినా ప్రమాదమే. అధ్యక్షుడు చెప్పినట్లు వారికి (హూతీలకు) ఒక సందేశం పంపడం మంచిదే. కానీ, ఇది ఎంత అస్థిరతకు దారి తీస్తుందో చూడాలి. సమీప భవిష్యత్తులో చమురు ధరలు పెరగవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత మిగిలిన వారు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.-దాడుల ప్రారంభం:మార్చి 15న ఉదయం 11:44 గంటలకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పీట్ హెగ్సే పోస్ట్ చేశారు. దాడులు ప్రారంభించబోతున్నట్లు సెంట్‌కామ్ ధృవీకరించిందని ఆయన గ్రూప్‌లో తెలిపారు. ఆ తర్వాత ఎఫ్-18 యుద్ధ విమానాలు దాడి ప్రారంభించాయని, కొన్ని నిమిషాల తర్వాత ఎంక్యూ-9 డ్రోన్లు రంగంలోకి దిగాయని హెగ్సే గ్రూప్ సభ్యులకు తెలియజేశారు.-భవనం కూలింది:ఈ సందర్భంగా జాతీయ భద్రతా సలహాదారు వాల్ట్జ్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను ఉద్దేశించి "భవనం కూలింది" అని మెసేజ్ పెట్టారు. దీనికి వాన్స్ "ఏమిటి?" అని ప్రశ్నించారు. వాల్ట్జ్ స్పందిస్తూ, "వారి (హూతీల) అత్యున్నత క్షిపణి నిపుణుడు ఇప్పుడే తన గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లోకి వెళ్లాడు. వెంటనే మనం ఆ భవనంపై దాడి చేశాం. అది కూలిపోయింది" అని వివరించారు. దీనికి వాన్స్ "అద్భుతం" అని స్పందించారు. మిగిలిన సభ్యులకు కూడా అభినందనలు తెలిపారు. మరిన్ని దాడులు జరుగుతాయని హెగ్సే గ్రూప్‌లోని సభ్యులకు తెలియజేశారు.ఈ లీకైన యుద్ధ ప్రణాళికలు అమెరికా సైనిక చర్యల యొక్క రహస్య స్వభావాన్ని..చేస్తున్నాయి.

# వైజాగ్ కు ఇంటర్నేషనల్ బ్రాండ్..
## లులు మాల్ కు లైన్ క్లియర్

**విశాఖ:**రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖలో ఇంటర్నేషనల్ మాల్ ఏర్పాటు కానుంది. లులు గ్రూపుతో జరిగిన ఒప్పందం మేరకు ప్రభుత్వం విశాఖ ఆర్కే బీచ్ సమీపంలో సుమారు 13.43 ఎకరాలను కేటాయించింది. దీంతో రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిపోయిన లులు మాల్ మళ్లీ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2018లోనే విశాఖలో లులు మాల్ ఏర్పాటుకు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం కురుర్చుకుంది. భూ కేటాయింపులు కూడా చేసింది. అయితే 2019లో వచ్చిన వైసీపీ ప్రభుత్వ విధానాలతో విశాఖలో మాల్ ఏర్పాటును లులు ఉపశంహరించుకుంది. అదే సమయంలో హైదరాబాద్ లో తన మాల్ ప్రారంభించింది. అయితే గత ఏడాది చంద్రబాబు ప్రభుత్వం మళ్లీ కొలువుదీరిన తర్వాత లులు మాల్ ఏర్పాటుకు మళ్లీ అడుగులు వేసింది.విశాఖను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రపంచస్థాయి సంస్థలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో




భాగంగా లులు మాల్, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయించారు. 2018లోనే ఈ ప్రక్రియ మొదలైనా గత ప్రభుత్వం వల్ల లులు ఏర్పాటు కల సాకారం కాలేదు. అయితే గత ఏడాది సెప్టెంబరులో లులు గ్రూపు ఇంటర్నేషనల్ ఎండీ ఎంఏ యూసఫ్ అలీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తన ఆసక్తిని తెలియజేశారు. దీంతో వెంటనే లులు మాల్ ఏర్పాటుకు భూములు కేటాయించాలని సీఎం నిర్ణయించారు. ఈ మేరకు వీఎంఆర్డీఏకి ఆదేశాలు జారీ చేశారు.విశాఖలో ఏర్పాటుకానున్న లులు మాల్ లో ప్రపంచ స్థాయి హైపర్ మార్కెట్, ఫంచురా పిల్లల వినోద కేంద్రం, చక్కటి భోజన సౌకర్యాలతో ఫుడ్ కోర్టు, 8 స్క్రీన్ల ఐ మ్యాక్స్ థియేటర్స్ తో మెగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తారు. ఈ మాల్ కోసం వైజాగ్ ఆర్కే బీచ్ రోడ్డులోని హార్బర్ పార్క్ ప్రాంతంలోని 13.43 ఎకరాల భూమిని కేటాయిస్తూ బుధవారం ఏపీఐఐసీ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో విశాఖలో లులు మాల్ ఏర్పాటుకు రెడ్ కార్పెట్ పరిచినట్లైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుకుంటున్నట్లు విశాఖలో అత్యాధునిక అంతర్జాతీయ ప్రమాణాలతో మాల్ ఏర్పాటైతే పర్యాటకంతోపాటు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెబుతున్నారు. లులు మాల్ ద్వారా 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.


# నెట్టింట అభినందనలు హోంమంత్రి అనిత



**విజయనగరం:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కాస్త టెక్నాలజీని ఎక్కువగా వాడుతూ ప్రజాసేవలో దూసుకు పోతుందనే విషయంపై చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ మొదలవ్వగా... డ్రోన్ లను పోలీసులు పక్కాగా యూజ్ చేసుకుంటున్నారనే విషయం తాజాగా తెరపైకి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.అవును... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తాజాగా ఎక్స్ వేదికగా ఓ వీడియో పోస్ట్ చేశారు. ఇప్పుడు ఈ వీడియో సంచలనంగా మారిందనే చెప్పాలి. గతంలో పెద్దగా ఎన్నడూ చూడని విషయం ఉత్తరాంధ్రలోని విజయనగరం జిల్లాలో వెలుగు చూడటంతో విషయం వైరల్ గా మారింది. కామెంట్ సెక్షన్ లో నెటిజన్లు ఆసక్తికరంగా స్పందిస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తాజాగా ఎక్స్ వేదికగా ఓ వీడియో పోస్ట్ చేశారు. ఇందులో భాగంగా... ఏపీ పోలీస్ శాఖలో డ్రోన్ టెక్నాలజీని ఎంత కీలకంగా ఉపయోగిస్తున్నారనే విషయంపై ఆసక్తికర పోస్ట్ పెట్టారు. విజిబుల్ పోలీసింగ్, ఇన్విజిబుల్ పోలీస్.. అన్న నినాదానికి అర్థం చెప్పిన ఘటన ఇది అని పేర్కొన్నారు.ఇదే సమయంలో... ఎవరికీ దొరక్కుండా లారీలో పేకాడుతున్న వారిని విజయనగరం పోలీసులు డ్రోన్ సాయంతో గుర్తించి అరెస్ట్ చేశారని.. టెక్నాలజీతో నేరాలను నియంత్రిస్తున్న పోలీసులకు అభినందనలు అని ఈ సందర్భంగా హోం మంత్రి.. విజయనగరం జిల్లా పోలీసులను అభినందిం చారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ లను ట్యాగ్ చేస్తూ పోస్ట్ చేసిన ఈ వీడియోలో... విజయనగరం జిల్లాలో ఓ ప్రాం తంలో.. లారీలను పార్క్ చేసి, దానిపై కూర్చొని పలువురు పేకా ట ఆడుతున్నారు. ఈ సమయంలో తమ కళ్లు గప్పి పేకాట ఆడు తుండగా... డ్రోన్ కెమెరాల సాయంతో గుర్తించిన పోలీ సులు.. వాహనంలో అక్కడకు చేరుకుని, లారీ ఎక్కి వారిని చుట్టు ము ట్టారు.ఈ నేపథ్యంలో... పోలీసులు చేసిన ఈ పనికి నెట్టి ంట ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ వీడియో చూసిన వారు పో లీ సుల పనితీరును, కూటమి ప్రభుత్వ పెర్ఫార్మెన్స్ ను మె చ్చు కుంటున్నారు. ఇదే సమయంలో... మిగిలిన నేరాల విష యా ల్లోనూ ఇదే స్థాయిలో కోరుకుంటున్నారు.

# పుతిన్ త్వరలో చనిపోతాడు..
## జెలెన్ స్కీ సంచలన ప్రకటన

**రష్యా :**రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో మరణిస్తారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పుతిన్ మరణిస్తే రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం ముగిసిపోతుందని జెలెన్‌స్కీ ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా ఈ యుద్ధాన్ని కొనసాగించాలని కోరుకుంటోందని, దానిని ముగించేలా అంతర్జాతీయ సమాజం ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. ఇటీవల కాలంలో పుతిన్ ఆరోగ్యంపై అనేక ఊహాగానాలు వెలువడుతున్న నేపథ్యంలో జెలెన్‌స్కీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పుతిన్ దగ్గుతున్నట్లు, ఆయన కాళ్లు, చేతులు వణుకుతున్నట్లు కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే, ఆ వీడియోలు 2022 నాటివని తెలుస్తోంది. గతంలో కూడా పుతిన్ ఆరోగ్య పరిస్థితిపై పలు కథనాలు మీడియాలో వచ్చాయి. అంతేకాకుండా పుతిన్ తన ప్రతినిధిని (డూప్) ఉపయోగిస్తున్నారని కూడా ఆరోపణలు వచ్చాయి. అయితే



పుతిన్ వాటిని ఖండించారు. రష్యా అధ్యక్షుడి ఆరోగ్యంపై వస్తున్న వార్తలను క్రెమ్లిన్ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. జెలెన్‌స్కీ తాజా వ్యాఖ్యలపై రష్యా నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.మరోవైపు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలిపివేయడానికి అమెరికా ప్రతిపాదించిన 30 రోజుల తాత్కాలిక కాల్పుల విరమణకు కీవ్ ఇప్పటికే అంగీకరించింది. ఈ ప్రతిపాదనపై మాస్కోను ఒప్పించేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. సౌదీ అరేబియా వేదికగా రష్యా, అమెరికా అధికారులు చర్చలు జరుపుతున్నారు. ఈ చర్చల్లో భాగంగానే నల్ల సముద్రంలో దాడులను నిలిపివేయడానికి ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరినట్లు వైట్ హౌస్ మంగళవారం ప్రకటించింది. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటలకే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పుతిన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ ఒప్పందంపై తాము మధ్యవర్తిత్వం చేస్తున్నప్పటికీ, పుతిన్ దానిని ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నట్లు కనిపిస్తోందని ఆయన అన్నారు.
మొత్తానికి జెలెన్‌స్కీ చేసిన ఈ వివాదాస్పద వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. పుతిన్ ఆరోగ్యంపై నెలకొన్న ఊహాగానాలు, శాంతి కోసం జరుగుతున్న ప్రయత్నాల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యతను సంతరిం చుకున్నాయి. రానున్న రోజుల్లో ఈ పరిణామాలు ఎలా మారుతాయో చూడాల్సి ఉంది.

# ఒంటిపూట బడుల వేళ ప్రభుత్వం తాజా ఉత్తర్వులు

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రికార్డు ఉష్ణోగ్రతలతో ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో ఒంటి పూట బడులు కొనసాగుతున్నాయి. పరీక్షల కేంద్రాలుగా ఉన్న పాఠశాలల్లో మాత్రం వేళల్లో మార్పులు చేసారు. ఏప్రిల్ 24వ తేదీ వరకు ఒంటి పూట బడులు కొనసాగనున్నాయి. ఆ తరువాత జూన్ 12వ తేదీ వరకు వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ సమయంలోనే ఒంటి పూట బడులు అమలు చేస్తూనే విద్యా శాఖ తాజాగా అన్ని పాఠశాలలకు తాజా ఉత్తర్వులు జారీ చేసింది.తాజా నిర్ణయంఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఎవరూ డీహైడ్రేషన్‌కు గురికాకుండా వాటర్ బెల్ అమలు చేయాలంటూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఉత్తర్వులు జారీచేశారు. ప్రతి గంటకు ఒకసారి అంటే 10, 11, 12 గంటలకు వాటర్ బెల్ మోగించి, విద్యార్థులు తప్పనిసరిగా నీరు తాగేలా చూడాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు తరగతి గదుల్లోకి తాగునీటి బాటిళ్లు తెచ్చుకునేందు కు అనుమతివ్వాలని ఆదేశించారు. వాటర్ బెల్ ఉత్తర్వులు అన్ని పాఠశాలలకు



వర్తిస్తాయని స్పష్టంచేశారు.ప్రభుత్వం ఉత్తర్వులుఇప్పటికే వేసవి తీవ్రత పెరుగుతోంది. దీంతో, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఒంటి పూట బడుల పైన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 24 వరకు ఒంటి పూట బడులు కొన సాగనున్నాయి. ఆ తరువాత జూన్ 12 వరకు వేసవి సెలవులు కొనసాగనున్నాయి. ఇప్పటికే విద్యా శాఖ అధికారులు వచ్చే విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ఖరారు చేసారు. ఈ మేరకు పాఠశాల నిర్వహణ సమయాలను ఖరారు చేసారు. దీంతో, వేసవి సెలవుల వరకు ఒంటి పూట బడులు నిర్వహించనున్నారు. ఏపీ, తెలంగాణలో ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అన్ని పాఠశాలలకు రోజురోజుకూ ఒంటిపూట బడులు నడపాలని విద్యాశాఖ నిర్ణయించింది.ముందస్తు చర్యలుఈ సారి ఎండలు తీవ్రంగా ఉంటాయని వాతావర ణ శాఖ కూడా హెచ్చరిస్తోంది. ఎండల తీవ్రతను గుర్తించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అవస రమైన నిర్ణయాలు తీసుకోవాలని ఇప్పటికే విద్యా శాఖ కు ప్రభుత్వం స్పష్టం చేసింది. అందులో భాగంగానే విద్యార్థులు డీహైడ్రేషన్ కు గురయ్యే అవకాశం ఉండటంతో.. విద్యార్థులకు ఖచ్చితంగా మూడు వాటర్ బెల్స్ అమలు చేయాలని ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

## ప్రపంచంలో అత్యంత ధనవంతుడైన తెలుగు వ్యక్తి



**విజయవాడ** :దివిస్ ల్యాబ్స్ గురించి తెలుగువారికి పెద్దగా పరిచయం చేయాల్సిన అవసరంలేదు. ఎందుకంటే అది స్థాపించిన వ్యక్తి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరిలోకి అత్యంత ధనవంతుడైన వ్యక్తిగా నిలిచారు. రూ.250 జీతానికి పనిచేసిన వ్యక్తి రూ.1 .53 లక్షల కోట్ల విలువైన కంపెనీని స్థాపించారు. విజయవాడకు సమీపంలోని కంకిపాడుకు దగ్గరలో ఉండే మంతెన గ్రామంలో జన్మించిన డాక్టర్ దివి మురళీకృష్ణ ప్రసాద్ ప్రారంభంలో చదువులో పెద్దగా రాణించలేదు. ఎలాగోలా పదోతరగతి పూర్తిచేసి బందరులో ఇంటర్ చదివారు. అక్కడ ఇంటర్ రెండో సంవత్సరం ఫెయిలయ్యారు. ఎలాగోలా కష్టపడి ఇంటర్ ను పూర్తిచేశారు.ఎలాగోలా చదువులో గట్టెక్కితర్వాత కర్ణాటకలోని మణిపాల్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్‌లో బీఫారస్మసీ కోర్సులో చేరారు. అక్కడ కూడా పెద్దగా చదువు అబ్బలేదు. మొదటి సంవత్సరం సబ్జెక్టులన్నీ ఉత్తీర్ణుడవ్వాలంటే నానా తిప్పలు పడాల్సి వచ్చింది. చివరకు బీఫార్మసీ కోర్సు పూర్తయ్యేసరికి విశ్వవిద్యాలయంలో టాపర్ గా నిలిచి బంగారు పతకం సాధించారు. అదే విశ్వవిద్యాలయంలో ఎంఫార్మసీ కూడా బంగారు పతకంతోనే పూర్తిచేశారు. అక్కడినుంచి హైదరాబాద్ వచ్చి వార్నర్ హిందూస్థాన్ అనే కంపెనీలో చేరారు. అక్కడ రూ.250 జీతం ఇచ్చేవారు. అక్కడ చేస్తూనే కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి ఫార్మాస్యూటికల్స్ సైన్సెస్ లో పీహెచ్ డీ పూర్తిచేసి డాక్టరేట్ అందుకున్నారు.ఇక్కడ ఉద్యోగం బోరు కొట్టడంతో రూ.600 పట్టుకొని అమెరికా వెళ్లారు. ఏడు సంవత్సరాలు వివిధ కంపెనీలో పనిచేశారు. తర్వాత అమెరికా వద్దనుకొని భారత్ తిరిగివచ్చేశారు. ఫార్మా కంపెనీ పెట్టడానికి చేతిలో డబ్బులు లేవు. దీంతో డాక్టర్ రెడ్డీస్ అధినేత డాక్టర్ అంజిరెడ్డితో కలిసి కెమినార్ డ్రగ్స్ అనే ఫార్మా కంపెనీని కొనుగోలు చేసి విస్తరించారు. తర్వాత 1990లో 100 మంది ఉద్యోగులతో దివీస్ రెసెర్చి సెంటర్ ప్రయివేట్ లిమిటెడ్ పేరుతో కంపెనీని ఏర్పాటు చేశారు.ఫార్మా కంపెనీలకు అవసరమైన సాంకేతికత, కన్సల్టెన్సీ సేవలు అందించేవారు. ఫార్మా కంపెనీలకు ముడి పదార్థాలైన ఏపీఐ తయారు చేయడం కోసం 1994లో చౌటుప్పల్ దగ్గర దివీస్ లేబొరేటరీస్ పేరుతో ప్లాంట్ ఏర్పాటు చేశారు. ప్రపంచంలోని టాప్ 10 ఫార్మా కంపెనీల్లో 8 కంపెనీలు దివీస్ నుంచే ఏపీఐని దిగుమతి చేసుకుంటున్నాయి. చౌటుప్పల్‌తో పాటు విశాఖపట్నం సమీపంలోని చిప్పాడ వద్ద, కాకినాడ సమీపంలోని ఒంటిమామిడి వద్ద ఏపీఐ ప్లాంట్లు ఉన్నాయి. కంపెనీ షేర్ల మార్కెట్ క్యాప్ రూ.1.53 లక్షల కోట్లకు చేరింది.

## కొడాలి నాని ఆరోగ్యం పై తాజా అప్డేట్

**అమరావతి:**మాజీ మంత్రి కొడాలి నాని ఆరోగ్యం పై వైద్యులు కీలక అంశాలు వెల్లడించారు. నాని కి హృద్రోగ సమస్యలున్నాయని వైద్యులు నిర్ధారించారు. గుండె సంబంధిత సమస్యలు గుర్తించిన వైద్యులు .. మూడు వాల్వులు బ్లాక్ అయినట్లు పరీక్షల్లో తేలినట్లు వెల్లడించారు. ఆపరేషన్ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే, అత్యవసరంగా చేయించుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. ఇక, నాని ఆరోగ్య పరిస్థితి పైన ఏఐజీ వైద్యులతో మాజీ సీఎం జగన్ మాట్లాడారు. సర్జరీ గురించి చర్చించారు.నాని కుటుంబ సభ్యులతోనూ జగన్ మాట్లాడారు.గుండె సమస్యలతోవైసీపీ ముఖ్య నేత కొడాలి నాని అస్వస్థతకు గురైన విషయం తెలియటంతో పార్టీ శ్రేణుల్లో ఆందోళ న మొదలైంది. ఛాతీలో నొప్పితో నాని బుధవారం హైదరాబాద్ లోని ఏఐజీలో చేరారు. అక్కడ వైద్యులు అన్ని పరీక్షలు చేసారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. మూడు వాల్వ్ బ్లాక్ అయినట్టు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం కొడాలి నాని వైద్యుల పర్యవేక్షణలో ఆయన చికిత్స తీసుకుంటున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన ఆపరేషన్‌కూడా చేయాల్సి ఉంటుందని వైద్యులు చెప్పారు. నాని అనారోగ్య సమస్యల పైన ఇప్పటి వరకు పార్టీలోని నేతలకు సమాచారం లేదు. తాజాగా ఏఐజీ వైద్యులతో మాజీ సీఎం జగన్ మాట్లాడిన సందర్భంలో నాని గుండె సమస్య గురించి బయటకు తెలిసిందని పార్టీ నేతలు చెబుతున్నారు.కాగా, నానికి అన్ని రకాల పరీక్షలు చేసిన వైద్యులు గుండె కవాటాల్లో ఏర్పడిన



క్లాట్లకు సంబంధిం చి అంత అత్యవసరంగా చికిత్స చేయించు కోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. స్టంట్ లు వేయడమా, బైపాస్ సర్జరీ చేయడమా అనే అంశం పైన సెకండ్ ఒపీనియన్ తీసుకోవాలని నాని కుటుంబం సభ్యులు భావిస్తున్నారు. ఇందు కోసం కొడాలి నాని సైతం ఇతర హాస్పిటల్స్ వైద్యుల తో సంప్రదింపులు చేస్తున్నారు. సెకండ్ ఒపీనియన్ తరువాత ఉగాది తరువాత పూర్తిస్థాయి చికిత్స చేయించుకోవాలని కొడాలి నాని నిర్ణయించారు. ఈ రోజు ఆస్పత్రి నుంచి కొడాలి నాని డిశ్చార్జ్ కానున్నారు. కాగా, ఈ రోజు కొడాలి నానితో మాజీ సీఎం జగన్ మరో సారి మాట్లాడారు. ఆపరేషన్ గురించి ఆరా తీసినట్లు తెలుస్తోంది.చికిత్స పై నిర్ణయంకొడాలి నాని 2024 ఎన్నికల్లో ఓడిన తరువాత రాజకీయంగా అంత క్రియాశీలకంగా లేరు. గతంలో నూ అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ లో చికిత్స తీసుకున్నారు. మంత్రిగా ఉన్న సమయంలో టీడీపీ నేతల పైన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరు వాత నాని పైన అనేక కేసులు ఉండటంతో.. ఆయన కోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ తీసుకున్నారు. కొంత కాలంగా జగన్ తో సమావేశాలకు మినహా పార్టీ కార్యక్రమాల్లో కొడాలి నాని అంత యాక్టివ్ గా పాల్గొనటం లేదు. ఇక, ఇప్పుడు నాని అనారోగ్య సమస్యల పైన ఆయన అనుచర వర్గంలో ఆందోళన కనిపించింది.

# వైసీపీ పాచిక పారింది..




**కడప జిల్లా :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమికి ఎదురుదెబ్బ తగిలింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో పాగా వేయాలనుకున్న ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ఉమ్మడి కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవిని వైఎస్ఆర్సీపీ నిలబెట్టుకోగలిగింది. జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఆ పార్టీకి చెందిన జెడ్పీటీసీ రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలోని బ్రహ్మంగారి మఠానికి ఆయన ప్రాతనిథ్యాన్ని వహిస్తోన్నారు. షెడ్యూల్ ప్రకారం.. జెడ్పీ ఛైర్మన్ ఎంపిక నేడు జరగాల్సి ఉంది. ఈ ఉదయం 11 గంటలకు ఛైర్మన్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంది. గడువు సమయానికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. దాన్నినున్నారు. జిల్లాపరిషత్ లో మొత్తం 50 మంది జడ్పీటీసీల్లో వైసీపీకి 38 మంది జడ్పీటీసీల మద్దతు ఉంది. దీంతో, జిల్లా పరిషత్ వైసీపీ కైవసం అయ్యే అవకాశం ఉంది. జడ్పీ ఛైర్మన్ రేసులో తాము లేమని టీడీపీ ఇప్పటికే ప్రకటించింది. రామగోవిందరెడ్డి దాఖలు చేశారు. మరో నామినేషన్ అందకపోవడంతో రిటర్నింగ్ అధికారి ఈ ఎన్నికను ఏకగ్రీవమైనట్లు వెల్లడించారు. ఒకే ఒక్క నామినేషన్ వేసిన రామగోవిందరెడ్డి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఇదివరకు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి పని చేసిన విషయం తెలిసిందే. ఆయన శాసన సభకు ఎన్నిక కావడం వల్ల తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఫలితంగా దీనికి ఎన్నిక నిర్వహించారు. ఇదివరకే- బ్రహ్మంగారిమఠానికి చెందిన మండలం జెడ్పీటీసీ రామగోవిందరెడ్డిని వైసీపీ తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ ఎన్నిక నేపథ్యంలో క్యాంపు రాజకీయాలు సైతం నడిచాయి. తన జడ్పీటీసీలను హైదరాబాద్‌కు తరలించింది వైఎస్ఆర్సీపీ. ఎన్నిక నేపథ్యంలో వాళ్లంతా కడపకు చేరుకున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 50 మంది జెడ్పీటీసీ సభ్యులు ఉండగా.. మెజారిటీ అంటే 49 మంది వైఎస్ఆర్సీపీకి చెందిన వాళ్లే. గోపవరానికి చెందన జెడ్పీటీసీ మాత్రమే టీడీపీ నాయకుడు. ఈ పరిణామాల మధ్య మరో నామినేషన్ పత్రం దాఖలు కాకపోవడంతో రామగోవిందరెడ్డిని ఏకగ్రీవంగా ప్రకటించారు.

## కబ్జా భూములను పరిశీలించిన హైడ్రా కమిషనర్



**శంషాబాద్, మార్చి 27 :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తోండుపల్లిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. శంషాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి తోండుపల్లిలోని సర్వేనెంబర్ 108 లో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తుతెలియని వ్యక్తులు కబ్జా చేసి అక్రమ లేఅవుట్ వెంచర్ వేస్తుండడంతో, ప్రభుత్వ భూమిలో అక్రమ లేఔట్ చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని క్రిమినల్ కేస్ చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని సూచించారు. గొల్లపల్లి వెళ్లే రోడ్డు పక్కన ఉన్న స్మశానంలో అక్రమ బోర్డింగ్ కూడా తొలగిస్తామన్నారు. గతంలో కూడా శంషాబాద్ మున్సిపాలిటీలో కొన్ని ప్రభుత్వ భూములను పర్యవేక్షించామని, వాటిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.

## హైకోర్టు మెట్లెక్కిన టెన్త్ డిబార్ విద్యార్థిని



**హైదరాబాద్ :** నల్లగొండ జిల్లా నకిరేకల్ లో పదో తరగతి పరీక్షా పత్రం లీకేజీ వ్యవహారం ఎట్టకేలకు తెలంగాణ హైకోర్టుకు చేరింది. ఇప్పటికే ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మొత్తం 11 మందిపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా పేపర్ లీకేజీకి సహకరించిందంటూ విద్యార్థిని ఝాన్సీలక్ష్మి ని అధికారులు డీబార్ చేశారు. అయితే, మొత్తం వ్యవహారంలో తన తప్పేమీ లేదని, పరీక్షకు అనుమతించాలని ఝాన్సీలక్ష్మి అధికారులను వేడుకుంది. ఎవరో ఆకతాయిలు వచ్చి కిటికీ దగ్గర ఎగ్జామ్ రాస్తున్న తనను బెదిరించి ప్రశ్నాపత్రాన్ని ఫోటో తీసుకుని వెళ్లారని వాపోయింది. ఫోటోలు తీసిన వ్యక్తులు ఎవరో కూడా తనకు తెలియదని బాధితురాలు మీడియా ముందు కన్నీళ్లు పెట్టింది. ఈ క్రమంలోనే విద్యార్థిని ఝాన్సీలక్ష్మి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ను ఆశ్రయించింది. తనపై డీబార్‌ను ఎత్తివేసి.. వెంటనే పరీక్ష రాసేందుకు అనుమతించాలని పిటిషన్ దాఖాలు చేసింది. అదేవిధంగా విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో , నకిరేకల్ ఎగ్జామ్ సెంటర్ సూపరింటెండెంట్‌లను పిటిషన్‌లో ప్రతివాదులుగా చేర్చింది. ఈ మేరకు ఝాన్సీలక్ష్మి పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది.

## భ్రమరాంబిక క్షేత్రంలో.. ఉగాది మహోత్సవాలకు శ్రీకారం

**నంద్యాల:** నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాలకు గురువారం కార్యనిర్వాహణాధికారి వివిధ కార్యక్రమాలకు వివిధ పూజలకు శ్రీకారం చుట్టారు. భూమండలానికి నాభిస్థానమైన శ్రీభ్రమరాంభ మల్లికార్జున స్వామివార్ల సన్నిధానం శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలకు శాస్రోక్త పూజలతో శ్రీకారం చుట్టారు. కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు దంపతులు, స్థానాచార్య లు, ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, వేదపండితులు యాగశాల ప్రవేశం చేసి విఘ్నేశ్వర పూజ నిర్వహించి ఉగాది మహోత్సవాల ప్రత్యేక పూజలను వేదమంత్రోచ్చారణలతో మంగళవాయిద్యాల నడుమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి శివసంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవచనం, చండీశ్వర పూజ, కంకణం పూజ, కంకణం ధారణ, అఖండస్థాపన, వాస్తుపూజ,



వాస్తుహోమం, నవగ్రహ మండపారాధన, పంచావరణార్చన, రుద్రకళశస్థాపన మూలమంత్ర అనుష్టాన కార్యక్రమాలు నిర్వహించారు. మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్లకు దీక్షావస్త్రాలకు, కంకణాలకు విశేషపూజలు చేసిన అనంతరం వేదపండితులు, అర్చకులు, భజంత్రీలకు సంబంధిత ఆలయ సిబ్బందికి ప్రధానార్చకులు దీక్షావస్త్రాలను అందజేశారు. ఐదు రోజుల పాటు విశేష పూజలతో, ప్రత్యేక వాహన సేవలు, అమ్మవారికి అలంకారసేవలు నిర్వహించి అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహిస్తామని కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఉగాది మహోత్సవాల్లో భాగంగా శ్రీశైలంలో ఉభయ దేవాలయాల్లో స్వామివార్లకు అనునిత్యం జరిగే కైంకర్యాలన్నీ యధావిధిగా జరుగుతాయని, లోకాకళ్యాణార్ధం స్వామివార్లకు రుద్రహోమం, చండీహోమం, అదేవిధంగా అమ్మవారికి విశేష కుంకుమార్చన, నవావరణార్చనలు, నిర్వహించి రాత్రి స్వామివార్ల కు భృంగి వాహన సేవ, అమ్మవారికి మహాలక్ష్మి అలంకారం సేవ జరిపి క్షేత్రమాడవిధులలో గ్రామోత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు.

# ఉదయం టీడీపీకి వార్నింగ్.. సాయంత్రం వైసీపీలో పదవి



**అమరావతి:** టీడీపీని తిట్టు.. పదవిని పట్టు.. ప్రస్తుతం వైసీపీలో ఇదే ట్రెండ్ నడుస్తోందని టాక్ వినిపిస్తోంది. వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీని చాలా మంది విడిచిపెడుతున్నారు. మరికొంత మంది పార్టీలో పదవులను వదులుకుని తెరచాటు రాజకీయాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీని బలోపేతం చేయాల్సిన వైసీపీ అధిష్టానం ఆ దిశగా తీసుకుంటున్న చర్యలు కూడా చర్చనీయాంశమవుతున్నాయి. మరీ ముఖ్యంగా ఆ పార్టీ ఓటమికి దారితీసిన ప్రధాన కారణాల్లో ఒకటైన నేతల నోటి దురుసును ఇప్పటికీ అదుపు చేయడం లేదన్న విషయం స్పష్టమవుతోందని అంటున్నారు. దీనికి తాజా ఉదాహకరణగా శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిని చూపుతున్నారు. యూట్యూబ్ చానళ్లకు ఇంటర్వ్యూలిస్తూ తనదైన శైలిలో మాట్లాడే బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు వైసీపీని ఆకట్టుకున్నాయని చెబుతున్నారు. దీంతో ఆయనను ఆగమేఘాల మీద వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమించారు. ఆకస్మాత్తుగా సిద్ధార్థ్ రెడ్డికి పదవిని ఇవ్వడానికి ప్రధాన కారణం ఆయన ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో టీడీపీ నేతలు, కార్యకర్తలకు గట్టి వార్నింగ్ ఇవ్వడమేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఇంటర్వ్యూ ప్రసారమైన రోజే బైరెడ్డికి యువజన విభాగం అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టడం చూస్తే వైసీపీ తీరు ఇంకా మారలేదనే చర్చ జరుగుతోంది. క్షేత్రస్థాయిలో ఏ బలం ఉందోగానీ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి మాత్రం యూట్యూబ్ ఇంటర్వ్యూలతో బాగా పాపులర్ అయ్యారు. తన సొంత నియోజకవర్గంలో వైసీపీని గెలిపించుకోవడంలో విఫలమైన బైరెడ్డి.. ప్రస్తుతం టీడీపీకి వార్నింగులిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీలో ఎవరూ ఇలాంటి ధోరణి ప్రదర్శించకపోవడంతో బైరెడ్డిని హీరోలా వైసీపీ భావిస్తోందని అంటున్నారు. దీంతో ఆయనకు కీలక పదవిని అప్పగించి మరింత గట్టిగా మాట్లాడమని ప్రోత్సహిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. "టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఒకటే చెబుతున్నా నాలుగేళ్ల తర్వాత వైసీపీ అధికారంలోకి వస్తుంది. సీఎంగా జగన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తోక ఊపే టీడీపీ నాయకుల సంగతి చూస్తా" అంటూ ఇటీవల బైరెడ్డి వ్యాఖ్యలు చేశారు. తమ అధినేత జగన్ తమను అదుపు చేయొద్దని, టీడీపీ నేతల విషయంలో స్వేచ్ఛనివ్వాలని కోరారు. వాస్తవానికి వైసీపీలో ఈ తరహా బెదిరింపులు, వ్యాఖ్యలు కొత్త కాదు. కానీ, అలాంటి వ్యాఖ్యలే పార్టీకి నష్టం చేశాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ ఓటమికి దారితీసిన ఈ తరహా వ్యాఖ్యలు ఉండకూడదని దిగువస్థాయిలో కార్యకర్తలు కోరుకుంటున్నట్లు చెబుతున్నారు. కానీ, పార్టీ అధిష్టానం మాత్రం కేడర్ లో ధైర్యం నూరిపోసేందుకు ఆ మాత్రం గట్టిగా మాట్లాడే నేతలే కావాలంటూ బైరెడ్డి అంటున్నారు.

# కెనడా, చైనాతో వైరం.. భారత్ తో చెలిమి.. అమెరికా స్ట్రాటజీ ఇదే



**కెనడా :** భారత్‌తో తమకున్న సంబంధాలు కెనడా, చైనాలతో పోల్చదగినవి కాదని అమెరికా స్పష్టం చేసింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాలు ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ చర్చల్లో భాగంగా అమెరికా ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వాషింగ్టన్ వాణిజ్య అధికారి బ్రెండన్ లించ్ తన బృందంతో కలిసి భారత్‌లో పర్యటిస్తున్నారు. ఢిల్లీలో భారత అధికారులతో ఆయన బృందం చర్చలు జరుపుతోంది. ఈ చర్చలు శుక్రవారం నాటికి ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఈ సందర్భంగా అమెరికా అధికారులు మాట్లాడుతూ ట్రంప్ పరిపాలనలో భారత్‌ను చైనా, మెక్సికో, కెనడా వంటి దేశాలతో కలిపి చూడటం లేదని తెలిపారు. ఆయా దేశాలతో కరెన్సీ అవకతవకలు, అక్రమ వలసలు, ఇతర భద్రతా సమస్యలు ఉన్నాయని, అయితే న్యూఢిల్లీతో కేవలం టారిఫ్‌ల సమస్య మాత్రమే ఉందని వారు పేర్కొన్నారు. ఈ సమస్యను ఇరు దేశాలు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుంటాయని, రెండు దేశాల ప్రభుత్వాలకు సంతృప్తికరమైన ఫలితం ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏప్రిల్‌లో వాషింగ్టన్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో వాణిజ్యం, సుంకాలు వంటి అంశాలతో పాటు ఇరుదేశాల మధ్య ఆర్థిక, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి సంబంధించిన అంశాలపై ఆమె చర్చలు జరుపుతారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మిత్రులు, శత్రువులు అనే తేడా లేకుండా పలు దేశాలపై సుంకాల భారం మోపుతున్నారు. భారత్ తమ వస్తువులపై అధికంగా సుంకాలు విధిస్తోందని ఆయన ఆరోపించారు. దీనికి ప్రతిగా వచ్చే నెల రెండో తేదీ నుంచి ప్రతీకార సుంకాలు విధిస్తామని ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల అమెరికాలో పర్యటించారు. ప్రతిపాదిత సుంకాలను తగ్గించడం, వాటి వల్ల దేశంపై పడే ప్రభావాన్ని అంచనా వేయడం, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మెరుగుపరచడానికి రూపొందించిన వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ఆయన యూఎస్ వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్, వాణిజ్య కార్యదర్శి హూవార్డ్ లుట్నిక్‌లతో చర్చలు జరిపారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనకు వెళ్లిన సందర్భంగా ఇరు దేశాధినేతలు దౌత్య, వాణిజ్య, రక్షణ సంబంధాలపై చర్చలు జరిపారు. ఆ సమయంలో ట్రంప్ మాట్లాడుతూ టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని మోదీతో స్వయంగా చెప్పినట్లు తెలిపారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై భారత్ అధిక పన్నులు విధిస్తోందని, ఇకపై తాము కూడా అదే విధంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. మొత్తానికి భారత్-అమెరికాల మధ్య వాణిజ్య సంబంధాలు కీలకమైన మలుపు తిరుగుతున్నాయి. అమెరికా భారత్‌ను ఇతర దేశాలతో పోల్చబోమని స్పష్టం చేయడం సానుకూల పరిణామంగా చూడవచ్చు.

# తెలంగాణలో 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు గ్రీన్ సిగ్నల్, ముహూర్తం ఖరారు




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 100 కొత్త పోలీస్ స్టేషన్లు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్న వేళ, కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు ప్రతిపాదనకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనితో అందుకు ముహూర్తం కూడా ఖరారైంది. కొత్త ఎక్సైజ్ స్టేషన్ లకు ముహూర్తం ఖరారుఏప్రిల్ 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. వీటిలో 13 హైదరాబాదులో ఏర్పాటు చేస్తుండగా, వరంగల్ అర్బన్ లో ఒక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏప్రిల్ 1వ తేదీ నుండి కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో విధులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్సైజ్ శాఖ అడిషనల్ కమిషనర్ అజయ్ రావు సంబంధిత డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులను కూడా జారీ చేశారు. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లను నిర్వహించడం కోసం అద్దె భవనాలను గుర్తించాలని ఆయన ఆదేశించారు. ఇప్పటివరకు బంజారాహిల్స్, గండిపేట, చిక్కడపల్లి, కొండాపూర్ పెద్ద అంబర్ పేట, కూకట్ పల్లి, అమీన్ పూర్, హసన్పర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు అద్దె భవనాల గుర్తింపు ప్రక్రియ పూర్తి అయింది. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల కోసం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు ఇక మీర్ పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, ఆల్వాల్, మారేడ్ పల్లి, ప్రాంతాలలో అద్దె భవనాలు అందుబాటులో లేకపోవడంతో ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక గదులలోనే వీటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించడంతో ఇవి కార్యకలాపాలు కొనసాగించటనికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. 2020లోనే ఈ 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలుకాగా 2020లోనే ఈ 14ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయగా ,ప్రస్తుతం విభజన, ప్రాంతాల నిర్ణయం,బదిలీ ప్రక్రియ పూర్తయింది. ఈ క్రమంలో ప్రస్తుతం తెలంగాణా లో కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తుం డటం త్వరలోనే మొదలుపెట్టనుండటం గమనార్హం.

# రైల్వే పాస్ ల జారీలో తాజా మార్పులు

**హైదరాబాద్ :** రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వే పాసుల జారీలో కొత్త విధానం అమల్లోకి తెచ్చింది. ఇందు కోసం ఇప్పటి వరకు పాస్ లు పొందటంలో ఎదురవుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపుతూ తాజా నిర్ణయం వెల్లడించింది. రైల్వేశాఖ ప్రత్యేక వెబ్‌సైట్‌లో పాసులతోపాటు ఈ-టికెట్లు బుక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు పాస్ ల కోసం దివ్యాంగులు సైతం స్టేషన్ల చుట్టూ తిరగాల్సి ఉండేది. ఇప్పుడు ఆన్‌లైన్ విధానంతో రెన్యువల్ తో పాటుగా కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చిన కార్డులను పొందేలా మార్పులు చేసారు. రైల్వే శాఖ ఆన్‌లైన్ విధానంలో పాసుల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. రైల్యేశాఖ వైబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుంటే యూనిక్ డిజేబులిటీ కార్డు వస్తుంది. అలాగే పాత వాటిని రెన్యువల్ చేసుకొనే అవకాశం కల్పించింది. ఓటీపీ ఆధారంగా ఆన్‌లైన్ పాస్ ఐడీ కార్డు పొందవచ్చని అధికారులు వెల్లడించారు. దివ్యాంగులు తమ రాయితీ రైల్వే పాస్ కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలి.



అందులో దరఖాస్తుదారు తన ప్రాధాన్య భాషను ఎంపిక చేసుకుంటే ఎంచుకున్న భాషలో వెబ్‌పేజీ దర్శనమిస్తుంది. తరువాత దివ్యాంగుడి ఆధార్ నంబరు, పేరు, నమోదు చేయాలి. మొబైల్ నెంబర్ తో పాటుగా మరో ఫోన్ నెంబర్ ను జత చేయాల్సి ఉంటుంది. అదే విధంగా ఇ-మెయిల్ ఐడీ, అలాగే పూర్తి పోస్టల్ చిరునామ సమర్పించాలి. దరఖాస్తు సమర్పించడానికి ముందు కన్సెషన్ సర్టిఫికెట్, సదరమ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, దరఖాస్తుదారుడి ఫోటో, పీడీఎఫ్ ఫార్మాట్‌లో సిద్ధం చేసుకుని అప్‌లోడ్ చేయాల్సి ఉంది. సమర్పించిన దరఖాస్తును అధికారులు పరిశీలించి అప్రూవల్ చేసిన 30 నుంచి 45 రోజుల వ్యవధిలో దివ్యాంగజన్ రైల్వే రాయితీ ఫొటో గుర్తింపు కార్డు ముద్రితమై సమీప రైల్వే స్టేషన్‌కు వస్తుందని అధికారులు వెల్లడించారు.

## ప్రవీణ్.పగడాల మృతి పై చింతలపూడిలో నిరసన




**చింతలపూడి:-** క్రైస్తవ బోధకుడు ప్రవీణ్.పగడాల మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి నిజ నిజాలు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని చింతలపూడి మండల పాస్టర్లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా చింతలపూడి బోస్ బొమ్మ సెంటర్ లో నిరసన తెలిపారు.దైవ జనుడు పాస్టర్ ప్రవీణ్ హత్య జరిగినట్లు సంఘటన సూచిస్తుందని,దీని పై ప్రభుత్వం వేగ వంతమైన దర్యాప్తు చేపట్టేలాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పాస్టర్లు సువర్ణ రాజు,జాషువా,దయాకర్, స్పెయిన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో - వైసిపి మండల నూతన అధ్యక్షుడు బిడిజన అప్పారావు

**నాపై ఉంచిన నమ్మకాన్ని, వమ్ము చేయను..!**
**ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు కృతజ్ఞతలు- వైసిపి మండల నూతన అధ్యక్షుడు 'బిడిజన'**




**కొయ్యూరు మార్చి 27:**తనపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయనని, మండలంలో పార్టీ బలోపేతానికి మరింత తన వంతు కృషి చేస్తానని వైసిపి మండల నూతన అధ్యక్షుడుగా నియమింపబడిన మండలంలోని డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ - తనకు ఈ అవకాశం ఇచ్చిన పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వర రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో నాయకులు కార్యకర్తలు మధ్య ఎటువంటి విభేదాలు లేకుండా చూస్తానని, గ్రూపు రాజకీయాలకు తావివ్వబోనని అన్నారు. ప్రజా సమస్యల పట్ల నిత్యం స్పందిస్తూ, ప్రజల తరపున పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూ, తద్వారా పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు.

## రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలి

**అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం..**



**అరకులోయ:**రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలి.ప్రజలకు సూచించిన అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఈ రోజు అనగా 27 గురువారం విశాఖపట్నం వెళ్తుండగా సుంకరమెట్ట గ్రామ సమీపంలో నిన్న బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ఏక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో పరిశీలించిన అరకు ఎమ్మెల్యే పరిశీలన అనంతరం రోడ్డు ట్రాఫిక్ జామ్ జరగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను పోన్ ద్వారా ఆదేశించారు.అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలని ప్రజలకు కోరారు.ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధికార ప్రతినిధి కొర్ర గాసీ మరియు తదితరులు ఉన్నారు.

## అరచేతిలో దురద పెడితే నిజంగానే డబ్బులు వస్తాయా..? జ్యోతిష్య నిపుణులు ఏం చెబుతున్నారంటే..



హిందూ మతంలో శకునాల శాస్త్రం చాలా ముఖ్యమైనది. దీనిలో శరీరానికి సంబం ధించిన అనేక శుభ, అశుభ సంకేతాలను వివరించారు. వీటిలో ఒకటి అరచేతిలో దురద. కొంతమందికి అకస్మాత్తుగా అరచేతిలో దురద అనిపించడం ప్రారంభిస్తుంది. వారు తరచు గా దీనిని విస్మరిస్తారు. అరచేతిలో దురద శుభప్రదమా లేదా అశుభప్రదమా, అది ఏ అరచేతి దురదగా ఉందో, అది పురుషుడిదా లేదా స్త్రీదా అనే దానిపై ఆధారపడి ఉంటుంది. పురుషులు, స్త్రీలకు అరచేతిలో దురద దేనిని సూచిస్తుందో తెలుసుకుందాం.హిందూ మతంలో శకునాల శాస్త్రం చాలా ముఖ్యమైనది. దీనిలో శరీరానికి సంబంధించిన అనేక శుభ, అశుభ సంకేతాలను వివరించారు. వీటిలో ఒకటి అరచేతిలో దురద. కొంతమందికి అకస్మాత్తుగా అరచేతిలో దురద అనిపించడం ప్రారంభిస్తుంది. అరచేతిలో దురద శుభప్రదమా లేదా అశుభప్రదమా, అది ఏ అరచేతి దురదగా ఉందో, అది పురుషుడిదా లేదా స్త్రీదా అనే దానిపై ఆధారపడి ఉంటుంది. అరచేతిలో దురద దేనిని సూచిస్తుందో తెలుసుకుందాం.పురుషుల కుడి అరచేతిలో దురద శుభప్రదంగా పరిగణించబడుతుంది. పురుషుల ఎడమ అరచేతిలో దురదను అశుభంగా భావిస్తారు. స్త్రీల ఎడమ అరచేతిలో దురద శుభప్రదంగా పరిగణించబడుతుంది. అదే సమయంలో స్త్రీల కుడి అరచేతిలో దురదను అశుభంగా భావిస్తారు. మహిళలకు కుడి చేతిలో దురద దురదృష్టానికి సంకేతంగా చెబుతారు. కుడి చేతిలో దురద అంటే మీరు ఆర్థిక నష్టాన్ని చవిచూడవచ్చు. అనవసరమైన వస్తువులకు డబ్బు ఖర్చు చేయాల్సి రావచ్చు. అదే, ఎడమ అరచేతిలో దురద అంటే మీరు డబ్బుకు సంబంధించిన కొన్ని శుభవార్తలను అందుకుంటారు. కొంత అదృష్టం కలిసి వస్తుందని చెబుతారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నిక




**కొయ్యూరు:** జర్నలిస్టల సమస్యల పరిష్కరించడంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(ఏపీడబ్ల్యూజేఎఫ్) నాయకులు ముందుంటారని, హౌసింగ్ , అక్రిటేషన్ మంజూరికై ఎల్లవేళలా ప్రభుత్వంతో చర్చిస్తున్నామనీ ఏపిడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు హామీ ఇచ్చారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు కాఫీ హౌస్ వద్ద రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ప్రింట్ మీడియా నుండి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.డి .చక్రవర్తినీ, ఉపాధ్యక్షుడిగా కొయ్యూరు పాత్రికేయుడు (నేషనల్ న్యూస్ ఎక్స్ప్రెస్) ధన్యం రాజు సత్యనారాయణను, ప్రధాన కార్యదర్శిగా షేక్ రెహమాన్ తుల్లా (అరకు) , సహాయ కార్యదర్శి డి.రామ చంద్రరావు (పాడేరు), కోశాధికారిగా టి. సుఖిల్ కుమార్(పాడేరు), సభ్యులు పి. దేముడు బాబు (పాడేరు), వి .శ్రీను (జి. మాడుగుల) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా నుండి జిల్లా అధ్యక్షుడిగా రాజవొమ్మంగి పాత్రికేయుడు ఈక శ్రీను బాబు (ఇమేజ్) ను, సహాయ కార్యదర్శిగా వీర్రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరు జిల్లా నుండి పాడేరు, అరకు, కొయ్యూరు, రాజవొమ్మంగి, చింతపల్లి మండలాల ఏపీడబ్ల్యూజే ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి




**పోలవరం:**రైతులు త్యాగం చేసి పోలవరం కోసం భూములు ఇచ్చారు - రైతులకు మొదట్లో చాలా తక్కువ పరిహారం ఇచ్చారు - నిన్న మొన్నటి వరకూ నిర్వాసితులను పట్టించుకున్న నాథుడు లేడు - పోలవరం పూర్తి కోసం ఏడు మండలాలు ఏపీలో కలపాలని అప్పట్లో మోదీని డిమాండ్ చేశాను - జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.10 లక్షలు పరిహారం ఇస్తానన్నారు - జగన్ అధికారంలోకి వచ్చాక పైసా కూడా విదిల్చలేదు - వరదలు వచ్చినప్పుడు కూడా అప్పటి సీఎం జగన్ పట్టించుకోలేదు - ఎప్పుడో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును జగన్ పక్కన్నపెట్టారు - 2019లోనూ టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తయ్యేది - ఆలస్యం కావడంతో పోలవరం ఖర్చు భారీగా పెరిగిపోయింది - నేను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశా - ఐదేళ్లలో 33 సార్లు పోలవరాన్ని సందర్శించాను- వీలైనంత త్వరగా పరిహారం ఇచ్చే ప్రయత్నం చేస్తాం - కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు -పేర్ల తొలగింపుపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటాం - 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తాం - పునరావాసాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తాం - దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం - పోలవరంలో నీళ్లు వదిలే ముందే పునరావసం పూర్తి చేస్తాం - మన ఎన్డీయే ప్రభుత్వం వచ్చింది.. సకాలంలో పూర్తి చేసుకుందాం- రూ829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాల్లోకి వేసిన ఘనత మాది అని సీఎం చంద్రబాబు అన్నారు ఎట్టి పరిస్థితుల్లో 2027 పోలవరం పూర్తి చేస్తామని ఆయన అన్నారు

# హితాన్ని బోధించే పండుగ రంజాన్

**ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ**



**సూర్యాపేట ప్రతినిధి:**క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.గురువారం 36 వార్డులో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారుక్ ఆధ్వర్యంలో 120 నిరుపేద కుటుంబాలకు తోపా పంపిణీ చేసి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పారుఖ్ ఈరోజు తన సొంత నిధులతో 36 వార్డులో ఉన్న పేద ముస్లింలకు తోపాను అందించడం సంతోషకరమైన విషయం అని అన్నారు.ఆనాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరిం చి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు.ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకా ర్యాలు చేస్తారని,ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్ను ఆకాశం నుంచి నేల మీదకు పంపించారని ముస్లింల ఈ నమ్మక మని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న షఫీ ఉల్లా, కాంగ్రెస్ నాయకులు యాట ఉపేందర్, జ్యోతి కరుణాకర్,తండు శ్రీనివాస్,వల్దాస్ దేవేందర్, అబ్బాస్, మురళి, జావీద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ గోగుల శ్రీను, సమీర్, ఆసిఫ్, రెహమత్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధ్యాయ సమస్యలపై సీఎం సానుకూలంగా స్పందించారు - ఏ టి ఏ అధ్యక్షులు రాంబాబు






**బుట్టాయిగూడెం:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తవుతుంది, కాపర్ డ్యాం, డయాఫ్రమ్ వాల్, ప్రాజెక్టుకు సంబంధించిన అనేక అంశాలను జలవనురుల శాఖ మంత్రి మరియు ప్రాజెక్ట్ అధికారుల నుండి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యా యుల సమస్యలపై ఏ టి ఏ అధ్యక్షులు జలగం రాంబాబు వినతి పత్రాన్ని ముఖ్యమంత్రికి అందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ భాషా పండితుల అప్ గ్రేడేషన్ చేయాలని, ఉపాధ్యాయుల నైట్ డ్యూటీలను రద్దు చేయాలని కోరారు.జీవో నెంబర్ 3కు ప్రత్యామ్నాయంగా షెడ్యూల్ ప్రాంతం నియామక చట్టం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గిరిజన ప్రాంతం ఉపాధ్యా యుల సమస్యలను పరిష్కరించాలని రాంబాబు ముఖ్యమంత్రి విన్నవించారు. సమస్యలను సానుకూలంగా విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ టి ఏ గౌరవ అధ్యక్షులు తెల్లం రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా రమేష్ మరియు జె ఏ సి వైస్ ఛైర్మన్ కురసం దుర్గారావు పాల్గొన్నారు.

## కళ్ళ ఒత్తిడిని తగ్గించే మ్యాజిక్ ఫార్ములా..! 20-20-20 రూల్ తో గుడ్‌బై చెప్పండి..!



మన కంటి ఆరోగ్యం మెరుగుపడాలంటే కొంత జాగ్రత్త తీసుకోవాలి. కంటి వ్యాయామాలు చేయడం, పోషకాహారం తీసుకోవడం, UV కిరణాల నుండి కళ్ళను కాపాడుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం వంటి చర్యలు అవసరం. స్క్రీన్ టైమ్ ఎక్కువైతే 20-20-20 నియమాన్ని పాటించడం మంచిది.వివిధ దూరాల్లో ఉన్న వస్తువులపై దృష్టి పెట్టడం క్రమం తప్పకుండా కంటి వ్యాయామాలు చేయడం ద్వారా కంటి దృష్టి మెరుగవుతుంది. ఇలా క్రమం తప్పకుండా చేస్తే దృష్టి మరింత పదును పెరుగుతుంది.విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారం.. ముఖ్యంగా క్యారెట్లు, పాలకూర తినడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఈ ఆహారాలు కంటికి కావాల్సిన పోషకాలు అందించి దృష్టిని సహజంగా మెరుగుపరుస్తాయి.సన్ గ్లాసెస్ ధరించడం వల్ల UV కిరణాల ప్రభావం నుంచి కళ్లను కాపాడుకోవచ్చు. దీని ద్వారా ఎక్కువ సమయం బయట ఉన్నా కళ్లకు రక్షణ లభిస్తుంది. అలాగే దృష్టి సమస్యలను తగ్గించుకోవడానికి సహాయపడుతుంది.తరచుగా రెప్పలు కొట్టడం వల్ల కళ్లలో పొడిబారడం తగ్గుతుంది. అలాగే ఒత్తిడిని తగ్గించేందుకు ఇది సహాయపడుతుంది. కళ్లకు తగినంత తేమ అందేందుకు రెప్పలు కొట్టడం చాలా అవసరం.సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన బరువు నిర్వహించడం వల్ల కంటి చూపుపై ప్రభావం చూపించే సమస్యలను నివారించవచ్చు. ఇది కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ముఖ్యమైనదిగా ఉంటుంది.ప్రతి 20 నిమిషాలకు స్క్రీన్‌ల నుండి విరామం తీసుకోవడం కంటి ఒత్తిడిని తగ్గిస్తుంది. డిజిటల్ కంటి ఒత్తిడిని తగ్గించడంలో ఈ విరామాలు చాలా అవసరం. ఇలా విరామాలు తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగవుతుంది.తగినంత విశ్రాంతి పొందడం ముఖ్యంగా బాగా నిద్రపోవడం కంటి ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. కళ్ళకు అవసరమైన విశ్రాంతి దొరికితే.. దృష్టి పదును పెరుగుతుంది.డిజిటల్ కంటి ఒత్తిడిని తగ్గించడంలో 20-20-20 నియమం చాలా ఉపయుక్తంగా ఉంటుంది. ప్రతి 20 నిమిషాలకు 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును చూడడం కంటికి ఉపశమనం కలిగిస్తుంది.క్రమమైన శారీరక శ్రమ రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది కంటి కణజాలాలకు అవసరమైన పోషకాలను అందించడానికి ఉపయోగపడుతుంది. దీంతో కంటి ఆరోగ్యం మెరుగవుతుంది.

## రూప శ్రీ ట్రేడర్స్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో వెంకటాపురం గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు



**గుర్రంపోడు: మార్చి 27,** :రైతు అవగాహన సదస్సులో భాగంగా నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం వెంకటాపురం గ్రామంలో రామాంజనేయులు అనే రైతు పుచ్చ చేనులో రైతు క్షేత్రం నిర్వహి ంచారు.రూప శ్రీ ట్రేడర్స్ నల్గొండ ప్రోప్రేటర్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ కంపెనీ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించారు.ఎలైట్ సీడ్స్ కంపెనీ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, నవీన్, జానకి రాములు, వ్యాలగ్రో కంపెనీ జి మురలీకృష్ణ, రాజు, సతీష్, చుట్టుపక్క గ్రామాల నుంచి 180 మంది రైతులు హాజరయ్యారు.నాణ్యమైన విత్తనాలు,పురుగు మందులు వాడడం ద్వారా అధిక దిగుబడి రావడం, రూప శ్రీ ట్రేడర్స్ లో విత్తనాలు తీసుకురావడం అదే షాపు నుంచి పురుగు మందులు కూడా తీసుకురావడం జరిగిందని, మంచి దిగుబడి రావడం అధిక లాభాలు పొందామని వ్యక్తం చేశారు.నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు రూప శ్రీ షాప్ నుండి తీసుకొచ్చే లాభాలు వచ్చాయని రైతులు వ్యక్తం చేశారు.ఈ విత్తనము చీడపీడల్ని తట్టుకోవడం అలాగే దూర ప్రాంతాలకు రవాణా సౌకర్యం మెరుగుగా ఉంటుందని రైతులు వ్యక్తం చేశారు. రూప ట్రేడర్స్ ప్రొప్రైటర్ మాట్లాడుతూ.. మావద్ద 9 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో మా షాపు నిర్వహించడం జరిగింది. మా షాపు నందు పత్తి విత్తనాలు, వరి విత్తనాలు మిర్చి విత్తనాలు, వాటర్ మిలన్ విత్తనాలు, కూరగాయ విత్తనాలు అన్ని కంపెనీల బ్రాండెడ్ విత్తనాలు అండ్ పురుగుమందులు బ్రాండెడ్ లభించబడును. అలాగే మల్చింగ్ షీట్ డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు పివిసి పైపులు సరసమైన ధరలకే లభించును అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోరూప శ్రీ ట్రేడర్స్ నల్గొండ ప్రొ ్రైటర్ నరేష్ కుమార్,వాళాగ్రో కంపెనీజి.మురళి కృష్ణా రాజు టి ఎస్ ఎం ,వి.సతీష్ ,ఎలీట్ సీడ్స్ రిజనల్ మేనిజార్ శ్రీనివాస్, నవీన్, జానకిరాములు, గ్రామం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ న్యాయస్థానం సంచలన తీర్పు : కామాంధుడికి 27 ఏళ్ల జైలు శిక్ష




**గుర్రంపోడు: మార్చి 27** :నల్గొండజిల్లా అదనపు సెషన్స్,ఎస్సీ - ఎస్టీ కోర్టు మరో సంచలన తీర్పు వెలువరించింది. న్యాయమూర్తి రోజా రమణి ఇచ్చిన తీర్పు ప్రకారం, నల్గొండ జిల్లా కనగల్ మండలానికి చెందిన నల్లబోతు జగన్‌కి మొత్తం 27 ఏళ్ల జైలు శిక్ష విధించడంతో పాటు జరిమానా కూడా విధించారు. గుర్రంపోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ కేసులో, నల్లబోతు జగన్ ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించాడు. అతని మాయమాటలు నమ్మి యువతి అతనితో సంబంధం కొనసాగించగా, గర్భవతిగా మారింది. అయితే వివాహం చేసుకోకుండా తప్పించుకునే ప్రయత్నం చేయడంతో బాధిత యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కోర్టు విచారణలో, నిందితుడి దుష్కృత్యాలు రుజువుకాగా, న్యాయమూర్తి రోజా రమణి అతడికి కఠిన శిక్ష విధించారు. అత్యాచారానికి 10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 1,000 జరిమానా, దళిత యువతిని మోసగించినందుకు మరో 10 ఏళ్లు, రూ. 1,000 జరిమానా, పెళ్లి చేసుకుంటానని మోసం చేసినందుకు 7 ఏళ్ల జైలు శిక్ష, రూ. 1,000 జరిమానా విధించారు. ఈ తీర్పుతో బాధిత యువతికి న్యాయం లభించిందని ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. న్యాయస్థానం తీసుకున్న ఈ కఠిన నిర్ణయం భవిష్యత్తులో ఇటువంటి ఘాతుకాలకు అడ్డుకట్ట వేస్తుందని మహిళా సంఘాలు అభిప్రాయపడ్డాయి.

## రేవూరు గ్రామంలో సిసి రోడ్డు శంకుస్థాపన



**సూర్యాపేట జిల్లా :**మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రేడ్డి కృషితో, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రేడ్డి, మాజీ ఎంపీపీ కొట్టె సైదేశ్వరావు, శెట్టి రామచంద్ర రావు, కృషితో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు తో మంజూరు అయినా సీసీ రోడ్ ని రేవూరు గ్రామంలో శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రేవూర్ కాంగ్రెస్ నాయకులు సాధం సత్యనారాయణ,వి సుధాకర్ రేడ్డి, భూతం సత్యనారాయణ,భూతం మధు,మూతినేని రమేష్, భార్గవ్, రావిల్లా గోవర్ధన్,పెంటేల ప్రసాదరావు, రంగా లష్మినారాయణ,శ్రీను, క్రిష్ణ , బి అజయ్, పుల్లయ్య, సాధం కోటయ్య, మెండే సీతయ్య, ధర్మారెడ్డి, తుమ్మల వెంకటేశ్వరావు, పసుపులేటి నర్సింహారావు, నారాయణ, తనీషా, గురు వారెడ్డి,పసుపులేటి నాగబాబు, సామినేని నాగేశ్వరావు, గణేష్,గంగధర్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో రైతులు అధిక దిగుబడని పొందవచ్చు

**-సిపిఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో తూపనగడ్డ తండాలో రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు**



**చెన్నారావుపేట: 27 మార్చి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,తూపనగడ్డ తండాలో సెంట్రల్ ఫర్ పీపుల్ ఫారెస్ట్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం రైతులకు సేంద్రియ ఎదుగులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మాట్లాడుతూ: రైతులు సేంద్రియ ఎరువులతో సాగు చేస్తే న్యాయమైన ఉత్పత్తులు అందడంతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చని, పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తిలో విషతుల్యం ఏర్పడుతుందని, రసాయన ఎరువులు అధిక మొత్తంలో వాడడం వల్ల క్రమం క్రమంగా భూమిలో భూసారం తగ్గిపోతున్నది పంట దిగుబడి కూడా తగ్గిపోతున్నదని, సేంద్రియ ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులు తగ్గించు కోవడంతో పాటు మొక్కలకు కావాల్సిన పోషకాలు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సౌందర్య, సందీప్, జాటోత్ స్వరూప, బిర్రు రమేష్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారం కోసం ఐదు బోర్లు సాంక్షన్



**రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ : మార్చి 27,**

రంగారెడ్డి జిల్లా,జిన్నూరం కాలనీ బాలాపూర్ మండల్,బడంగ్పేట్ మున్సిపల్ , జన్నురం కాలనీ లో ప్రజల వాటర్ సమస్య గుర్తించినటువంటి శ్రీ సీతారామాంజనేయ టెంపుల్ కమిటీ వారు మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ద్వారా బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ కి దరఖాస్తు పెట్టి ఐదు బోర్లు శాంక్షన్ చేయించినారు. టెంపుల్ చైర్మన్ అంజి యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం కాలనీ పాపులేషన్ 8000 మంది ఉండవచ్చునని తెలిపారు.అనేక జిల్లాల నుంచి రెండు రాష్ట్రాల ప్రజలు కొత్తగా మైగ్రేట్ అవడంతో నీటి సమస్య తలెత్తడంతో సీతారామాంజనేయ టెంపుల్ కమిటీ వారు సమస్యలను పరిష్కార దిశగా తీర్చిదిద్దాలని బడంగ్పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

## పండుగలు ప్రజల్లో సోదరభావాన్ని పెంపొందిస్తాయి: రాజ్ కుమార్ రెడ్డి

**నారాయణపేట జామా మసీదు వద్ద ఇఫ్తార్ విందు**



**నారాయణపేట: మార్చ్ 27** :పండుగలు అన్నివర్గాల ప్రజల్లో సోదరభావాన్ని నింపుతాయని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో భాగంగా నారాయణపేట జామా మసీదు వద్ద గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి హాజరై ముస్లిం సోదరులకు పండ్లను తినిపించి ముందస్తుగా ఈద్ ముబారక్ చెప్పారు. అంతకుముందు నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డి తదితరులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పండుగలను అన్నివర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహ్మద్ తహి చాంద్, అమీరుద్దీన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ, బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్యయాదవ్, ముస్లిం సోదరులు మహ్మద్ షాబుద్దీన్, షరీఫ్ ఖురేషి, సయ్యద్ షా గయాసుద్దీన్ ఖాద్రి, సయ్యద్ షా మోసిన్, అబ్దుల్ అజీజ్, మహ్మద్ యూసుఫ్ చాంద్, మహ్మద్ అఖిల్ చాంద్, మహ్మద్ గౌసి తాజ్, మహ్మద్ ఉస్మాన్, రహీం షేక్, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, హన్మంత్, వై.సంతోష్, శివరాజ్, నర్సింహులు, ఎం.సంతోష్, అశోక్ బసుదే, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## స్లిమ్ గా, చర్మం మృదువుగా.. పచ్చి అరటితో మీ అందం ఇనుమడించేనుగా



ప్రకృతి మనకు ఇచ్చిన ఆహారాలలో పచ్చి అరటికాయ కూడా ఒకటి. పచ్చి అరటికాయతో బోలెడన్ని ప్రయోజనాలు ఉంటాయి. పచ్చి అరటికాయలో ఉండే పోషకాలు మనకు బాగా మేలు చేస్తాయి. చిన్నపిల్లలు అరటి పండ్లు అంటే బాగా ఇష్టపడతారు కానీ పచ్చి అరటికాయలలో మెగ్నీషియం, కాల్షియంతో పాటు మన శరీరానికి కావాల్సిన పోషకాలు ఉంటాయి పిల్లలకు అరటికాయలను తినిపించడం వలన లేత వయస్సులోనే ఎముకలు దృఢంగా మారుతాయి.పచ్చి అరటికాయలతో బోలెడు లాభాలుపచ్చి అరటికాయలో గ్లూకోజ్ పరిమాణం తక్కువగా ఉంటుంది ఈ కారణంగా రక్తంలో చక్కెర పెరిగే ప్రమాదం వుండదు. మీరు డయాబెటికి పేషంటు అయితే పచ్చి అరటికాయను తింటే మంచిది. పండిన అరటి పండు కంటే పచ్చి అరటికాయలను తింటే మీ చర్మం పొడి బారకుండా మృదువుగా నిగనిగలాడుతుంది.

అంతే కాదు పచ్చి అరటికాయను నిత్యం మన డైట్ లో చేర్చినట్లయితే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు.ముఖ్యంగా శరీరంలో చెడు కొవ్వును కరిగించే విధంగా పచ్చి అరటికాయ దోహదపడుతుంది.. మల బద్దకంతో బాధపడేవారికి మంచి ఉపశమనం కలుగుతుందిఒంట్లో వేడి ఎక్కువగా ఉండే వారికి నోటిలో పొక్కులు రావడం, దంతాల నుండి రక్తం కారడం లాంటివి చూస్తుంటాము .ఈ సమస్యలు ఉన్నవారికి పచ్చి అరటి కాయ మేలు చేస్తుందిపచ్చి అరటికాయను కూరగానూ, పచ్చడి రూపంలోనూ ఏదో ఒకరకంగా ఆహారంలో భాగం చేసుకుంటే మంచిది.కొద్దిగా ఏజ్ మీద పడిన వాళ్ళు , మధ్య వయసు ఉన్నవారు కీళ్ల నొప్పుల సమస్యలతో అనేక బాధపడుతున్న వారు రోజు పచ్చి అరటికాయ ఆహారంలో భాగంగా తింటే ఎలాంటి మందులు వాడకపోయినా కీళ్ల నొప్పుల సమస్యలకు చెక్ పెట్టవచ్చు.. డస్ట్ అలర్జీ ఉన్నవారికి, స్మెల్ అలర్జీ ఉన్నవారికి, యూరిన్ కంట్రోల్ చేసుకోలేక ఇబ్బంది పడుతున్న వారికి కూడా పచ్చి అరటికాయ మేలు చేస్తుంది.పచ్చి అరటికాయ మన జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కడుపులో యాసిడిటీ, కడుపునొప్పి, అజీర్తి, పుల్లటి తెన్పులు వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. పచ్చి అరటికాయ బరువు తగ్గటానికి బాగా ఉపయోగపడుతుంది. మన చర్మాన్ని యవ్వనంగా ఉంచటానికి కూడా ఉపయోగపడుతుంది.

## తులారాశి వారికి ఈ ఏడాది ఆకస్మిక ధనయోగాలు

2025 సంవత్సరంలో మార్చి 30వ తేదీన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ వస్తోంది. ఈ సంవత్సరం విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం ప్రకారం ఏ రాశుల వారికి ఏ విధమైన ప్రయోజనాలు ఉన్నాయో తెలుసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు. తమ తమ రాశుల వార్షిక ఫలితాలు తెలుసుకోవాలని కోరుకునే వారికి ఎంతోమంది జ్యోతిష్య శాస్త్ర నిపుణులు ఆ వివరాలను అందిస్తున్నారు.తులారాశి వారికి ధనయోగాలువిశ్వావసు నామ సంవత్సరంలో తులారాశి వారికి ఏ విధంగా ఉండబోతుంది అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. తులారాశి జాతకులకు ఆదాయం 11 వ్యయం 5 గా ఉంటుంది. రాజపూజ్యం 2, అవమానాలు 2 గా ఉంటాయి. ఈ రాశివారికి మార్చి చివరలో శని ఆరవ స్థానంలోకి మారుతున్న కారణంగా వరుసగా అదృష్ట యోగం పట్టబోతుంది. ఈ రాశి వారికి ఈ సంవత్సరం అంతా అనేక సందర్భాలలో ధన యోగాలు కలుగుతాయి.ఆకస్మిక ధన లాభానికి కూడా తులా రాశి జాతకులకు అవకాశం ఉంది. తులా రాశి వారికి ఈ ఉగాది నుండి ఏ పని చేసినా విజయ వంతం అవుతుంది. ఆదాయం బాగా వృద్ధి జరుగుతుంది. తులారాశి జాతకుల ఇంట్లో



శుభకార్యాలు జరిగే అవకాశం ఉంది. ఉద్యోగాలు చేసే వారికి పదోన్నతులు వస్తాయి. ఇంక్రిమెంట్లకు కూడా అవకాశం ఉంది. విదేశాలలో ఉద్యోగాలు చేయాలనుకునే వారికి అవకాశాలు వస్తాయి.తులారాశి వారికి అన్నింటా అభివృద్ధినిరుద్యోగులకు నూతన ఉద్యోగ ప్రాప్తి కలుగుతుంది. ఇక తులా రాశి జాతకుల వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉన్నత స్థానాలలో ఉన్న వ్యక్తులతో సంబంధాలు ఏర్పడడం వల్ల ఏ విషయంలోనూ తులా రాశి జాతకులకు డోకా లేకుండా ఉంటుంది. ఆరోగ్యానికి ఇబ్బంది ఉండదు. విద్యార్థులకు కూడా ఇది సానుకూల సమయం. చదువుకునే వారు ఈజీగా విజయాలను సాధిస్తారు.మే 18 వ తేదీన రాహువు కుంభరాశిలోకి, మే 25వ తేదీన గురువు మిధున రాశిలోకి మారిన తర్వాత నుంచి ఇక వీరి పురోగతిని ఎవరు ఆపలేరు. దాంపత్య జీవితం సంతోషంగా ఉంటుంది. ప్రేమ వ్యవ హారాలు కూడా సానుకూలంగా ఉంటాయి. షేర్లు స్పెక్యులేషన్లు అంచనాలకు మించి లాభాలను ఇచ్చే అవకాశం ఉంది. ఇది తులా రాశి జాతకులకు అన్ని విధాలుగా మేలు చేసే సంవత్సరం.

## ఉగాది తర్వాత ఈ రాశులు మట్టి పట్టుకున్నా బంగారమే



విలాసవంతమైన జీవితానికి, అందానికి, కళలకు, ప్రేమకు, సౌభాగ్యానికి, సంతోషానికి, ఆనందానికి ప్రతీక శుక్రుడు. రాక్షసుల గురువైన శుక్రుడు ఎవరి జాతకంలో శుభస్థానంలో ఉంటే వారికి తిరుగుండదు. సంపద వెల్లువలా వస్తుంది. జీవితకాలం వారంతా సంతోషంగా జీవించవచ్చు. తెలుగు నూతన సంవత్సరం ఉగాది తర్వాత శుక్రుడు మీన రాశి నుంచి కుంభరాశిలోకి తిరోగమనం చేస్తాడు. దీనివల్ల రెండు రాశులవారికి సంపద పెరగడంతోపాటు శ్రేయస్సు, శాంతి కలిగి మంచి ఆరోగ్యంగా జీవిస్తారు. ఆ రాశుల వివరాలను తెలుసుకుందాం.కుంభ రాశిదాంపత్య జీవితంలో భార్యాభర్తల మధ్య అనురాగం వెల్లివిరుస్తుంది. మనస్పర్థలు లేకుండా అన్యోన్యంగా కలిసుంటారు. డబ్బును అనేక మార్గాల్లో సంపాదిస్తారు. వ్యాపారాలు చేసేవారికి లాభాలు రెట్టింపు స్థాయిలో వస్తాయి. వస్త్రాలను కొనుగోలు చేయడం, బంగారు ఆభరణాలను కొనుగోలు చేయడం చేస్తారు. అలాగే కొత్తగా వాహనాన్ని కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఉద్యోగస్థులకు వారి కార్యాలయంలో వేతనం పెరగడంతోపాటు పదోన్నతి ఉంది.

పై అధికారుల నుంచి ప్రశంసలు లభిస్తాయి. డబ్బును పొదుపు చేయకపోతే భవిష్యత్తులో నష్టాలు తలెత్తే ప్రమాదం ఉందని జ్యోతిష్య పండితులు హెచ్చరిస్తున్నారు.శుక్రుడి సంచారం వీరి జీవితాల్లో దీపావళి వెలుగులు తెస్తుంది. అదృష్టం బాగా కలిసిరావడంతో అనుకున్న పనులన్నీ అవుతాయి. వ్యాపారంలోనైనా, ఉద్యోగంలోనైనా మీ మీటలకు ఎంతో విలువుంటుంది. అంతా అనుకూలంగా జరుగుతుంది. శుక్రుడు వీరి జాతకంలో మంచి స్థాయిలో సంచారం చేస్తున్నాడు. సమాజంలో హోదా పెరగడంతోపాటు కీర్తి ప్రతిష్టలు కలుగుతాయి.

ఇంట్లో కూడా మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆర్థికంగా వెంటాడుతున్న సమస్యలన్నీ పరిష్కరించుకుంటారు. అత్యంత విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. కుటుంబ సభ్యులంతా కలిసి విహార యాత్రలకు వెళతారు.

## మే నెలలో ఈ రాశులవారింట కాసుల పంట

నవగ్రహాలు వేటికవే ప్రత్యేకం. 9 గ్రహాలు ఒక రాశి నుంచి మకర రాశిలోకి నిర్దిష్ట కాలంలో సంచారం చేస్తూ ఉంటాయి. వీటి ప్రభావం వల్ల అన్ని రాశుల వారి జీవితాలపైన ప్రభావం పడుతుంది. నవగ్రహాలలో రాహువుకు నీడ గ్రహంగా, చెడు చేసే గ్రహంగా పేరుంది. ఇదే సమయంలో రాహువు ఉచ్ఛ స్థితిలో ఉంటే కొన్ని రాశులవారికి చాలా ప్రయోజనాలు చేకూరుతాయి.కుంభరాశిలోకి తిరోగమన సంచారంసహజంగా రాహువు, కేతువులు తిరోగమన సంచారమే చేస్తారు. చాలా నిదానంగా కదులుతాయి. ప్రస్తుతం రాహువు మే 2025 లో నుంచి కుంభరాశి లోకి తిరోగమన సంచారం చేయబోతున్నాడు. కుంభ రాశిలో రాహువు తిరోగమన సంచారం కొన్ని రాశుల వారికి ప్రతికూల ఫలితాలను మరికొన్ని రాశుల వారికి సానుకూల ఫలితాలను ఇస్తోంది. మరి రాహువు కారణంగా సానుకూల ఫలితాలను పొందే రాశుల గురించి తెలుసుకుందాం.వృషభ రాశి వారికి రాహువు సంచారం కారణంగా ప్రయోజనం చేకూరుతుంది ఈ సమయంలో వృషభ రాశి వారు మంచి పురోగతిని సాధిస్తారు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి రుణ బాధల నుంచి విముక్తి లభిస్తుంది కుటుంబంతో సంతోషంగా గడుపుతారు



విద్యార్థులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది కొత్త ప్రాజెక్టులను సమర్ధవ ంతంగా పూర్తి చేస్తారు ఆత్మవిశ్వాసంతో వృషభ రాశి జాతకులు ఈ సంవత్సరం ముందుకు వెళతారు.కన్యారాశిజికన్యా రాశి వారికి రాహువు సంచారం కారణంగా కలిసి వస్తుంది. 2025 సంవత్సరం మే నెలలో రాహువు కుంభరాశిలో సంచరించడం వల్ల కన్యారాశి జాతకులకు అనుకున్న లక్ష్యాలను సాధించే అవకాశం ఉంటుంది. వర్తక వ్యాపారాలు చేసే వారికి సానుకూల ఫలితాలు ఉంటాయి. వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. ఆదాయంలో గణనీయమైన పురోగతి ఉంటుంది. ఉద్యోగాలు చేసే వారికి ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు వస్తాయి.రాహువు సంచారం కారణంగా ధనుస్సు రాశి జాతకులు అదృష్టవంతులుగా మారుతున్నారు. 2025 సంవత్సరంలో ధనుస్సు రాశి వారికి మే నెల నుండి కలిసి వస్తుంది. వర్తక వ్యాపారాలు చేసే వారికి లాభాలు రాగా ఉద్యోగాలు చేసేవారు ప్రమోషన్లు పొందుతారు. విద్యార్థులు చదువులో రాణించే అవకాశం ఉంది. ధనుస్సు రాశి వారి కుటుంబ జీవితం చాలా సంతోషంగా ఉంటుంది.ఈ కథనం వాస్తు, జ్యోతిష్య నిపుణుల సలహాలు, ఇంటర్నెట్ లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా రూపొందించబడినది. దీనిని ధ్రువీకరించలేదు.

# అభివృద్ధి పనులు చేసిన సర్పంచులని అరెస్టు చేయడం.. సిగ్గుచేటు

## రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**కడ్తాల్, మార్చి 27 :** అప్పు సొప్పు చేసి ఊరిని బాగు చేసిన సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా అడుగడునా ప్రతి రోజు అరెస్టులు చేసి అవమానించడం ఇదెక్కడి .... న్యాయమని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఇదేనా మీరు జబ్బలు చరచుకుంటూ చెప్పుకొనే ప్రజాపాలన అని, ప్రజల శ్రమ రక్తం పన్నుల రూపం లో కట్టించుకొని వాటిని అధికారికంగా ఓట్లు కొనుటకు మీ ఇష్టం వచ్చిన దగ్గర పథకాలు అమలు చేసి మిగతావారికి మొండి చేయి చూపడం ముమ్మాటికీ రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలని తుంగలో తొక్కడమే అని విరుచుకుపడ్డారు.గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల బిల్లులు ఆపేయడం ఫెడరల్ స్ఫూర్తికే విరుద్ధమని, రాష్ట్రానికీ నిధులకొరకు వారానికోసారి ఢిల్లీ వెళ్తున్న మీరు ..అదే స్ఫూర్తితో సర్పంచుల పెండింగ్ బిల్లుల గురించి గత పదహారు నెలలుగా చెప్పులరిగేలా తిరుగుతున్న తెలంగాణ మొత్తం 12769 సర్పంచుల బిల్లుల్ని ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు.మీకొక నీతి సర్పంచులకో నీతియా అని దుయ్యబట్టారు.కొడంగల్ కి వేల కోట్లు కేటాయించారు, కానీ రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న 12769 సర్పంచులకు ఎందుకు అన్యాయం చేస్తున్నారని అడిగారు. గత పదహారు నెలలుగా లక్షన్నర కోట్ల అప్పుచేసినారు కానీ రాష్ట్ర సర్పంచుల బిల్లులు ఆపేయడం మాత్రం ఎంతవరకు సమంజసమని అడిగారు. ప్రైవేట్ కాంట్రాక్టర్ ల బిల్లులు నలభై వేల కోట్లు చెల్లించిన మీరు సర్పంచుల 1300 కోట్ల పెండింగ్ బిల్లులు ఆపడం మాత్రం సిగ్గుచేటని అన్నారు. వెంటనే మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# టాప్‌లో ఆ నాలుగు- ఏపీ ర్యాంక్ ఎంత?

దేశంలో వివిధ రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయి? ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి మూడు త్రైమాసికాల్లో అవి ఎంత మేర పురోమించాయి? వాటి సొంత ఆదాయ వనరుల పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై తాజాగా కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ అనే సంస్థ ర్యాంకులను ప్రకటించింది.దేశంలో కొన్ని రాష్ట్రాలు మాత్రమే బలమైన ఆదాయ వనరులను కలిగి ఉన్నాయని, వాటి సొంత ఆదాయం (State Own Revenues-SOR) మొత్తం రాబడిలో 60 నుంచి 80 శాతం వరకు ఉంటోందని కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ నివేదిక తెలిపింది. ఆయా రాష్ట్రాలు తక్కువ రెవెన్యూ లోటును కలిగి ఉన్నాయని వివరించింది. అంటే- అభివృద్ధి కార్యక్రమాలపై అధిక మొత్తంలో ఖర్చు పెట్టగల సామర్థ్యం వాటికి ఉన్నట్టే.జీడీపీలో.. ఆయా రాష్ట్రాలు చేసిన అప్పుల స్థాయి కూడా రెవెన్యూ లోటు తక్కువగా ఉందని కేర్‌ఎడ్జ్ వివరించింది. స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో వాటి అప్పుల నిష్పత్తి 16 నుంచి 27 శాతం మధ్య ఉందని తన నివేదికలో పొందుపరిచింది. వడ్డీ చెల్లింపులు/మొత్తం రాబడి సగటున దాదాపు 9 శాతంగా ఉన్నట్లు పేర్కొంది.అగ్రస్థానంలో.. రెవెన్యూ లోటు తక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా అగ్రస్థానంలో నిలిచాయి. ఈ మూడింటి సొంత ఆదాయం 60 నుంచి 80 శాతం వరకు ఉంది. రెవెన్యూతో పోల్చుకుంటే అప్పుల స్థాయి 24 శాతంగా నమోదైంది. రెవెన్యూతో పోల్చుకుంటే..సొంత ఆదాయం 73 నుంచి 84 శాతం వరకు ఉన్నప్పటికీ- రెవెన్యూతో పోల్చుకుంటే అప్పుల స్థాయి 39 శాతంగా ఉన్న రాష్ట్రాల కేటగిరీలో హర్యానా, మధ్యప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ ఉన్నాయి. సొంత ఆదాయం 47 నుంచి 62 శాతం వరకు ఉన్నప్పటికీ- రెవెన్యూతో పోల్చుకుంటే అప్పుల స్థాయి 37 శాతంగా ఉన్న రాష్ట్రాల కేటగిరీలో ఏపీ, బిహార్, కేరళ, పంజాబ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌ను చేర్చింది.మూలధన వ్యయం.. పన్నుల రాబడి పెరుగుతున్నప్పటికీ, రాష్ట్రాలు తమ మూలధన వ్యయ లక్ష్యాలను అందుకోవడానికి 2024-2025 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికి అంటే ఈ ఏడాది జనవరి- ఏప్రిల్ మధ్య కాలంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ఖర్చును వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని కూడా కేర్ ఎడ్జ్ నివేదిక అభిప్రాయపడింది. మూలధన వ్యయ బడ్జెట్‌లో.. ఈ నివేదిక ప్రకారం చూసుకుంటే- పెద్ద రాష్ట్రాలు మొత్తం 7.5 లక్షల కోట్ల రూపాయల మూలధన వ్యయ బడ్జెట్‌లో ఇప్పటివరకు 48 శాతం మాత్రమే ఉపయోగించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో అంటే ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు టాప్ 15 రాష్ట్రాల మూలధన వ్యయం 3.57 లక్షల కోట్ల రూపాయలు. ఇది- అంతకుముందు నాటి ఆర్థిక సంవత్సరం కంటే నాలుగు శాతం తక్కువ.రాష్ట్రాలకు పన్నుల వాటా.. ఏప్రిల్ 2024 నుండి జనవరి 2025 వరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పన్నుల వాటాగా 10.74 లక్షల కోట్ల రూపాయలను విడుదల చేసిందని కేర్ ఎడ్జ్ రేటింగ్స్ నివేదిక తెలిపింది. ఇది గత ఏడాది కంటే 31 శాతం ఎక్కువ. రాష్ట్రాలు అభివృద్ధి ప్రాజెక్టులపై ఎక్కువ ఖర్చు చేయడానికి వీలుగా ఈ మొత్తాన్ని కేంద్రం విడుదల చేసినట్లు పేర్కొంది. 12 శాతం వరకు.. మొత్తం పన్నుల వాటా విడుదల.. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే ఇప్పుడు 12 శాతం వరకు పెరుగుతుందని కేర్ ఎడ్జ్ అంచనా వేసింది. రాష్ట్ర ఆదాయ వనరుల వృద్ధి మందగించడం వల్ల కేంద్ర బడ్జెట్‌లో అంచనా వేసిన 19 శాతం పెరుగుదల కంటే ఇది తక్కువగా ఉంటుందని అభిప్రాయపడింది.

# భారతీయులకు షాక్.. భారీగా వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసిన అమెరికా

భారత్ (India)లోని అమెరికా దౌత్య కార్యాలయం (US Embassy) భారతీయులకు షాకిచ్చింది. తాజాగా భారీ సంఖ్యలో వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసింది. అపాయింట్‌మెంట్ వ్యవస్థలో భారీ లోపాన్ని గుర్తించినట్లు దౌత్య కార్యాలయం వెల్లడించింది. ఈ కారణంగా ఏకంగా 2 వేల యూఎస్ వీసీ దరఖాస్తులను రద్దు చేసినట్లు ప్రకటించింది. మోసపూరిత కార్యకలాపాలతో సంబంధం ఉండటంతో వీటిని రద్దు చేసినట్లు తెలిపింది. ఈ అపాయింట్‌మెంట్లు అన్నీ 'బాట్స్' (Bots) ద్వారా వచ్చినట్లు గుర్తించినట్లు పేర్కొంది.బాట్స్ చేసిన 2 వేల వీసా అపాయింట్‌మెంట్లను భారత్‌లోని కాన్సులర్ టీం రద్దు చేస్తోంది. మా షెడ్యూలింగ్ విధానాలను ప్రభావితం చేసే ఏజెంట్లు, ఫిక్సర్‌లను ఏమాత్రం సహించేది లేదు. ఈ అపాయింట్‌మెంట్లను రద్దు చేయడంతో పాటు.. ఆయా సంబంధిత ఖాతాలకు షెడ్యూలింగ్ అధికారాలను కూడా సస్పెండ్ చేస్తున్నాం' అని దౌత్య కార్యాలయం తన ఎక్స్ పోస్టులో పేర్కొంది.అమెరికాకు వ్యాపార, పర్యాటక, బీ1, బీ2, విద్యార్థి వీసాలకు అపాయింట్‌మెంట్ల కోసం సుదీర్ఘ సమయం వేచి ఉండాల్సిన వస్తుందన్న విషయం తెలిసిందే. వ్యక్తిగతంగా వీసా అప్లై చేసుకుంటే ఏండ్ల తరబడి వేచి చూడాల్సి ఉంటుంది. అయితే ఏజెంట్లను డబ్బు చెల్లిస్తే కేవలం నెల రోజుల్లోనే అపాయింట్‌మెంట్లు దొరుకుతాయి. ఇది చాలా కాలంగా జరుగుతున్నదే. ఏజెంట్లు కొన్నిరకాల ప్రత్యేకమైన బాట్స్‌ను ఉపయోగించి అపాయింట్‌మెంట్ స్లాట్లను బ్లాక్ చేస్తుంటారు. దీంతో వ్యక్తిగతంగా వీసాలకు అపాయింట్‌మెంట్లు చేసుకున్న వారు కూడా సుదీర్ఘ కాలం వేచి ఉండలేక ఏజెంట్లకు డబ్బులు చెల్లించి ఈ తరహాలో అపాయింట్‌మెంట్లు పొందుతుంటారు. దీని కోసం ఒక్కో వీసా దరఖాస్తుకి రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకూ ఏజెంట్లు వసూలు చేస్తుంటారు.కాగా, 2023-24 (అక్టోబర్ 2023 - సెప్టెంబర్ 2024) ఆర్థిక సంవత్సరంలో US F-1 విద్యార్థి వీసాల కోసం 6.79 లక్షల దరఖాస్తులు




రాగా.. వాటిలో 2.79 లక్షలు (41 శాతం) తిరస్కరించబడ్డాయి. గతేడాది 6.99 లక్షల దరఖాస్తులు రాగా 36 శాతం తిరస్కరణకు గురయ్యాయి. ఇక 2014లో వీసాల తిరస్కరణ రేటు 15 శాతంగా ఉండేది. ఇప్పుడు అది దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఈ కారణంగా యూఎస్ యూనివర్సిటీల్లో చదువాలనుకునే విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపింది

# ఫేస్ మాస్క్‌గా పసుపును వాడుతున్నారా.. అయితే ఒక్కసారి ఇవి తెలుసుకోండి!

పసుపు... ఇది కేవలం వంటగదిలో సుగంధ ద్రవ్యం మాత్రమే కాదు, ఇది సహజ వైద్యంలో ఒక అద్భుతమైన నిధి. తరతరాలుగా భారతీయ సంస్కృతిలో, పసుపును దాని వైద్య , సౌందర్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా ముఖానికి పసుపు రాయడం అనేది ఒక సాంప్రదాయ పద్ధతి, దీని వెనుక అనేక ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. పసుపులో కర్కుమిన్ అనే ఒక శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది. ఇది పసుపు రంగుకు కారణం , ఆరోగ్య ప్రయోజనాలకు మూలం. కర్కుమిన్ ఒక అద్భుతమైన యాంటీఆక్సిడెంట్ , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంది. ఈ లక్షణాలే చర్మానికి , శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి.మొటిమలు, మచ్చలకు స్వస్తి: పసుపులోని యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలు, వాటి తాలూకు మచ్చలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఇది చర్మ రంధ్రాలను శుభ్రం చేసి, బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది, తద్వారా మొటిమలు రాకుండా చేస్తుంది. ఇప్పటికే ఉన్న మొటిమల వాపును తగ్గించి, వాటిని త్వరగా మానిపోయేలా చేస్తుంది. చర్మం కాంతివంతంగా, యవ్వనంగా: పసుపు ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తుంది. ఫ్రీ రాడికల్స్ చర్మ కణాలను దెబ్బతీసి, వృద్ధాప్య ఛాయలను త్వరగా వచ్చేలా చేస్తాయి. పసుపు ఈ ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, చర్మాన్ని యవ్వనంగా, కాంతివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. చర్మంపై ముడతలు, గీతలు, వయసు మచ్చలు వంటి వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో పసుపు సమర్థవంతంగా పనిచేస్తుంది.
చర్మం రంగును మెరుగుపరుస్తుంది: పసుపు చర్మం రంగును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.
ఇది మెలనిన్ ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది చర్మానికి రంగును ఇచ్చే వర్ణద్రవ్యం. అధిక మెలనిన్ ఉత్పత్తి వల్ల చర్మంపై నల్ల మచ్చలు, పిగ్మెంటేషన్ ఏర్పడతాయి. పసుపు మెలనిన్ ఉత్పత్తిని సమతుల్యం చేసి, చర్మాన్ని సమాన రంగులో, ప్రకాశవంతంగా ఉంచడంలో



సహాయపడుతుంది.బరువును తగ్గించడమే కాదు మెరిసే చర్మాన్ని అందించే అద్భుత పానీయం! గాయాలు, మచ్చలు త్వరగా నయం: పసుపులోని యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు గాయాలు, చిన్న కోతలు, కాలిన గాయాలు త్వరగా నయం కావడానికి సహాయపడతాయి. ఇది చర్మ కణాల పునరుత్పత్తిని ప్రోత్సహిస్తుంది, తద్వారా గాయాలు త్వరగా మానిపోతాయి, మచ్చలు ఏర్పడకుండా చేస్తుంది. చర్మ వ్యాధులకు ఉపశమనం: పసుపు చర్మ సంబంధిత సమస్యలైన తామర (ఎగ్జిమా), సోరియాసిస్ వంటి వాటి లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఈ వ్యాధుల వల్ల కలిగే దురద, ఎరుపు, వాపు వంటి లక్షణాల నుండి ఉపశమనం కలిగిస్తాయి. సూర్యరశ్మి నుంచి రక్షణ: సూర్యరశ్మిలోని హానికరమైన కిరణాలు చర్మానికి తీవ్ర నష్టం కలిగిస్తాయి. పసుపులో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఈ కిరణాల వల్ల కలిగే నష్టం నుండి చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి. ఇది సన్‌బర్న్, చర్మం నల్లబడటం మరియు చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మం తేమగా ఉండటానికి: పసుపు చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది చర్మ కణాల మధ్య తేమను నిలుపుకోవడానికి సహాయపడుతుంది, తద్వారా చర్మం పొడిబారకుండా, మృదువుగా, సాగే గుణంతో ఉంటుంది. కీళ్ల నొప్పులకు చెక్ .. ఈ సూపర్ ఫుడ్స్ ట్రై చేయండి! పసుపును ఎలా ఉపయోగించాలి? పసుపును వివిధ రకాల ఫేస్ మాస్క్‌లలో ఉపయోగించవచ్చు. శనగపిండి, పెరుగు, తేనె, పాలు వంటి వాటితో కలిపి ఫేస్ మాస్క్‌గా వేసుకోవచ్చు. మొటిమలు, గాయాలు వంటి వాటిపై పసుపు పేస్ట్‌ను నేరుగా రాయవచ్చు. పసుపు పొడిని నీటితో లేదా రోజ్ వాటర్‌తో కలిపి పేస్ట్‌లా తయారు చేసి ప్రభావిత ప్రాంతంపై రాయాలి. పసుపు నూనెను చర్మంపై మసాజ్ చేయడానికి ఉపయోగించవచ్చు. ఇది చర్మం రంగును మెరుగుపరచడానికి,చర్మాన్ని మృదువుగా చేయడానికి సహాయపడుతుంది. పసుపు సాధారణంగా చర్మానికి సురక్షితమైనది, కానీ కొందరికి అలెర్జీ ప్రతిచర్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, మొదటిసారి ఉపయోగించే ముందు చిన్న ప్రాంతంలో ప్యాచ్ టెస్ట్ చేయడం మంచిది. పసుపు చర్మానికి పసుపు రంగును అద్దగలదు. కాబట్టి, ముఖ్యమైన కార్యక్రమాలకు ముందు పసుపును ఉపయోగించడం మానుకోండి. రంగును తగ్గించడానికి, మీరు పాలతో లేదా శనగపిండితో ముఖాన్ని శుభ్రం చేసుకోవచ్చు. అయితే, ఏదైనా చర్మ సమస్య తీవ్రంగా ఉంటే, వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# గ్రామాభివృద్ధి పనులలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి




**కడ్తాల్, మార్చి 27 :**కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధి 1,2,3 వార్డులలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను స్థానిక నేతలతో కలిసి రాష్ట్ర సర్పంచుల సంఘము అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి గురువారం పరిశీలించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్,ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా విడుదలైన పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములమవ్వాలని కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్డు నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా గ్రామంలో నీటి ఎద్దటి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని సిబ్బంది భద్రతా ప్రామాణికాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గురిగల్ల జంగమ్మ రామచంద్రయ్య,గుర్రాల జంగయ్య,ఎర్రోళ్ల జంగయ్య,ఎర్రోళ్ల శ్రీకాంత్, ఎర్రోళ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళ మృత దేహం లభ్యం



**సైబరాబాద్ :**గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... సుమారు 45 నుండి 50 వయస్సు గల స్త్రీ గత కొన్ని రోజులుగా ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ దగ్గరలో తిరుగుతూ ఉండేది. అయితే ఈ నెల 26న సాయంత్రం 07:00 గంటల సమయంలో ఒక్క మగ వ్యక్తి ఆమెను భరత్ నగర్ బ్రిడ్జి క్రింద గల కెజీఎన్ చికెన్ సెంటర్ పక్కన శారీరకంగా కలిసి ఆమెను కొట్టగా ఆమె అక్కడే మరణించింది. ఇట్టి విషయంలో సనత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి అట్టి స్త్రీ మృత దేహం గాంధీ ఆసుపత్రికి మార్చురీకి తరలించారు. స్త్రీ యొక్క ఆచూకీ కోసం ప్రయత్నించగా ఎటువంటి ఆచూకీ లభించలేదు. కావున అట్టి స్త్రీ యొక్క ఆచూకీ తెలిసిన వారు సనత్ నగర్ పోలీస్ వారికి తెలియ పరుచగలరు. ఎస్హెచ్ఓ -9490617132,సనత్ నగర్ - 8331013246 లకు సంప్రదించాలని కోరారు.

# నిద్రలో గురక పెడుతున్నారా..? ఈ చిట్కాలతో చెక్ పెట్టేయండి..!



గురక చాలా సాధారణమైన సమస్య. ఇది బాధితున్నే కాకుండా ఇతరుల్ని కూడా ఇబ్బంది పెట్టే సమస్య. నిద్రలో గాలి పీల్చుకొంటున్నప్పుడు కొండనాలుకతో పాటు అంగిటిలోని మెత్తని భాగం కూడా అధిక ప్రకంపనలకు లోనైనప్పుడు గురక వస్తుంది. కొందరిలో ఇవి గాలి మార్గాలను పూర్తిగా లేదా అసంపూర్తిగా మూసివేసి నిద్రలేమికి కారణం అవుతుంది. గురక ను చాలామంది పట్టించుకోరు. చూసేందుకు సాధారణంగా కనిపించే సమస్యే అయినా.. పక్కనున్న వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుంది. దాంతో వారంతా నిద్రపోయేందుకు ఇబ్బందిపడుతుంటారు. కానీ, వాస్తవానికి గురక అనేది తీవ్రమైన వైద్య సమస్య.ఇది అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియాకు సంకేతమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. చాలా సందర్భాల్లో ఈ సమస్య అకాల మరణాలకు దారి తీస్తుంది. అమెరికన్ అకాడమీ ఆఫ్ స్లీప్ మెడిసిన్ ప్రకారం.. అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా హైబీపీ, గుండెజబ్బులు, స్ట్రోక్, టైప్-2 దయాబెటిస్, డిప్రెషన్‌తో పాటు ముందస్తు మరణాలకు దారి తీస్తుంది. WebMD ప్రకారం.. ఎవరైనా పగటిపూట అధికంగా నిద్రపోయినా.. తరుచుగా లేదంటే.. భారీగా గురకపెడుతున్నట్లుగా గుర్తిస్తే.. వైద్య సహాయం అవసరం. ఎందుకంటే ఈ దశ గురక మిమ్మల్ని ప్రాణాంతక వ్యాధుల ప్రమాదంలో పడేస్తుంది. గురకను నివారించేందుకు పలు చిట్కాలున్నాయి. వీటితో సమస్యను నివారించుకోవచ్చు. వెనుకకు తిరిగి పడుకోవడం వల్ల నాలుక, గొంతులోని ఇతర కణజాలాల ద్వారా వాయుమార్గం అడ్డుకుంటుంది.కాబట్టి, పక్కకి తిరిగి పడుకోవడానికి ప్రయత్నించండి. ఇది శ్వాస ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఫలితంగా గురక తగ్గుతుంది. రాత్రి పడుకునే ముందు భారీ భోజనం తినడం.. మద్యం సేవించడం వల్ల గొంతు కండరాలు సడలించబడతాయి. ఇది కూడా గురకకు కారణమవుతుంది. కాబట్టి నిద్రపోవడానికి కనీసం 3 గంటల ముందు భోజనం పూర్తి చేసుకోవడం మంచిది. ఇక మద్యానికి దూరంగా ఉండడం ఇంకా బెటర్. ఇక ధూమపానం గొంతు, శ్వాసనాళంలో వాపునకు కారణమవుతుంది. దాంతో గురకకు కారణమవుతుంది. అలాంటి పరిస్థితిలో.. ధూమపానం మానేయడం వల్ల గురక సమస్య తగ్గడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అధిక బరువు ఉన్నవారు కూడా గురక పెట్టే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితిలో బరువు తగ్గడం వల్ల వాయుమార్గాలపై కొవ్వు ఒత్తిడి తగ్గుతుంది. శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది.

# మూడు రోజులు స్మార్ట్ ఫోన్‌కు దూరంగా ఉంటే ఏం జరుగుతుందో తెలుసా..?

స్మార్ట్‌ఫోన్‌లు ఆధునిక జీవితంలో ఒక ముఖ్యమైన భాగమయ్యాయి. వాటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి, అయితే కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి.స్మార్ట్‌ఫోన్‌లు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కనెక్ట్ చేయడానికి సహాయపడతాయి.ఫోన్ కాల్స్, టెక్స్ట్ మెసేజ్‌లు, ఈమెయిల్‌లు, సోషల్ మీడియా ద్వారా సులభంగా ఇతరులతో సంభాషించవచ్చు. అయితే స్మార్ట్‌ఫోన్‌లకు ఎక్కువ సమయం కేటాయించడం వల్ల వ్యసనంగా మారవచ్చు. వరుసగా మూడు రోజుల పాటు దూరంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. మానసిక ప్రశాంతత నిరంతర నోటిఫికేషన్‌లు, సోషల్ మీడియా అప్‌డేట్‌ల నుండి విముక్తి లభిస్తుంది.ఒత్తిడి, ఆందోళన స్థాయిలు తగ్గుతాయి.మనస్సు ప్రశాంతంగా, ఏకాగ్రత పెరుగుతుంది.మెరుగైన నిద్ర స్క్రీన్ నుండి వెలువడే నీలి కాంతి నిద్ర నాణ్యతను తగ్గిస్తుంది. ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల నిద్ర హార్మోన్ల ఉత్పత్తి మెరుగుపడుతుంది.గాఢమైన, ప్రశాంతమైన నిద్ర లభిస్తుంది. కంటి ఆరోగ్యం దీర్ఘకాలం స్క్రీన్ చూడటం వల్ల కళ్ళు పొడిబారడం, దృష్టి మందగించడం వంటి సమస్యలు వస్తాయి.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల కళ్ళకు విశ్రాంతి లభిస్తుంది. కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. శారీరక ఆరోగ్యం తక్కువ కదలిక, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల ఊబకాయం, గుండె సంబంధిత సమస్యలు వస్తాయి.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల శారీరక శ్రమ పెరుగుతుంది.శరీరం చురుకుగా ఉంటుంది.సామాజిక సంబంధాలు ఫోన్ లేకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఎక్కువ సమయం గడపవచ్చు .వ్యక్తిగత సంబంధాలు బలపడతాయి.సంతోషంగా ఉంటారు. ఉత్పాదకత పెరుగుదల ఏకాగ్రత మెరుగుపడటం వలన పనిలో ఉత్పాదకత పెరుగుతుంది.సృజనాత్మకత పెరుగుతుంది.మానసిక ఆరోగ్యంమానసిక స్థితి మెరుగుపడుతుంది.నిరాశ, కుంగుబాటు వంటివి తగ్గుతాయి.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !



వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోపేట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేస్డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ



లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి.ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్బంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్థరహితమైన విషయం.

# నాలుగు చక్రాల బుల్డోజర్ న్యాయం



దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు బుల్డోజర్ న్యాయం నాలుగు చక్రాలపై విచ్చలవిడిగా నడుస్తోంది. దీనికి బ్రేకులు లేవు. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలు అందేలోగా ఈ బుల్డోజర్ అంతా నేలమట్టం చేసి ఎంచక్కా వెళ్లిపోతుంది. దీని చక్రాల కింద శిథిలమైన నివాసాల పునాదులు ఎందరినో నిరాశ్రయులను చేస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఇలాంటి దారుణ సంఘటనలు జరగడం విశేషం. మహారాష్ట్రలో గత వారం రోజుల్లో కొన్ని వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణలు నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడానికి దారితీశాయి. కోర్టునుంచి స్టే వచ్చేలోగా కొన్ని గంటల్లోనే ఇళ్లు నేలమట్టం కావడం చర్చనీయాంశం అవుతోంది. కమలనాథుల ఏలుబడిలో కోర్టు ఉత్తర్వులకు కూడా విలువ లేకుండా పోయిందా? అన్న ప్రశ్న తలెత్తక మానదు. మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో 18వ శతాబ్దానికి చెందిన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఒక వర్గనుంచి డిమాండ్లు ఎక్కువ కావడం, దానిని మరోవర్గం వ్యతిరేకించడం, ఈలోగా మతపరమైన వస్తువులు దహనం చేసినట్టు కొంతమంది సామాజిక మాధ్యమాల ద్వారా వదంతులు వ్యాప్తి చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మైనారిటీ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు ఫరీమ్ ఖాన్, మరో నిందితుడు యూసఫ్ షేక్ ఈ వదంతులు వ్యాప్తి చేశారని పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు వారి నిర్మాణాలను కూల్చివేయడానికి సిద్ధమయ్యారు. దీంతో వీరు ముంబై హైకోర్టును ఆశ్రయించగా కోర్టునుంచి స్టే ఉత్తర్వులు వచ్చేలోపుగానే ఫరీమ్ ఖాన్ ఇళ్ల నిర్మాణాలన్నీ బుల్డోజర్‌తో కూల్చివేశారు. మరో నిందితుడు యూసఫ్ షేక్ ఇళ్లనిర్మాణం మాత్రం కోర్టు ఆదేశాలతో కూల్చకుండా అధికారులు ఆపేశారు. దీనిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇళ్ల యజమానులను విచారించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడాన్ని తప్పుపట్టింది. కూల్చివేతలు చట్టవిరుద్ధంగా జరిగినట్టు నిరూపణ అయితే జరిగిన నష్టపరిహారం అధికారులు చెల్లించవలసి వస్తుందని హెచ్చరించింది. ఇదే విధంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేను ద్రోహి అని ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా వ్యాఖ్యానించడంతో ఆయన ప్రదర్శన ఇచ్చిన హాబిటాబ్ క్లబ్ నిర్మాణాన్ని బృహన్ ముంబై కార్పొరేషన్ కూల్చివేసింది.దీన్ని బట్టి పాలకవర్గాలను తీవ్రంగా వ్యతిరేకించే వారి ఇళ్లు బుల్డోజర్లతో నేలమట్టం కాకతప్పదు అన్న ఒక హెచ్చరిక ప్రజలకు అందుతోంది.ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వం లోని ప్రభుత్వం మొదలు పెట్టిన ఈ బుల్డోజర్ న్యాయం ఉత్తరప్రదేశ్‌ను దాటి మధ్యప్రదేశ్‌లోకి తరువాత మహారాష్ట్ర వంటి కమలనాథుల పాలిత రాష్ట్రాల్లోకి కార్చిచ్చులా వ్యాపిస్తోంది. అక్రమ నిర్మాణాలు కావచ్చు లేదా నిందితులు నేరస్థులు కావచ్చు.. అన్నిటికీ బుల్డోజర్ తీర్పు చెప్పడం మన ప్రజాస్వామ్య దేశం లో ఎంతవరకు న్యాయం? 2022లో సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా ఢిల్లీ జహంగీర్‌పురిలో ఉత్తర ఢిల్లీ నగరపాలక సంస్థ బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం సంచలనం కలిగించింది. ముస్లింలపై విద్వేషకాండే ఈ కూల్చివేతలకు కారణం. లౌజిహాద్, హిజాబ్ వ్యతిరేకత వంటి కుట్రలు, కుయుక్తుల తర్వాత అల్లర్లలో పాల్గొన్నారన్న సాకు చూపించి ముస్లింల నివాసాలను నేలమట్టం చేసేశారు.మధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటి సంఘటనలు దారుణంగా జరిగాయి. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దాని వెనుక ఉన్న కారణాలేమిటో, ఎవరి ప్రమేయం ఉందో లోతుగా దర్యాప్తు చేసి నిజాల నిగ్గుతేల్చడం, ఆ తరువాత న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను




శిరసావహించడం పాలకవర్గాల ప్రథమ కర్తవ్యం. కానీ ఎలాంటి విచారణ లేకుండా కేవలం మతోన్మాదంతో ఆటవిక న్యాయం అనుసరించడం నాగరికుల లక్షణం కాదు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలనీ, విద్వేషాలను రగిలించకూడదనీ, లౌకికవాదం ముఖ్యమని రాజ్యాంగం చెబుతోంది. కానీ కొంతమంది పాలకులకు ఇది తలకెక్కడం లేదు. తమను ఎవరు విమర్శించినా, పాలనలోని లోపాలను ఎత్తిచూపినా తట్టు కోలేకపోతున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు తన లోపాలను ఎత్తిచూపే ఆర్‌కె లక్ష్మణ్ కార్టూన్ ఏదైనా ఒకరోజు రాకపోతే ఫోన్ చేసి అడిగేవారట. ఆ కార్టూన్ ద్వారా తమ పాలనలోని లోపాలను సరిదిద్దుకునే వారట. లోపాలను అంగీకరించడం, హాస్యాన్ని, ఆనందంగా ఆస్వాదించడం, వ్యంగ్య వ్యాఖ్యల్లోని భావాలను అర్థం చేసుకోవడం తదితర ఉదాత్త లక్షణాల నాయకులు ఇప్పుడు కనిపిస్తారా? స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా హాస్య ప్రదర్శనలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను గద్దార్ (ద్రోహి) అని వ్యాఖ్యానించడం ఇప్పుడు పెద్ద రాద్ధాంతంగా తయారైంది.



# పాత పథకాలకు పాతరేనా?

దశాబ్దాలుగా గూడు కట్టుకుపోయిన మూసభావన, వివక్షను తరిమివేస్తూ విలక్షణ ఆలోచనలతో మానవీయ కోణంలో ప్రవేశపెట్టిన కెసిఆర్ సంక్షేమ పథకాలు రద్దు దిశగా రేవంత్ సర్కారు ఆలోచన చేస్తున్నది. కెసిఆర్ పథకాలను రద్దు చేస్తం అని నేరుగా చెప్పే దమ్ము ధైర్యం లేక ఆ పథకాల ఊసెత్తే సాహసం చేయడం లేదు. అంతేకాదు కాంగ్రెస్ రెండోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ లోనూ కెసిఆర్ పథకాలకూ దమ్మిడి సొమ్ము కేటాయించకపోవడం వివక్ష, పక్షపాత ధోరణిని స్పష్టం చేస్తున్నది. 2025-26 వార్షిక బడ్జెట్‌లో రైతుబంధు పేరు మార్చి రైతుభరోసాకు అరకోరగా కేటాయించారే తప్ప కెసిఆర్ అమ్ముల పొదిలోని అస్త్రాలైన పథకాలను పేరెత్తే ధైర్యం చేయడం లేదు. అధికారంలోకి వచ్చిన తొలినాటి నుండే కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ఆచరణలో అమలు చేస్తూ ప్రతీకారం, కక్షపూరిత వైఖరిని ప్రదర్శిస్తున్నట్టు తేటతెల్లమవుతున్నది. కెసిఆర్ ఏ పథకం ప్రవేశపెట్టినా దాని వెనుక ఓ నేపథ్యం, ఓ కారకం ఉంటుంది అంటే ప్రజల కష్టాల్లోంచి పుట్టిన పథకాలను పదేండ్ల పాటు తెలంగాణ ప్రజలకు అందించారు. నిత్యం మనుషుల్ని చదివి పుస్తకాలతో మాట్లాడిన ప్రతీ సందర్భంలో ఒక్కో పథకానికి పునాది వేశారు. కెసిఆర్ సర్కారు అమలు చేస్తున్న ప్రతి పథకానికీ ఓ బలమైన నేపథ్యం ఉంది.కెసిఆర్ జీవితానుభవాలతో అది ముడిపడి ఉంది. ఆయన అంతర్మథనంలోంచి పుట్టుకొచ్చి ఉంటుంది. ఏదో తండాలో పల్లెనిద్రకు వెళ్లినప్పుడు అనుకోని సంఘటనలో ఓ గిరిజనుడి ఇల్లు అగ్నిప్రమాదానికి బూడిదై కష్టార్జిత సొమ్మూ కాలిపోతే ఆ ఇల్లాలి ఏడుపులు కెసిఆర్‌ను ఉద్వేగానికి గురిచేశాయి. అప్పుడే, మనసులో 'కల్యాణ లక్ష్మి' కి బీజంపడింది. కాని తాము అధికారంలోకి వస్తే కెసిఆర్ కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామన్న రేవంత్ సర్కారు ఈసారి బడ్జెట్‌లో సున్నా కేటాయింపులు చేయడం విడ్డూరం. కెసిఆర్ దుబ్బాకలో చదువుకునే రోజుల్లో బీడీ కార్మికుల బతుకులు, వెతలను చూసి అధికారంలోకి వచ్చినంక పెన్షన్ స్కీమ్‌కు పునాది వేశారు. ఒంటరి మహిళలు, వృద్ధులు, నేత, గీత, బీడి కార్మికులతో పాటు దివ్యాంగులు పెన్షన్లు అన్నీ కలుపుకుని ఇవాళ పాత వాళ్లే 46 లక్షల మంది ఉన్నారు.

# ఉప్పల్ లో '300' లోడింగ్



హైదరాబాద్: ఐపీఎల్ 2025 సీజన్‌ను ఘనంగా ఆరంభిం చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇప్పుడు సొంతగడ్డపై మరో పోరుకు సిద్ధమైంది. నగరంలోని ఉప్పల్ స్టేడియం వేదికగా నేడు జరగనున్న తమ రెండో మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆతిథ్య సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. గత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ బ్యాటర్లు తమదైన స్టయిల్లో పరుగుల ప్రళయం సృష్టించిన విషయం తెలిసిందే.ఆదివారం రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి ఏకంగా 286 పరుగులు చేసింది. ఓ దశలో 300 పరుగుల మార్క్ అందుకు నేటట్లు కనిపించినా ఆఖరి ఓవర్లో వరుసగా వికె ట్లు పడిపోవడం తో 286 పరుగులతో సరిపెట్టుకుంది. కానీ, ఇప్పుడు ఆ టార్గెట్-300 స్కోరును సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగేందుకు సన్‌రైజర్స్ సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీయే ఫేవరెట్‌గా బరిలోకి దిగు తోంది. ఇరుజట్ల బలబలాలను చూసు కున్న ప్రస్తుతం సూపర్ జెయింట్స్ కంటే సన్‌రైజర్స్ జట్టే చాలా పటిష్టంగా కనిపి స్తోంది.ఐపీఎల్-2024 సీజన్‌లో ఇరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ చరిత్రలో నిలిచిపోయింది. ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత ఓవర్లో 164 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేద నకు దిగిన సన్‌రైజర్స్ 165 పరుగుల లక్ష్యాన్ని కేవలం 9.4 ఓవర్లలోనే ఊదేసి చరిత్ర సృష్టించింది. ఆరు ఓవర్ల పవర్‌ప్లేలో ఏకంగా 107 పరుగులు చేసి కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (30 బంతుల్లో 89 నాటౌట్), అభి షేక్ శర్మ (28 బంతుల్లో 75) పెను విధ్వంసం సృష్టించారు. ఇప్పుడు కూడా సన్‌రైజర్స్ బ్యాటర్లు అదే జోరు కొనసాగిం చేందుకు రెడీ అయ్యారు. ట్రావిస్ హెడ్, అభిషేక్‌లకు ఈసారి మరో విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్ తోడ య్యాడు. తొలి మ్యాచ్‌లోనే ఇషాన్ సూపర్ అజేయ శతకంతో రాజస్తాన్ బౌలర్లను ఉతికారేశాడు. ఈ ముగ్గురితో పాటు ఇంకో ప్రమాదకరమైన బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డిలు కూడా ఎస్ఆర్‌హెచ్‌లో ఉండటంతో ఈ జట్టు ప్రపంచలోనే అత్యంత ప్రమాదకరమైన జట్టుగా మారింది. 250 పైగా పరుగులు చేయడం ఇంత ఈజియా అన్నట్లు సన్‌రైజర్స్ ఆడుతుండటం అందరిని ఆశ్చర్యపరుస్తోంది.ఇక అసలే వీక్‌గా కనపడతున్న లక్నో బౌలర్లపై తమ ప్రతాపం చూపెట్టేందుకు ఆరెంజ్ ఆర్మీ రెడీ అయింది. అబ్ కే బార్ 300 పార్ అంటూ సన్‌రైజర్స్ అభిమానులు కూడా హైదరాబాద్ జట్టుకు చీర్ చేస్తున్నారు. కెప్టెన్ పాట్ కమిన్స్, మహ్మద్ షమీ, ఆడమ్ జంపా, హర్షల్ పటేల్‌లతో బౌలింగ్ విభాగం కూడా చాలా స్ట్రాంగ్‌గా ఉంది. అందరూ కలిసి కట్టుగా రాణిస్తే మరో భారీ విజయం ఖాయమే.లక్నో బౌలర్లకు పరీక్ష..లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటిం గ్‌లో పర్వాలేదనిపిస్తునా.. బౌలింగ్ లో మాత్రం చాలా వీక్‌గా ఉంది. ఢిల్లి క్యాపిటల్స్‌తో జరిగిన గత మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎల్ ఎస్‌జీ 20 ఓవర్లలో 209/8 పరుగుల భారీ స్కోరు చేసిం ది. కానీ, ఈ కొండంత లక్ష్యా న్ని కాపాడుకోవడంలో లక్నో బౌలర్లు విఫలమ య్యారు. లక్నో బ్యాటర్లలో కెప్టెన్ రిషభ్ పంత్ (0) నిరాశపరిచినా.. మిచెల్ మార్ష్ (36 బంతుల్లో 72), నికోలస్ పూరన్ (30 బంతు ల్లో 75) ఆకాశమే హద్దుగా చెలరేగారు. బౌలింగ్‌లో రవి బిష్టోయ్, దిగ్వేశ్ రాఠీ, శార్దుల్ ఠాకూర్, సిద్దార్థ్ తలా రెండు వికెట్లు తీసినా.. పరుగులను మాత్రం నియంత్రించలేకపోయారు. ఇప్పుడు సన్‌రైజర్స్‌తో మ్యాచ్ వారికి కఠిన సవాల్‌గా మారింది. దాన్ని వాళ్లు ఎలా అధిగమిస్తారో చుడాలి.జట్ల వివరాలు (అంచనా)సన్‌రైజర్స్ హైదరాబాద్: ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, పాట్ కమిన్స్ (కెప్టెన్), సమర్జీత్ సింగ్, హర్షల్ పటేల్, మహ్మద్ షమీ, ఆడమ్ జంపా.లక్నో సూపర్ జెయింట్స్: మార్క్‌రమ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్, రిషభ్ పంత్ (కెప్టెన్, వికెట్ కీపర్), అయూష్ బదోని, డేవిడ్ మిల్లర్, షాబాజ్ అహ్మద్, శార్దుల్ ఠాకూర్, రవి బిష్ణోయ్, అవేశ్ ఖాన్, దిగ్వేశ్ రాఠీ, మణిమరన్ సిద్దార్థ్.

# ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్ చేరేదీ ఈ 4 జట్లే


## టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ప్రిడిక్షన్స్

ఐపీఎల్ మ్యాచ్‌లకు అర్థాన్నే మార్చివేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. నేడు తన రెండో మ్యాచ్ ఆడబోతోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడబోతోంది. ఈ సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుంది. తన సొంత గడ్డ.. ఉప్పల్ స్టేడియం దీనికి వేదిక.తన తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై వీరవిహారం చేసింది సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్. తొలుత బ్యాటింగ్‌కు దిగి 286 పరుగుల భారీ స్కోర్ సాధించింది. సెంచరీతో రెచ్చిపోయాడు ఇషాన్ కిషన్. 106 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ట్రావిస్ హెడ్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్.. ఇలా వచ్చిన వాళ్లందరూ ఉతికి ఆరేయడంతో ఆ స్కోర్ సాధ్యపడింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్.. అద్భుతంగా పోరాడింది. 20 ఓవర్లల్లో ఆరు వికెట్ల నష్టానికి 242 పరుగులు కొట్టింది. సంజు శాంసన్, ధృవ్ జురెల్, షిమ్రాన్ హెట్మెయిర్, శుభమ్ దుబే.. దుమ్ము దులిపారు. అదరగొట్టారు గానీ జట్టుకు విజయాన్ని అందించలేకపోయారు.సన్‌రైజర్స్ హైదరాబాద్ తన దూకుడును కొనసాగించాలనే పట్టుదలతో ఉంది. లక్నోసూపర్ జెయింట్స్‌పైనా ప్రతాపం చూపించాలనే పట్టుదలతో ఉంది. గత సీజన్‌లో లీగ్



దశలో సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో చిత్తుగా ఓడింది లక్నో సూపర్ జెయింట్స్. లక్నో నిర్దేశించిన 167 పరుగులను ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా కొట్టి అవతల పడేసింది సన్‌రైజర్స్.ఈ వారంలో జరిగిన మ్యాచ్‌లల్లో కోల్‌కత నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్, ఢిల్లీ కేపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. తమ ప్రత్యర్థులను చిత్తు చేశాయి. తొలి మ్యాచ్‌లో ఓడిన కోల్‌కత నైట్ రైడర్స్ ఆ తరువాత గాడిన పడింది. తన రెండో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. రెండు మ్యాచ్‌లు ఆడినా ఇంకా బోణీ కొట్టట్లేదు రాజస్థాన్.తొలి వారంలోనే ఐపీఎల్ 2025 రసవత్తరంగా సాగుతున్న దశలో ఏఏ జట్లు ప్లేఆఫ్స్‌కు చేరుకుంటాయనే అంచనాలు ఇప్పుడిప్పుడే వెలువడుతున్నాయి. కొందరు మాజీ క్రికెటర్లు, ఆల్ రౌండర్లు తమ అంచనాలను వెల్లడిస్తోన్నారు. ప్లేఆఫ్స్‌పై అభిప్రాయాలను పంచుకుంటోన్నారు.తాజాగా- టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్ చేరే జట్ల గురించి వెల్లడించాడు. చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ కేపిటల్స్.. ఈ నాలుగు జట్లే ప్లేఆఫ్స్ చేరుకుంటాయని కుండబద్దలు కొట్టాడు. ఈ లిస్ట్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ లేకపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# టీంలో వాళ్లుంటే మేం మ్యాచ్ ఆడం



సన్ రైజర్స్ హైదరాబాద్ టీం అంటే చాలు మిగిలిన ఐపీఎల్ టీంలు అన్నీ కూడా తెగ భయపడిపోతున్నాయి. గతంలో సన్ రైజర్స్ హైదరాబాద్ టీంతో మ్యాచ్ అంటే తమకు రెండు పాయింట్లు చేరినట్టే అని భావించేవారు. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ సైతం సన్ రైజర్స్ హైదరాబాద్ టీంపై సెటైర్లు వేశారు. జైలర్ సినిమా ఆడియో ఫంక్షన్ సమయంలో రజనీకాంత్ మాట్లాడుతూ..సన్ రైజర్స్ హైదరాబాద్ మ్యాచులు ఆడుతున్న సమయంలో ఆ టీం ఓనర్ కావ్య మారన్ ఫేస్ చూడలేకపోతున్నామని, కొంచెం మంచి ఆటగాళ్లను కొనుగోలు చేయడంటూ కావ్య మారన్ తండ్రి కలానిధి మారన్‌కు రజనీకాంత్ సూచించారు.ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ, సన్ రైజర్స్ టీం అంటే మిగిలిన టీంలు భయపడిపోతున్నారు. విధ్వంసకర బ్యాట్స్‌మెన్లు ఆ టీంలో ఉన్నారు. అభిషేక్ శర్మ, హెడ్, నితీశ్ కుమార్ రెడ్డి,హెన్రిచ్ క్లాసెన్ వంటి అరవీర భయంకరమైన బ్యాట్స్‌మెన్లు జట్టులో చేరారు. గతేడాది జరిగిన ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు సృష్టించిన సంచలనం అంత ఇంత కాదు.ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోర్‌ను నెలకొల్పిన జట్టుగా సన్ రైజర్స్ నిలిచింది.పటిష్టమైన జట్లను ఓడించి ఫైనల్‌కు చేరిన ఆ జట్టు , తృటిలో కప్‌ను చేజార్చుకుంది. ఎక్కడ పోగొట్టుకున్నారో అక్కడే తిరిగి మళ్లీ తన ప్రయాణాన్ని మొదలుపెట్టింది.ఏడాది మారినా ఆ జట్టు తీరు మాత్రం మారలేదు. మరింత బలంగా సన్ రైజర్స్ జట్టు కనిపిస్తోంది.సన్ రైజర్స్ టీం బ్యాట్స్‌మెన్లు ఒకటే పనిగా పెట్టుకున్నట్టు కనిపిస్తున్నారు. బంతి పడగానే అది సిక్స్ లేదా ఫోర్ అనే మాదిరిగా వారి క్రికెట్ సాగుతోంది. ఆడిన తొలి మ్యాచ్‌లోనే ఐపీఎల్‌లో రెండో అత్యధిక స్కోర్‌ను నమోదు చేశారు. ఉన్నోళ్లు చాలదన్నట్టు ఈ టీంలోకి మరో విధ్వంసకర బ్యాట్స్‌మెన్ వచ్చి చేరాడు.టీమిండియా ఓపెనర్ ఇషాంత్ కిషాన్‌ను సన్ రైజర్స్ తన టీంలోకి తీసుకుంది.సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు తరుపున ఆడిన తొలి మ్యాచ్‌లోనే సెంచరీతో అదరగొట్టాడు. ఇలా భయంకరమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న సన్ రైజర్స్ హైదరాబాద్ టీం అంటే మిగిలిన జట్లు వణికిపోయే పరిస్థితి ఏర్పడింది.ఈ రోజు(గురువారం) లక్నో సూపర్ జెయింట్స్ టీంతో సన్ రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. దీంతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున సన్ రైజర్స్ టీంకు మద్దతుగా పోస్టులు దర్శనం ఇస్తున్నాయి. అభిషేక్ శర్మ, హెడ్, నితీశ్ కుమార్ రెడ్డి,హెన్రిచ్ క్లాసెన్, ఇషాంత్ కిషాన్ ఉంటే మేం మ్యాచ్ ఆడమని , మిగిలిన జట్లు అంటున్నట్టుగా ఓ నెటిజన్ మీమ్ పోస్ట్ చేశాడు. కాటేరమ్మ కొడుకులను అడ్డుకోవడం ఎవరితరం కాదంటూ మరో నెటిజన్ పోస్ట్ చేశాడు. ఇలా సోషల్ మీడియాలో సన్ రైజర్స్ లభిస్తోంది.

# గిల్‌కు కెప్టెన్సీ చేయాలని లేదా.. గుజరాత్ కెప్టెన్‌పై సెహ్వాగ్ విమర్శలు



శుభ్‌మన్ గిల్ టీమిండియాకు కాబోయే కెప్టెన్ అని చాలా మంది క్రికెట్ పండితులు భావిస్తున్నారు. భవిష్యత్తులో టీమిండియాకు నాయకత్వం వహించే సామర్థ్యం గిల్‌కు ఉందని అభిప్రాయపడుతున్నారు. ఐపీఎల్‌లో గిల్ తన జట్టును సమర్థంగా నడిపిస్తే టీమిండియా కెప్టెన్సీ వెతుక్కుంటూ వస్తుందని భావిస్తున్నారు. అయితే ఆ విషయంలోనే గిల్ తడబడుతున్నాడు. తాజాగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో గిల్ కెప్టెన్సీపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మాజీ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా గిల్ కెప్టెన్సీపై విమర్శలు గుప్పించాడు. సరైన నిర్ణయాలు తీసుకోవడంలో గిల్ విఫలమయ్యాడని విమర్శించాడు. మైదానంలో శుభ్‌మన్ గిల్‌ను చూస్తుంటే అతడు కెప్టెన్సీకి సిద్ధంగా ఉన్నాడా అనే అనుమానం వస్తోందని, అతడు యాక్టివ్‌గా కనిపించడం లేదని అభిప్రాయపడ్డాడు. సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నప్పుడు అతడిని పక్కన పెట్టి అర్షద్ ఖాన్‌ను తీసుకురావడం తప్పిదంగా మారిందని, ఆ ఓవర్ నుంచే పంజాబ్ ఇన్నింగ్స్‌లో ఊపు వచ్చిందని సెహ్వాగ్ అన్నాడు. పవర్ ప్లేలో సిరాజ్‌తోనే బౌలింగ్ కొనసాగించి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు.సిరాజ్ చేత డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయించకూడదని, అతడిని ముందుగానే వినియోగించుకోవాలని సెహ్వాగ్ సూచించాడు. బౌలర్లను వినియోగించుకునే విషయంలో గిల్ మరింత యాక్టివ్‌గా ఉండాలని అన్నాడు. రాబోయే మ్యాచ్‌ల్లో గిల్ మెరుగవుతాడని ఆశిస్తున్నట్టు పేర్కొన్నాడు. అలాగే లఖ్‌నవూ కెప్టెన్ రిషభ్ పంత్ కూడా తన స్థాయికి తగ్గట్టుగా సారథ్యం వహించలేదని అన్నాడు. జట్టులోని లేని వారి గురించి ఆలోచించడం మానేసి, ఉన్న వారితో ఎలా ఆడించాలో పంత్ నేర్చుకోవాలని అన్నాడు.

# ఆ కుర్రాడికి రూ.10 వేలు ఇచ్చాడా.. రియాన్ పరాగ్ కాళ్లు మొక్కడంపై నెటిజన్లు కామెంట్లు ఏంటంటే



మన దేశంలో క్రికెటర్లను దేవుళ్లతో సమానంగా కొలుస్తారు. ఏ దేశంలోనూ లేనంతగా మన దేశంలో క్రికెటర్లు విపరీతమైన ఫాలోయింగ్ కలిగి ఉంటారు. అభిమాన క్రికెటర్లను కలుసుకునేందుకు చాలా మంది ప్రయత్నిస్తుంటారు. కొందరు సాహసవంతులు స్టేడియంలో మ్యాచ్ జరుగుతున్న సమయంలో భద్రతా వలయాన్ని ఛేదించుకుని మైదానంలోకి వెళ్లిపోతారు. తమ అభిమాన క్రికెటర్లను పట్టుకుని సంతోషపడిపోతుంటారు. ఇప్పటికే అలాంటి ఎన్నో ఘటనలు జరిగాయి ధోనీ, కోహ్లీ, రోహిత్ శర్మ వంటి స్టార్ క్రికెటర్లను కలుసుకునేందుకు చాలా మంది స్టేడియంలో సాహసాలు చేస్తుంటారు. అయితే తాజాగా గౌహతీలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా ఓ కుర్రాడు మైదానంలోకి పరిగెత్తుకుంటూ వచ్చి రాజస్తాన్ ఆటగాడు రియాన్ పరాగ్ కాళ్లు మొక్కాడు. ఆ తర్వాత సెక్యూరిటీ సిబ్బంది వచ్చి, ఆ కుర్రాడిని బయటికి తీసుకెళ్లారు. అయితే ఇది స్క్రిప్టెడ్ అయి ఉండొచ్చని చాలా మంది భావిస్తున్నారు. ఎందుకంటే రియాన్ పరాగ్ జాతీయ జట్టుకు కనీసం 10 మ్యాచ్‌లు కూడా ఆడలేదు. ఐపీఎల్‌లో కూడా చెప్పుకోదగిన స్థాయిలో రాణించింది లేదు.అలాంటి రియాన్ పరాగ్ కాళ్లపై ఓ అభిమాని పడడాన్ని చాలా మంది నమ్మలేకపోతున్నారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో మైదానంలోకి వచ్చి కాళ్లు మొక్కడం కోసం ఆ కుర్రాడికి రియాన్ పరాగ్ రూ.10 వేలు ఇచ్చి ఉంటాడని చాలా మంది కామెంట్లు చేశారు. అయితే ఈ ఆరోపణల్లో నిజం ఉండకపోవచ్చు. ఎందుకంటే వెనుకబడిన రాష్ట్రమైన అసోం నుంచి క్రికెటర్‌గా ఎదిగిన యువకుడు రియాన్ పరాగ్. నిన్నటి ఐపీఎల్ మ్యాచ్ అసోం రాజధాని గౌహతిలో జరిగింది. దీంతో స్వంత రాష్ట్రంలో పరాగ్‌కు ఆ మాత్రం ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని చాలా మంది వ్యాఖ్యానిస్తున్నారు.

# రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి మరో సూపర్ బైక్.. ధర, స్పెషల్ ఫీచర్స్ ఎలా ఉన్నాయంటే..



రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి బైక్ ప్రియులు చాన్నాళ్ల నుంచి ఎదురుచూస్తున్న మరో సూపర్ బైక్ మార్కెట్లోకి వచ్చేసింది. 650 సిరీస్‌లో భాగంగా గురువారం లాంఛ్ అయిన క్లాసిక్ 650 బుకింగ్ ఈ రోజు నుంచే ప్రారంభమైంది. రూ. 3.37లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో దీన్ని విడుదల చేశారు. ఇందులో బ్లాక్ క్రోమ్ వేరియంట్ ధర అత్యధికంగా రూ. 3.50 లక్షలుగా ఉంది. 650 సీసీ సిరీస్‌లో ఇది ఆరవది. ఇంతకుముందు ఇంటర్‌సెప్టర్ 650, సూపర్ మెటోర్ 650, షాట్‌గన్ 650, బేర్ 650, కాంటినెంటల్ జీటీ 650 విడుదలయ్యాయి. స్టైలిష్ రాయల్ ఎన్ఫీల్డ్ క్లాసిక్ 650 ట్విన్ పూర్తి వివరాలు ..ఇంజిన్ ఎలా ఉందంటే..రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 650 ఇంజిన్‌లో పెద్దగా మార్పుల్లేవు. నియో రెట్రోలుక్‌ను కొనసాగించారు. క్లాసిక్ 350లాగే ఉండే ఈ బైక్‌లో 647 ఎయిర్/ఆయిల్-కూల్డ్ ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉంది.46.4 పవర్, 52.3 టార్క్ పవర్ ఉత్పత్తి చేసే అదే 648 ప్యారలల్-ట్విన్ ఇంజిన్‌తో శక్తిని పొందుతుంది. ఈ యూనిట్ 6-స్పీడ్ గేర్‌బాక్స్‌కి జత చేశారు. 19 ఫ్రంట్ వీల్, 18రియర్ వీల్ అమర్చారు. వైర్ స్పోక్ వీల్స్ ఏర్పాటు చేశారు.ఫీచర్ల గురించి మాట్లాడుకుంటే దీనికి లైట్లు, సెమీ అనలాగ్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్, స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీతో ట్రిప్పర్ నావిగేషన్ పాడ్, టైప్-సి ఛార్జింగ్ పోర్ట్, డ్యూయల్-ఛానల్ సహా అనేకం ఉన్నాయి. బ్రంటింగ్‌థార్ప్ బ్లూ, టీల్, బ్లాక్ క్రోమ్, వల్లం రెడ్ రంగుల్లో ఈ బైక్ దొరుకుతుంది.ధర, ఫీచర్లు..బీఎస్ఏ గోల్డ్ స్టార్ 650 వంటి మోడళ్లకు పోటీగా వచ్చిన క్లాసిక్ 650 ముందువైపు 320 డిస్క్ బ్రేక్, వెనక వైపు 300 డిస్క్ బ్రేక్ ఇచ్చారు.
సింగిల్-సీట్ సెటప్ ఉండే ఈ బైక్ బరువు 243 కిలోలు. ఇప్పటివరకు అత్యంత బరువైన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఇదే కానుంది. టైర్లతో వస్తుంది. రాయల్ ఎన్ఫీల్డ్ క్లాసిక్ 650 ట్విన్ ఎక్స్-షోరూమ్ అంచనా ధర రూ. 3.5 లక్షలు. అయితే కంపెనీ
ఈ విషయాన్ని అధికారికంగా ధృవీకరించలేదు.

# సింహాంతో వేట- సన్‌రైజర్స్‌తో ఆట..రెండూ ప్రమాదకరమే

ఐపీఎల్ మ్యాచ్‌లకు అర్థాన్నే మార్చివేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. నేడు తన రెండో గేమ్ ఆడబోతోంది. సొంతగడ్డపై లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడబోతోందీ ఆరెంజ్ ఆర్మీ. ఈ సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుంది.గత ఏడాది తమను చిత్తుగా ఓడించిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో పోటీకి సిద్ధపడింది లక్నో సూపర్ జెయింట్స్. గత సీజన్‌లో లక్నో నిర్దేశించిన 167 పరుగులను ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా కొట్టి అవతల పడేసింది సన్‌రైజర్స్. 62 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ 89, అభిషేక్ శర్మ 75 పరుగులతో కదం తొక్కారు. నాటౌట్‌గా నిలిచారు.
ఈ దఫా ఆ అవకాశం ఇవ్వకూడదని లక్నో సూపర్ జెయింట్స్ భావిస్తోంది. 27 కోట్ల రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన కేప్టెన్ రిషబ్ పంత్ మేజిక్ పైనే ఆధారపడింది. ఇప్పటికే చేతికి అందిన మ్యాచ్ దూరమైన పరాభవంలో ఉన్నారు సూపర్ జెయింట్స్. తొలి మ్యాచ్‌లో ఢిల్లీ కేపిటల్స్‌పై తృటిలో పరాజయాన్ని చవి చూసింది. బలహీనమైన బౌలింగ్ డిపార్ట్‌మెంట్ దెబ్బకొట్టిందా మ్యాచ్‌లో.సూపర్ జెయింట్స్ బౌలర్లల్లో రవి బిష్ణోయ్, శార్దూల్ ఠాకూర్, అవేష్ ఖాన్‌కు మాత్రమే అంతర్జాతీయ మ్యాచ్‌లను ఆడిన అనుభవం ఉంది. ఆ స్థాయిలో చెప్పుకోదగ్గ బౌలర్లు లేరా జట్టులో. ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో ఇద్దరూ పెద్దగా రాణించలేకపోయారు. శార్దూల్ ఠాకూర్ రెండు వికెట్లు తీసినప్పటికీ రెండు ఓవర్లే బౌలింగ్ చేశాడు. బిష్ణోయ్ ఏకంగా 53 పరుగులు సమర్పించుకున్నాడు.సన్‌రైజర్స్ హైదరాబాద్ మాత్రం తన దూకుడును కొనసాగించాలనే పట్టుదలతో ఉంది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ మెరుపు ఆరంభాన్ని అందించారు. అనంతరం ఇషాన్ కిషన్ రెచ్చిపోయాడు. 47 బంతుల్లోనే అజేయంగా 106 పరుగులు చేశాడు.హైదరాబాద్ బ్యాటింగ్ ఆర్డర్ అత్యంత బలంగా కనిపిస్తోంది. టాప్ 6 బ్యాటర్లందరూ కూడా 200, అంతకంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌ను కలిగివుండటం దీనికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఫలితంగా- ఈ గేమ్‌లో కూడా పరుగుల వరద పారుతుందనడంలో సందేహాలు ఉండకపోవచ్చు.రాజస్థాన్ రాయల్స్‌పై మ్యాచ్‌లో సన్‌రైజర్స్ బౌలర్లు కూడా భారీగా పరుగులు



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎవరు ఊరికే గొప్పవారు కారు



విశ్వనాయకుడు కమల్‌హాసన్ గారాల కూతురు శ్రుతీహాసన్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ' రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రుతీ కీలక పాత్ర పోషిస్తుంది. లోకేశ్ కనగరాజ్ దర్శకుడు. ఇటీవలే చిత్రీకరణ పూర్తయింది. ఈ సినిమాలో నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, శ్రుతిహాసన్ పోషించారు. పూజాహెగ్డే స్పెషల్ సాంగ్‌తో అలరించనుంది. తాజాగా నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రజనీతో కలిసి నటించడం గురించి శ్రుతీ ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు.నా కల నెరవేరింది..

"రజనీకాంత్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన అంత పెద్ద స్టార్‌గా ఎలా ఎదిగారో ఆయనతో కలిసి పని చేస్తున్నప్పుడు అర్థమైంది. క్రమశిక్షణ, అంకితభావం, క్యారెక్టర్ కోసం ప్రాణం పెట్టి పని చేయడం ఇలా ఎన్నో విషయాల్లో ఆయన్ని చూసి స్ఫూర్తిపొందాను. చాలా సింపుల్‌గా, వినయంగా ఉంటారు. సెట్‌లో ఎప్పుడూ ఎనర్జిటిక్‌గా పని చేస్తారు. ఆయన ఉంటే సెట్ అంతా పాజిటివ్‌గా ఉంటుంది. ఒక వ్యక్తిగానూ ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ముఖ్యంగా ఇతరులతో ఎలా వ్యవహరించాలో రజనీకాంత్‌ని చూసి తెలుసుకున్నా. 'కూలీ'లో నా పాత్ర చాలా సింపుల్‌గా ఉంటుంది. లోకేశ్ దర్శకత్వంలో వర్క్ చేయడం నా కల. అందుకే ఆయన ఈ సినిమా గురించి చెప్పగానే అంగీకరించాను. ఇలాంటి సినిమాల్లో విభిన్నమైన పాత్రలుంటాయి. వాటిని తెరపై చూపించడం నిజంగా సవాలే. లోకేశ్ వాటన్నిటినీ ధైర్యంగా ఎదుర్కొని దీన్ని తెరకెక్కించారు" అని శ్రుతిహాసన్ అన్నారు.

## "రంగస్థలం" సినిమాలో గేదెతో సన్నివేశం ఉందని తప్పుకున్న హీరోయిన్ ఎవరో తెలుసా

"రంగస్థలం" సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రామ్ చరణ్ కెరీర్‌లోనే ఈ సినిమా ఓ మైలురాయిగా నిలిచింది. ఇంకా చెప్పాలంటే రామ్ చరణ్‌లోని సహజ సిద్ధమైన నటుడిని బయటకు తీసిన సినిమా ఇది. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా బ్లాక్ బ్లాస్టర్‌గా నిలిచింది. సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సమంత హీరోయిన్‌గా నటించారు."రంగస్థలం" సినిమాలో రామలక్ష్మి పాత్రను సమంత పోషించారు. ఈ పాత్రకు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ లభించింది. అయితే ఈ పాత్రకు తొలుత మరో హీరోయిన్‌ను తీసుకోవాలని భావించారట సుకుమార్. ఆ హీరోయిన్ మరెవరో కాదు అనుపమ పరమేశ్వరన్. ఈ విషయాన్ని స్వయంగా సుకుమార్ ఓ వేదికపై వెల్లడించారు."రంగస్థలం" సినిమా కోసం తొలుత అనుపమ పరమేశ్వరన్‌ను అడిషన్‌కు పిలిచారట సుకుమార్. అడిషన్ సమయంలో డైలాగులు చెప్పకుండా తన తల్లివైపు



చూడటంతో, ఈ సినిమాకు ఆమె కరెక్ట్ కాదనుకున్న సుకుమార్ , అనుపమ పరమేశ్వరన్‌ను పక్కన పెట్టి సమంతను సెలెక్ట్ చేశారు. పైగా ఈ సినిమాలో డీ గ్లామర్ రోల్ చేయడంతో పాటు, గేదెలను కడుగుతు కొన్ని సన్నివేశాల్లో కనిపించాలని చెప్పడంతో భయపడిపోయిన,అనుపమ ఆ సినిమా నుంచి తప్పుకున్నారట. ఇలా అనుపమ పరమేశ్వరన్ నటించాల్సిన సినిమాలో సమంత నటించి బ్లాక్ బ్లాస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఒకవేళ "రంగస్థలం" సినిమాలో అనుపమ పరమేశ్వరన్ నటించి ఉంటే ఆమె కెరీర్ మరోలా ఉండేదని సినీ పండితులు అభిప్రాయపడుతున్నారు.ఇక రామలక్ష్మి పాత్రలో సమంత అద్భుతంగా నటించారు.ఈ పాత్ర ద్వారా సమంత తన నటనతో అందరినీ ఆకట్టుకుంది.ఈ సినిమాలో రామలక్ష్మి పాత్ర చిట్టిబాబు (రామ్ చరణ్) ప్రేమికురాలిగా చూపించబడింది.సినిమాలో రామలక్ష్మి పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంది.ఈ పాత్ర కథను మలుపు తిప్పే విధంగా ఉంటుంది. సమంత తన సహజ నటనతో రామలక్ష్మి పాత్రకు జీవం పోశారు.గ్రామీణ యువతిగా ఆమె హావభావాలు, యాస ప్రేక్షకులను బాగా కట్టుకున్నాయి.ఈ నిలిచింది.

# పెళ్ళైనా తగ్గేదే లే అంటున్న కీర్తి

'మహానటి' సినిమాతో ఫుల్ పాపులర్ అయిన కీర్తీ సురేశ్ సినిమాల విషయంలో దూకుడుగా ముందుకు సాగుతోంది. హిట్లు ఫ్లాపులతో సంబంధం లేకుండా క్రేజీ లైనప్ ను సెట్ చేసుకుంటోంది. పెళ్లి తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. సౌత్, నార్త్ అని తేడా లేకుండా దూసుకుపోతోందీ టాలెంటెడ్ బ్యూటీ. అంతేకాక హోమ్లీ లుక్ ను మార్చేసి... ఫుల్ హాట్ గా కనిపిస్తోంది. రీసెంట్ గా బాలీవుడ్ మూవీ 'బేబీ జాన్' బ్యూటీ గ్లామర్ ట్రీట్ కు నార్త్ ఆడియెన్స్ ఫిదా అయ్యారు. బట్ ఆమె ఆశించిన సక్సెస్ మాత్రం దక్కలేదు. అయినా... హాట్ ట్రీట్ తో పాటు కమర్షియల్ సినిమాల్లో అలరించేందుకు రెడీ అవుతోంది కీర్తి సురేశ్. తాజాగా ఓ క్రేజీ ఆఫర్ ఈ మల్లూవుడ్ భామ కొట్టేసినట్లు న్యూస్ చక్కర్లు కొడుతోంది.మొన్నటి వరకు సినిమాల రేస్ లో కాస్త వెనకబడ్డ ఈ బ్యూటీ.... మళ్లీ పరుగులు పెట్టేందుకు రెడీ అవుతోంది. గతంలో లాగా సినిమాల ఎంపికలో తడబడకుండా... సెలెక్టివ్ గా ఎంపిక చేసుకుంటోంది. నార్త్, సౌత్ అని తేడా లేకుండా నాలుగైదు సినిమాలను బ్యూటీ తన కిట్టిలో వేసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బీ టౌన్ లో గ్లామర్ డోస్ తో ఆకట్టుకున్న బ్యూటీ... రాకింగ్ స్టార్ రణబీర్ కపూర్ నటించే ఛాన్స్ ను కొట్టేసినట్లు తెలుస్తోంది. రొమాంటిక్ లవ్ స్టోరీతో పలకరించనున్నట్లు బాలీవుడ్ లో ఓ న్యూస్ చక్కర్లు కొడుతోంది.



అయితే రణబీర్ ప్రజెంట్ వరుస సినిమాలతో బిజీ అయిపోయాడు. "రామాయణం, లవ్ అండ్ వార్, యానిమల్ పార్క్" వంటి సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉన్నాడు. ఈ టైంలో కీర్తి సురేశ్ తో మూవీ సెట్స్ పైకి వెళ్లడానికి కాస్త టైం పట్టే ఛాన్స్ కనిపిస్తోంది. ఇటు సౌత్ లోనూ కీర్తి క్రేజీ ప్రాజెక్టులను కొట్టేసినట్లు టాక్ నడుస్తోంది.యూత్ స్టార్ నితిన్ వేణు యెల్దండీ కాంబినేషన్‌లో రానున్న 'ఎల్లమ్మ'లో సాయి పల్లవి స్థానంలోకి కీర్తి సురేశ్ వస్తోందనే వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. 'ఎల్లమ్మ' నిర్మాత దిల్ రాజే... విజయ్ దేవరకొండ దర్శకుడు రవికిరణ్ కోల కాంబోలో 'రౌడీ జనార్దన్' అనే మూవీ తీయబోతున్నాడు. ఇందులోనూ కీర్తి సురేశ్ హీరోయిన్ అని అంటున్నారు. ఇక సుహాస్‌తో చేస్తున్న 'ఉప్పు కప్పురంబు' మూవీ అప్ డేట్ రావాల్సి ఉంది. అలానే అమ్మడు చేసిన యాక్షన్ మూవీ 'రివాల్వర్ రీటా' విడుదలకు రెడీగా ఉంది. జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్న కీర్తి సురేశ్ ఇక మీదట కమర్షియల్ హీరోయిన్ అనిపించుకోవడానికి తహతహలాడుతోంది. ఇప్పుడు కమిట్ అయ్యే సినిమాల్లో ఏ ఒక్కటి రెండు సూపర్ హిట్ అయినా... ఆమె కెరీర్ కు మరో రెండు మూడేళ్ళ పాటు ఢోకా ఉండదు. సహజంగా పెళ్ళి చేసుకున్న హీరోయిన్లను జనాలు ఆదరించరనే మాటలు సినిమా రంగంలో వినిపిస్తుంటాయి.

# మోహన్ లాల్ 'ఎల్ 2 ఎంపురాన్' మెప్పించిందా



ఓ గ్రాండ్ విక్టరీని అందుకున్న సినిమాకు సీక్వెల్ తెరకెక్కుతున్నప్పుడు దానిపై అంచనాలు ఏర్పడటం సహజం. అయితే మేకర్స్ ఆ అంచనాలు అంబరాన్ని తాకేలా చేయడానికి ఒక్కోసారి ప్రయత్నిస్తుంటారు. దాని వల్ల ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా సీక్వెల్ లేకపోయే సరికీ ఆడియెన్స్ పెదవి విరిచే పరిస్థితి ఏర్పడుతుంది. ఆరేళ్ళ క్రితం మోహన్ లాల్ కథానాయకుడిగా పృధ్వీరాజ్ సుకుమారన్ డైరెక్షన్ లో రూపుదిద్దుకున్న 'లూసిఫర్' కేవలం మలయాళ ప్రేక్షకులకే కాదు... ఇతర భాషల వారికీ ఓ కొత్త అనుభూతిని కలిగించింది. అందుకే ఏరి కోరి చిరంజీవి ఆ సినిమాను తెలుగులో 'గాడ్ ఫాదర్' పేరుతో రీమేక్ చేశారు. మాతృక స్థాయిలో 'గాడ్ ఫాదర్' లేకపోవడంతో పరాజయాన్నీ మూట గట్టుకుంది. ఈ విషయాన్ని పక్కన పెడితే.. ఇప్పుడు 'లూసిఫర్' సీక్వెల్ గా వచ్చిన 'ఎల్ 2: ఎంపురాన్' గురువారం జనం ముందుకు వచ్చింది. దీనిని తెలుగులోనూ డబ్ చేసి రిలీజ్ చేశారు.ఇక్కడో విషయం క్లారిఫై చేయాలి. 'లూసిఫర్'లో ఖురేషీ అబ్ రామ్ (మోహన్ లాల్) హఠాత్తుగా అండర్ వరల్డ్ డాన్ గా ఎలా మారాడు? ఎదిగాడు? అనేది ప్రధానాంశంగా 'ఎంపురాన్' ఉంటుందని ప్రకటన వచ్చినప్పుడు చాలా వార్తలు మీడియాలో చక్కర్లు కొట్టాయి. బట్... 'ఎల్ 2: ఎంపురాన్''లూసిఫర్'కు సీక్వెల్ తప్పితే ప్రీక్వెల్ కాదు. మొదటి చిత్రం 'లూసిఫర్' ఎక్కడ ఆగిందో దాదాపు అక్కడ నుండే ఈ సినిమా మొదలవుతుంది. కేరళ సీఎం పీకే రాందాస్ (సచిన్ ఖేడేకర్) హఠాన్మరణంతో అతని కుటుంబ పరిస్థితే కాదు... రాజకీయ పరిస్థితి కూడా అనిశ్చిత స్థితిలోకి వెళ్ళిపోయిన నేపథ్యంలో ఖురేషీ అబ్ రామ్ అక్కడ ప్రత్యక్షమై వాటిని చక్కదిద్ది... పీకే రాందాస్ కొడుకు జతిన్ రాందాస్ (టోవినో థామస్) ను సీఎంను చేసి, అక్కడ నుండి నిష్క్రమిస్తాడు. ఇది లూసిఫర్ కథ.ఐదేళ్ళ పాటు అధికారానికి అలవాటు పడిపోయి... తానూ అవినీతి పరుడిగా మారిపోయిన జతిన్ రాందాస్ తనే ఓ కొత్త పార్టీని పెట్టాలని భావిస్తాడు. ఆర్థికంగా బలం కోసం కేంద్రంలోని ఓ మతతత్త్వ పార్టీతో చేతులు కలుపుతాడు. తమ్ముడు తీసుకున్న ఈ నిర్ణయాన్ని అతని అక్క ప్రియ (మంజు వారియర్) తిరస్కరిస్తుంది. తండ్రి నేతృత్వం వహించిన పార్టీ నాయకురాలిగా కొత్త జీవితాన్ని ప్రారంభి ంచాలను కుంటుంది. తోడబుట్టిన అక్క అని కూడా చూడ కుండా... ఆమె అడ్డు తొలగించాలని జతిన్ రాందాస్ భావి స్తాడు. ఆమెను కాపాడటం కోసం ఈసారి అడగకుండానే కేరళకు రావాల్సిన పరిస్థితి ఖురేషీకి ఏర్పడుతుంది. ఇంటర్నేషనల్ అండర్ వరల్డ్ డాన్ గా ఉన్న ఖురేషీకి మిత్రదేశాలు ఏవి? శత్రుదేశాలు ఏవి? వాటి ఎత్తులు పైఎత్తులను తట్టుకుని ఎలా మనుగడ సాగించాడనేది ఓ అంశమైతే... గుజరాత్ అల్లర్లలో కుటుంబాన్ని కోల్పోయి పగతో రగిలిపోతున్న జాయెద్ మసూద్ (పృథ్వీరాజ్ సుకుమారన్) ను సక్రమ మార్గంలో పెట్టి, అతని పగ తీర్చుకోవడానికి ఖురేషీ ఎలా సహకరించాడు? అనేది మరో అంశం.పగ ప్రతీకారాలు, రాజకీయ పరమైన కుతంత్రాలు, మతతత్త్వ పార్టీలతో వచ్చే ముప్పులు... వీటిని బేస్ చేసుకుని ఈ కథను రాసుకున్నారు. కేరళ ఈ కథకు కేంద్ర బిందువే అయినా... ఆ ప్రాంతాన్ని శాసించాలనుకున్న జాతీయ పార్టీని ఆసక్తికరంగా దీనిలో మిళితం చేశారు. దానికి తోటు సబర్మతి రైలు దహనం... తదనంతరం గుజరాత్ లో జరిగిన అల్లర్లు... ఆ సమయంలో కుటుంబాన్ని కోల్పోయిన ఓ ముస్లిం యువకుడి ఆక్రోశం... దీనిని 'ఎంపురాన్'కు పునాదిగా తీసుకున్నారు. కేరళలోని సోదరి కాని సోదరికి అండగా నిలిచినట్టుగానే ఖురేషీ... ఈ ముస్లిం యువకుడి పగ తీర్చుకోవడానికి బాసటగా నిలిచినట్టు చూపించారు.మూడు గంటల నిడివి ఉన్న ఈ సినిమా ద్వారా పలు అంశాలను తెర మీద చూపించాలని దర్శకుడు, నటుడు పృథ్వీరాజ్ తాపత్రయ పడ్డాడు. అయితే... వాటిని హృదయానికి హత్తుకునేలా చూపించడంలో విఫలమయ్యాడు. దాంతో ఇది ఆత్మలేని సినిమాగా మిగిలిపోయింది. గుజరాత్ అల్లర్లు, కేరళలోని రాజకీయ పార్టీల లుకలుకలతోనే ప్రథమార్ధంలోని అధిక భాగం సాగిపోయింది. మోహన్ లాల్ ఎంట్రీ కూడా సినిమా మొదలైన గంటకు జరిగింది. అక్కడ నుండి ఓ అరగంటకు చిన్న ట్విస్ట్ తో ఇంటర్వెల్ కార్డ్ వేశారు. విదేశాల్లో మాయమై కేరళలో ప్రత్యక్షమైన ఖురేషీ... ఇక్కడ ఏం చేశాడనేది ద్వితీయార్ధంలో చూపించారు. సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ ఏదో రకమైన హింసను తెర మీద వరదలా పారించారు. చాలా సందర్భాలలో దానికో పోయింది.

# జపాన్ లో తారక్ అభిమాని ఏం చేసిందో చూడండి..




జపాన్‌లో దేవర సినిమా విడుదల సందర్భంగా తారక్ అక్కడికి వెళ్లి సినిమాను ప్రమోట్ చేశారు. సినిమాకు వస్తున్నా స్పందన, పర్యటనపై ఎన్టీఆర్ ఆనందం వ్యక్తం చేశారు. ఓ అభిమాని తెలుగు నేర్చుకోవడంపై ప్రత్యేకంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు."జపాన్ ట్రిప్ నాకు ఎప్పుడు మంచి జ్ఞాపకాలను అందిస్తుంటుంది. కానీ, ఈసారి భిన్నంగా అనిపించింది. 'ఆర్ఆర్ఆర్' చూసిన తర్వాత తెలుగు నేర్చుకున్నానని ఓ జపనీస్ అభిమాని చెప్పడం నన్ను కదిలించింది. భాషలు, సినీ అభిమా నిగా.. విభిన్న సంస్కృతులతోపాటు భాష నేర్చుకునేందుకు సినిమా దోహద పడుతున్నందుకు సంతోషిస్తున్నా. భారతీయ సినిమా ప్రపంచస్థాయిలో అభిమానుల్ని సొంతం చేసుకుంటుందనేందుకు ఇది మరో కారణం" అని పేర్కొన్నారు. ఆ వీడియోలో ఓ మహిళా అభిమాని "అన్నా 'ఆర్ఆర్ఆర్" సినిమా చూసి నేను తెలుగు నేర్చుకున్నాను. రెండేళ్ల ముందు అమెజాన్ సేల్స్ లో తెలుగు పుస్తకం కొని.. అక్షరాలు నేర్చుకున్నా" అంటూ తెలుగులో ముద్దు ముద్దుగా మాట్లాడింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. తారక్ అభిమానులు అందరికి ఆటోగ్రాఫ్ ఇచ్చారు.


# రాజమౌళిని కాపీ కొట్టాలనుకుంటున్నారు..

సుత్తి లేకుండా సూటిగా మాట్లాడతారు బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఇటీవల ఆయన సంచలన ప్రకటన చేశారు. తాను బాలీవుడ్ సినిమాలకు స్వస్తి చెబుతున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ మేరకు సినిమాలను ఉద్దేశించి మాట్లాడారు. పాన్ ఇండియా అనేది కొత్త విషయం కాదు. ఎంతోకాలంగా భారతీయ చిత్ర పరిశ్రమలో ఇలాంటి చిత్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయన మాట్లాడుతూ "విద్యార్థులకు అవకాశాలు కల్పించండి. వాళ్లని సినిమాలు చూడనివ్వండి?. పుస్తకాలు చదవనివ్వండి. ఆ విధంగా తమని తాము మలుచుకోనివ్వండి. ఎందుకంటే ప్రతి ఒక్కరికి ఒక వ్యక్తిత్వం ఉంటుంది. ఉదాహరణకు చెప్పాలంటే.. మనకు ఒక రాజమౌళి ఉన్నారు. ఆయన్ని చూసి సుమారు 10 మంది డూప్లికేట్ రాజమౌళిలు పుట్టుకొచ్చారు. ఆయన్ని కాపీ కొట్టాలనే వీరంతా ప్రయత్నిస్తుంటారు. కానీ, ఆయన ఐడియాలు మాత్రమే




ఒరిజినల్.అదే విధంగా 'కేజీయఫ్' వచ్చింది. సక్సెస్ అయింది. దానినే ఒక ట్రెండ్‌గా తీసుకొని అందరూ అలాంటి సినిమాలే చేస్తున్నారు. మనం పాన్ ఇండియా సినిమాలు ఎప్పుడు చేయలేదు చెప్పండి? 'ప్రతిబంధ్', 'శివ'.. ఇలా ఎన్నోఏళ్ల నుంచి పాన్ ఇండియా చిత్రాలు వస్తున్నాయి. కాబట్టి అదేం కొత్త కాదు. నా చిన్నతనంలోనే నేను పాన్ ఇండియా సినిమాలు చూశా. ఇప్పుడున్న రోజుల్లో పాన్ ఇండియా పేరు చెప్పి కొంతమంది సరైన చిత్రాలు తెరకెక్కించడం లేదు. ఒకేతరహా కథలను తెరపై చూపిస్తున్నారు' అని కామెంట్స్ చేశారు. బాలీవుడ్‌లో దర్శకుడిగా పేరుపొందిన అనురాగ్.. ప్రస్తుతం దక్షిణాదిలో నటుడిగా రాణిస్తున్నారు. గతేడాది విడుదలైన 'మహారాజ'లో ఆయన పాత్ర ఆకట్టుకుంది. ప్రస్తుతం తెలుగులో 'డకాయిట్' సినిమా చేస్తున్నారు.

# హమ్మయ్య.. ప్రభాస్ పెళ్లి ఫిక్స్.. హైదరాబాద్ అమ్మాయితో..



ప్రపంచంలో అనేక మిలియన్ డాలర్ ప్రశ్నలు ఉన్నాయి. అందులో ఒకటి మన పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పెళ్లి. ఇప్పుడు ఈ విషయం గురించి మాట్లాడుకోవడమే మానే శారు. బాహుబలి సినిమా రిలీజ్ అయ్యాక ఇక డార్లింగ్ పెళ్లి పీటలు ఎక్కుతారని అందరూ ఆశించారు. కానీ ప్రభాస్ మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా వరుస సినిమాలతో బిజీ అయ్యారు. ఇప్పుడు ఆయన చేతినిండా సినిమాలతో గ్యాప్ లేకుండా షూటింగ్స్ చేస్తున్నారు. అయితే ఫ్యాన్స్ మాత్రం ఈ జన్మలో ప్రభాస్ పెళ్లి చూస్తామా.. మాకోసం సరదాకైనా చేసుకోవచ్చుగా అంటూ తెగ ఫీల్ అయిపోతున్నారు. తోటి సెలబ్రిటీలు రెండు మూడు పెళ్లిళ్లు చేసుకుంటూ పోతుంటే మన డార్లింగ్ మాత్రం కనీసం ఒక్కసారైనా పెళ్లికొడుకు కావడం లేదంటూ ఫ్యాన్స్ వాపోతున్నారు.అయితే తాజాగా మరోసారి ప్రభాస్ పెళ్లి న్యూస్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861